25-9Pg1exHMNWJQEBPRCKLT.qxd OK:25-9Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:38 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 14 వెల: 6.50





నున్న దగ్గర పెదవాగు వరదలో చిక్కుకొన్న విద్యార్థులు

# పెదవాగులో చిక్కుకొన్న 100మందికి పైగా విద్యార్థులు

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ గ్రామీణ పరిధిలోని ఎన్టీఆర్ జిల్లా నున్న వద్ద పెదవాగు రోడ్డు మీదకు పొంగి ప్రవహిస్తోంది.భారీ వర్షాలకు అనూహ్యంగా పెదవాగుకు ఎగువనుంచి నీరు రావడం ఒక్క సారిగా రోడ్డు మీదకు 60 అడుగులకు పైగా ప్రవాహించడంతో ప్రజలకు తీరని కష్టం వచ్చింది.నున్న దగ్గర వికాస్ తో సహా పలు ఉన్నత విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు వరద నీటిలో చిక్కుకుని పోయారు.వారితో పాటు రైతులు,ఇతరులు విజయవాడ వెళ్ళల్సి ఉంది. మంగళవారం సాయంత్రం నుంచి వారు తమను రక్షించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.వారిని ప్రకృతి విపత్తుల నియంత్రణ సంస్థ సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చే ప్రయత్నం చేస్తోంది.

# మహిళా కమిషన్‌ను వెంటనే తొలగించండి,ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జెల లక్ష్మికి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈరోజు ఉదయం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. ఆమెకు నిన్నటే ప్రభుత్వ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. చైర్మన్‌కు ఉద్వాసన పలకడంతో సభ్యుల పదవి కాలం పూర్తి అయినట్లే అని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఐడీ మాజీ ఏఎస్పీ విజయపాల్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బతగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. వైకాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి నర్సాపురం పార్లమెంటు సభ్యుడు,ప్రస్తుత ఉండి శాసనసభ్యుడు కనుమూరు రఘురామకృష్ణరాజును సీఐడీ కస్టడీలో చిత్రహింసలకు గురిచేసిన కేసులో విజయపాల్ ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.ఈ రోజు తీర్పు వెలువరించిన ఏపీ హైకోర్టు విజయపాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

## ముగ్గురు చిన్నారులపై కామాంధుడి లైంగిక దాడి: అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:** గుజరాత్‌లో దారుణం వెలుగు చూసింది. 26 ఏళ్ల ఓ కామాంధుడు ఏడేళ్ల వయస్సులోపు వున్న ముగ్గురు చిన్నారులను ప ది రోజుల వ్యవధిలో లైంగిక దాడికి పాల్పడగా ఇందులో ఓ చిన్నారిని హత్య చేశాడు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుజరాత్‌లో ని గాంధీనగర్ జిల్లాలో విజయ్ ఠాకూర్ అనే 26 ఏళ్ల కామాంధుడు మూడు, ఐదు,ఏడేళ్ల వయస్సులోపు ముగ్గురు చిన్నారులను పది రోజుల వ్యవధిలో అత్యాచారానికి పాల్పడ్డాడు.

# ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

>> నుంచే కూటమి ప్రభుత్వం నాంది పలికింది.100రోజుల కార్యచరణ రూపకల్పన చేసి వెళ్ళిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.అధికారం చేపట్టిన రోజే ఐదు సంతకాలు చేసి మాట నిలబెట్టుకున్నాం.నాడు,నేడు పేరిట గత ప్రభుత్వ పాఠశాల విద్యను నిర్వీర్యం చేసిందన్నారు. పాఠశాలలకు పార్టీ రంగులేసి.. విద్యా ప్రమాణాలకు గత ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది.మెగా డీఎస్సీపై సంతకం చేసి 16వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు భర్తీ చేస్తున్నామన్నారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే రద్దు చేసామన్నారు.వృద్ధుల పెన్షను రూ.4వేలకు పెంచి అందిస్తున్నామన్నారు. పంపిణీలో రికార్డు సృష్టించామన్నారు.వలంటీర్లు లేకుండే పెన్షన్ పంపిణీ సాధ్యం కాదని,గత ప్రభుత్వం వృద్ధుల ప్రాణాలు తీసిందన్నారు. వలంటీర్లు లేకుండానే తొలి రోజునే 99శాతం ఫింఛన్లు అందించామన్నారు.అన్న క్యాంటీన్లను నేటి నుంచి ప్రారంభించి 1.45లక్షల మందికి రూ.5రోజునే భోజనం అందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లోను అన్న క్యాంటీన్లు ఉంటాయన్నారు. అన్న క్యాంటీన్లకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే ఎందరో అండగా నిలిచారన్నారు.వారికి ధన్యవాదాలు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు స్కిల్ సెన్సస్ చేపడుతున్నామన్నారు. ప్రపంచంలో తొలిసారి స్కిల్ సెన్సెస్‌ను చేపడుతున్నామన్నారు.నిర్మాణ రంగ కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఇసుక విధానం తెచ్చామన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలపై సీబీసీఐడీతో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. నూతలన ఆలోచనలతో 15శాతం వృద్ధి రేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం,యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు.అందుకే మేము నైపుణ్య గణనను చేపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు,వాళ్లకు 1వ తేదినే జీతాలు ఇస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం,సామాజిక న్యాయం,సూపర్ సిక్స్-6 హామీలను ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాలపై శ్వేత పత్రాలు విడుదల చేసాం,. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేసాం,.శ్వేత పత్రాలతో ఏపీకి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు.రివర్‌టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర నష్టం చేసారు.మూడు రాజధానుల పేరుతో ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు.2018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది.2019-24 మధ్య ఏపీ ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది.ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.అస్తవ్యస్త ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉపాధి కొల్పోయారు.నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు. అక్టోబరు మొదటి వారంలో మద్యం నూతన పాలసీ అమలులోకి వస్తోంది.దీపావళి మూడు గ్యాస్ సిలెండరులు అందిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. చివరకు ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది. సహజ వనరుల దోపిడిని బహిర్గతం చేస్తామన్నారు.తప్పు చేసిన ఏ ఒక్కరిని వది లిపెట్టం ,నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయి స్తాం, అక్రమార్కులను శిక్షించి తీరుతా మన్నారు.

# నామినేటెడ్ తాయిలాలు!

>> 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా లంకా దినకర్, శాప్ చైర్మన్‌గా రవినాయుడిని ఎంపిక చేసింది. 20మంది చైర్మన్లతో సహా ఆయా కార్పోరేషన్లలో మొత్తం 99 మంది డైరెక్టర్లు జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన కార్పోరేషన్ చైర్మన్‌ల వివరాలను గమనిస్తే తెలుగుదేశం పార్టీకి చెందిన అబ్దుల్ అజీజ్‌ను వక్ఫ్‌బోర్డు,అనిమిని రవినాయుడిని శాప్‌కు,గృహనిర్మాణ సంస్థ చైర్మన్‌గా బత్తుల తాతయ్యబాబు, ఏపీ ట్రైకార్ చైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య.సీడాప్ చైర్మన్‌గా దీపక్‌రెడ్డి, మార్కెట్‌ఫెడ్ చైర్మన్‌గా కర్రోతు బంగార్రాజు, సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి,ఏపీఐఐసీ చైర్మన్‌గా మంతెన రామరాజు,పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్‌గా నందం అబద్దయ్య, ఏపీటీడీసీ చైర్మన్‌గా నూకసాని బాలాజీ, ఏపీఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ళ నారాయణ,వైస్ చైర్మన్‌గా పీఎస్ మునిరత్నం,పట్టణాభివృద్ధి,మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్‌గా పీలా గోవింద సత్యనారాయణ, లెదర్ ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్‌గా పిల్లి మాణిక్యాలరావు, వినియోగదారుల రక్షణ కౌన్సిల్ చైర్మన్‌గా పీతల సుజాత.,ఏపీపీటీసీ చైర్మన్‌గా వజ్జబాబురావు, భారతీయజనతా పార్టీకి చెందిన 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకరణ్, జనసేనకు చెందిన తోట మెహర్ సీతారామ సుధీర్,ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్‌లు నియమితులయ్యారు.



మంగళవారం న్యూఢిల్లీలో కోస్ట్‌గార్డ్ కమాండర్ల సమావేశంలో పాల్గొన్న రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్

>>టెంకాయ కొట్టి అర్చకస్వాముల వేదమంత్రోచ్ఛారణల మధ్య మెట్లపూజలాచరించి దుర్గమ్మ ఆలయానికి చేరుకుని దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రితో పాటు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంపి బాలశౌరి, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

### అక్టోబర్ 1న కాలినడకన తిరుమలకు పవన్ : 2న శ్రీవారి దర్శనంతో దీక్ష విరమణ

**తిరుమల,సెప్టెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనెకలిపి కల్తీనెయ్యి వినియోగించారనే వివాదంపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాయశ్చిత్తదీక్ష విరమణలో భాగంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం తిరుమలకు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం ఆయన తిరుపతికి చేరుకుని అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వస్తారు. రాత్రికి తిరుమలలోనే బసచేసి మరుసటిరోజు అక్టోబర్ 2వతేదీ బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రాయశ్చిత్తదీక్ష విరమిస్తారు. 3వతేదీ తిరుపతిలోనే వారాహిసభ ఏర్పాటుచేస్తున్నారు. ఇప్పటికే స్వామివారి పవిత్రలడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించి అపవిత్రం చేశారనే అభియోగంపై ఉపముఖ్యమంత్రి దీక్ష చేపట్టిన విషయం విదితమే. దీక్ష విరమణకు తిరుమలకు చేరుకుంటున్నారు. ఆయన రాక కోసం టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు.

# హైందవం పట్ల ఇంత అపచారమా?

>> ఉంది. అయితే సనాతన ధర్మానికి, పవిత్రతకు భంగం కలిగినప్పుడు ఆ ధర్మాన్ని ఆచరించే వాళ్లు మాట్లాడడం కూడా తప్పే అన్నట్లు చెబితే ఎలా..? ఇదే తప్పు ఓ మసీదుకు లేదా చర్చికి జరిగితే ఇలాగే మాట్లాడతారా? దేశంలో హిందువులకు ఏం జరిగినా సరే మాట్లాడే హక్కు లేదా..? మా హిందూ దేవతలను ఇష్టానుసారం వ్యంగ్యంగా మాట్లాడుతూ వారిపై రకరకాల జోకులు వేస్తుంటే మేము చూస్తూ ఊరుకోవాలా..మా మనోభవాలు దెబ్బతిన్న నోరు మూసుకొని ఉండాలా ఇదేనా మీరు చెబుతున్న సెక్యూలరిజం? మరో హీరో కార్తీ చేసిన విమర్శలను ఆయన తప్పుపట్టారు.సినిమా ఇండస్ట్రీ వారిని కూడా నేను వేడుకుంటున్నాను. సనాతన ధర్మానికి సంబంధించిన విషయాల్లో ఇష్టానుసారం జోకులు వేయడం దాన్ని మీమ్స్ చేయడం సరికాదు. నిన్న ఓసినిమా ఫంక్షన్‌లో కూడా ఇలాగే జోకులు వేస్తున్నారు. సీరియస్ అంశాలను ఎంతోమంది మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మాట్లాడండి. వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే ఫైల్స్ రికార్డ్స్ అన్ని అడుగుతున్నారు. మీ హయాంలో తప్పు జరిగితే దానికి సంబంధించిన ఫైల్స్ మీకు ఇవ్వాలా? మీ హయాంలో ఇలాగే ఇచ్చారా? కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. తిరుమలలో ఏదైనా అపచారం జరిగితే తమ కుటుంబాలు నాశనం అవుతాయిని ఆయనే శపథం చేశారు. మీ నాశనం మొదలైంది. మిగతాది పైన ఉన్న భగవంతుడే చూసుకుంటాడు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి గాయబ్ అయ్యారు. ఆయన ఎక్కడున్నారో కూడా తెలియదు. ఆయన హయాంలో తిరుమలను వ్యాపార, పర్యాటక కేంద్రంగా మార్చారు. ధర్మారెడ్డి కొడుకు చనిపోతే కనీసం 11 రోజులు కూడా ఆలయంలోకి వెళ్లకుండా ఉండలేకపోయారు. ఆగమశాస్త్రం పాటింటే తిరుమలలో ఆయన ఇష్టానుసారం ప్రవర్తించారు. హిందువులకు కూడా చేతులెత్తి మొక్కుతున్నాను. బయటకు రండి. సనాతన ధర్మ రక్షణ కోసం తుది వరకు పోరాడుతాను అవసరమైతే ప్రాణం కూడా ఇవ్వడానికి సిద్దం. మనం పాటింటే మత ధర్మానికి విఘాతం కలిగినప్పుడు కచ్చితంగా ప్రశ్నించాల్సిన బాధ్యత మనపై ఉంది. సనాతన ధర్మాన్ని ఎంతో హుందాగా వచ్చే తరానికి అందించాల్సిన బాధ్యత కూడా మనపై ఉంది. మన మౌనం ధర్మ వినాశనానికి దారి కాకూడదన్నారు.ఇక కథానాయకుడు కార్తీ నిన్న హైదరాబాద్‌లో ఒక కార్యక్రమంలో లడ్డూ గురించి మాట్లాడటం ఇప్పుడు సమయం కాదని,ఇది సున్నితమైన అంశమంటూ వ్యాఖ్యానించారు.దీనిపై పవన్ అసంతృప్తి చెందడంలో మంగళవారం ఎక్స్‌వేదికగా కార్తీ తన వ్యాఖ్యలపై పవన్‌కు క్షమాపణ చెప్పారు.

**ముందు నా ట్వీట్ అర్థం చేసుకోండి:** ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రకాశ్‌రాజు స్పందించారు.తాను చేసిన ట్వీట్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు.ఆ విషయాన్ని ప్రకాశ్‌రాజ్ ఎక్స్ వేదికగా విడుదల చేసిన వీడియోలో ప్రస్తావించారు.ముందుగా తాను ఏమీ ట్వీట్ చేసానో అందులో విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు.ప్రస్తుతం తాను విదేశాల్లో షూటింగ్‌లో ఉన్నానన్నారు.త్వరలో వచ్చి పవన్ వేసిన ప్రశ్నలన్నింటికి సమాధానం చెబుతానన్నారు.

THE GOVERNMENT OF BODOLAND

Results of 24/09/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 610329
2nd Prize Rs.7000/- 78324
3rd Prize Rs.3500/-
04144 10678 17938 27567 69311
72061 75258 78735 82597 94877
4th Prize Rs.200/-
0592 4813 5529 7090 7732
7752 7874 8350 9318 9969
5th Prize Rs.100/-
1032 1642 1998 3145 3647
4780 6635 7578 8695 9282
6th Prize Rs.50/-
0084 2131 4399 6330 7619 8991
0170 2462 4603 6369 7628 9033
0218 2532 4632 6658 7708 9066
0219 2611 4744 6713 7709 9177
0577 2803 4782 6746 7768 9197
0756 3015 4805 6758 7903 9291
0792 3090 4863 6930 7941 9399
0962 3197 4988 6960 8115 9427
1046 3221 5363 7005 8138 9521
1117 3579 5525 7058 8157 9550
1178 3736 5537 7120 8373 9603
1446 3788 5645 7122 8379 9653
1487 3806 5824 7210 8437 9740
1520 3866 5833 7214 8627 9820
1611 3934 6122 7254 8693 9876
2025 3959 6139 7277 8730
2127 4365 6324 7549 8818

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 223869
2nd Prize Rs.7000/- 05676
3rd Prize Rs.3500/-
39529 55230 60258 61527 62361
63141 66681 75877 78346 87752
4th Prize Rs.200/-
0252 1554 1943 1981 3500
7006 7600 7899 9617 9894
5th Prize Rs.100/-
0095 1135 1217 1662 2140
2731 4022 4068 4359 6208
6th Prize Rs.50/-
0007 2382 4081 5666 7172 8762
0022 2556 4116 5762 7327 8765
0288 2667 4206 5988 7344 8806
0373 2961 4272 6068 7368 8829
0388 3128 4282 6116 7544 8860
0491 3219 4324 6170 7682 8968
0539 3237 4534 6198 7709 9060
0954 3308 4674 6349 7768 9115
1486 3400 4717 6395 8165 9119
1501 3596 4828 6428 8390 9275
1574 3611 4930 6505 8395 9308
1637 3632 5200 6710 8525 9342
1748 3676 5356 6754 8539 9363
1895 3743 5490 6791 8573 9819
2124 3769 5526 6808 8664 9967
2129 3940 5560 6919 8751
2204 4027 5634 7020 8757

THE GOVERNMENT OF BODOLAND

Results of 24/09/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 431995
2nd Prize Rs.7000/- 37748
3rd Prize Rs.3500/-
05306 10275 13316 30771 45734
47257 58462 87377 89169 97999
4th Prize Rs.200/-
0011 2311 4669 6115 6558
7220 7419 7595 7926 8800
5th Prize Rs.100/-
0467 2230 2544 3004 3829
6800 6897 7140 7581 8402
6th Prize Rs.50/-
0026 2113 3872 5679 6887 8469
0364 2122 3907 5812 6976 8520
0633 2217 3943 5915 7063 8572
0679 2349 4042 6049 7157 8885
0835 2399 4218 6065 7214 9002
0884 2441 4231 6124 7415 9014
0889 2582 4433 6173 7514 9262
0984 2809 4511 6219 7525 9284
1124 2831 4553 6237 7596 9423
1148 2853 4846 6271 7658 9599
1245 3078 4855 6273 7750 9700
1387 3300 4878 6300 7819 9897
1558 3482 4923 6423 7821 9900
1783 3780 5179 6454 7838 9924
1822 3817 5532 6610 8017 9947
2063 3819 5557 6704 8280
2074 3832 5660 6844 8364

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 337303
2nd Prize Rs.7000/- 29162
3rd Prize Rs.3500/-
05958 23648 26809 27511 56127
66400 76711 87786 89078 99261
4th Prize Rs.200/-
0270 0872 1229 1261 1304
1367 2174 5996 7444 8224
5th Prize Rs.100/-
0882 2833 3166 4575 5509
5644 6381 6494 9278 9488
6th Prize Rs.50/-
0138 2986 4185 5833 7837 8899
0267 3112 4269 5919 7915 8929
0328 3123 4270 5947 7921 9065
0575 3330 4316 6285 7958 9111
0597 3347 4360 6404 7989 9166
0675 3368 4649 6491 8065 9209
0890 3392 4665 6544 8154 9303
1182 3407 4689 6547 8248 9362
1649 3409 4694 6684 8256 9373
1849 3603 4800 6806 8281 9502
1876 3675 4906 7118 8288 9677
2336 3684 4933 7140 8320 9698
2552 3754 5036 7246 8361 9870
2562 3927 5594 7264 8714 9887
2722 3999 5629 7434 8760 9899
2896 4065 5675 7473 8811
2945 4083 5811 7626 8850

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 912839
2nd Prize Rs.7000/- 36977
3rd Prize Rs.3500/-
00693 04220 05651 15474 25051
71164 83791 84805 87437 94182
4th Prize Rs.200/-
0007 0397 0614 0902 1422
3491 7258 8006 8125 8986
5th Prize Rs.100/-
2706 3162 3189 4797 4853
5871 6022 7929 8702 9838
6th Prize Rs.50/-
0453 2161 4514 5795 7356 9079
0496 2181 4517 5845 7376 9133
0855 2217 4577 5914 7393 9135
1214 2257 4641 6003 7531 9164
1290 2278 4762 6414 7634 9167
1311 2354 4815 6450 7650 9251
1316 2415 4834 6461 7688 9418
1695 2940 4865 6548 7746 9473
1745 2996 4928 6584 7960 9475
1786 3004 5127 6657 8194 9480
1886 3168 5161 6743 8245 9541
1906 3422 5181 6999 8271 9600
1946 3443 5243 7069 8326 9667
2050 3802 5302 7072 8811 9723
2105 3862 5324 7193 8818 9943
2135 4008 5362 7266 8893
2137 4219 5672 7337 8895

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 695451
2nd Prize Rs.7000/- 68708
3rd Prize Rs.3500/-
06523 30339 36556 38814 51619
54628 60304 68302 72563 85912
4th Prize Rs.200/-
0621 1428 2307 2605 3234
3334 3455 5276 9530 9598
5th Prize Rs.100/-
0989 1534 2528 4332 6609
7703 7873 8454 9148 9349
6th Prize Rs.50/-
0075 1754 2938 4661 6263 8059
0151 1861 2999 4842 6271 8183
0345 1918 3075 4902 6320 8230
0517 1929 3156 4962 6422 8235
0538 1951 3273 5027 6442 8314
0570 1957 3480 5242 6634 8349
0826 2012 3572 5269 6849 8373
0930 2301 3582 5446 7094 8518
0964 2405 3705 5489 7184 8674
0985 2433 3747 5665 7244 8822
1015 2457 3867 5871 7273 8963
1023 2476 3965 5919 7552 9124
1028 2602 4106 5965 7731 9146
1258 2603 4210 6022 7759 9451
1477 2682 4267 6034 7983 9609
1630 2776 4285 6153 8033
1685 2877 4461 6240 8034

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 913137
2nd Prize Rs.7000/- 21557
3rd Prize Rs.3500/-
06569 14802 17622 51952 53929
55720 70406 79000 80757 88466
4th Prize Rs.200/-
0443 0657 1477 3086 3955
4190 4740 8731 8921 9231
5th Prize Rs.100/-
1715 2244 4120 4360 6118
6566 7465 7664 8184 8438
6th Prize Rs.50/-
0061 2139 3610 5701 7342 8557
0275 2234 3938 5854 7343 8634
0444 2257 3960 6076 7395 8652
0608 2279 4057 6215 7446 8776
0619 2388 4521 6312 7470 8930
0621 2681 4557 6321 7546 9067
0684 2796 4953 6330 7638 9094
0691 2800 5000 6360 7651 9166
0782 2874 5029 6380 7712 9276
0871 3048 5232 6398 7755 9342
0983 3183 5256 6405 7949 9419
1008 3192 5263 6661 8024 9483
1024 3264 5301 6677 8079 9522
1254 3400 5434 6737 8230 9533
1497 3411 5451 7133 8329 9751
1529 3515 5595 7225 8430
2100 3534 5682 7274 8453

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 792201
2nd Prize Rs.7000/- 95644
3rd Prize Rs.3500/-
12446 19721 25750 30906 30972
35614 79590 79995 84189 87690
4th Prize Rs.200/-
1815 2525 3382 3391 3785
5870 7096 7418 8268 9515
5th Prize Rs.100/-
0118 0913 1987 2110 4250
4625 6283 8517 8740 8993
6th Prize Rs.50/-
0004 1462 3355 5502 7563 9123
0030 1598 3693 5509 7642 9218
0189 1943 3814 5563 7777 9274
0206 1964 3928 5594 7882 9294
0282 2002 3989 5713 7935 9311
0378 2131 4238 6036 8008 9392
0477 2229 4299 6235 8042 9487
0540 2475 4341 6352 8068 9525
0558 2481 4361 6429 8130 9527
0593 2527 4757 6457 8252 9670
0982 2562 4831 6518 8845 9707
1228 2807 4873 6654 8921 9803
1248 2819 5123 6713 8977 9877
1287 2950 5185 6725 9009 9956
1321 2994 5237 6864 9026 9973
1458 3150 5363 7415 9028
1459 3185 5381 7458 9059

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 644293
2nd Prize Rs.7000/- 16651
3rd Prize Rs.3500/-
10060 35730 37015 50265 55985
62888 75600 76957 79463 95899
4th Prize Rs.200/-
1413 2478 4628 5889 6410
6725 7828 9307 9479 9514
5th Prize Rs.100/-
0522 1875 3217 4096 5220
5420 7282 7364 8619 8659
6th Prize Rs.50/-
0002 1897 3383 4974 7124 9003
0138 1976 3673 5003 7238 9042
0357 1990 3697 5225 7261 9063
0540 2021 3710 5302 7293 9175
0742 2259 3725 5303 7414 9306
0774 2348 3740 5328 7575 9313
0851 2362 3787 5355 7609 9318
0896 2476 3908 5374 7633 9394
1016 2508 4063 5421 7641 9448
1336 2547 4110 5669 7818 9471
1487 2569 4240 6104 7965 9511
1605 2579 4550 6172 8256 9719
1633 2899 4606 6291 8353 9728
1664 3072 4615 6297 8483 9789
1772 3344 4747 6490 8613 9794
1876 3375 4775 6824 8924
1877 3382 4903 6858 8968

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 93351
3rd Prize Rs.3500/-
05040 21424 31221 41691 43994
74041 82012 88269 94123 98383
4th Prize Rs.200/-
0972 1663 1867 2162 3908
5245 5438 7330 7828 8256
5th Prize Rs.100/-
0384 0860 1998 2843 4889
5941 6058 7251 7375 7570
6th Prize Rs.50/-
0017 1545 3564 5011 6833 8650
0055 1914 3690 5024 7126 8674
0178 2045 3750 5158 7161 8691
0202 2262 3782 5368 7235 8695
0211 2514 3801 5385 7356 8817
0340 2521 3917 5474 7571 9108
0442 2672 4030 5661 7631 9182
0482 2709 4079 5731 7826 9461
0492 2712 4205 5743 7847 9499
0505 2738 4295 5788 8010 9512
0523 2771 4310 6087 8246 9596
0815 2836 4436 6142 8425 9784
1069 2868 4469 6227 8468 9800
1178 3126 4488 6341 8517 9893
1347 3166 4782 6353 8546 9968
1388 3188 4963 6380 8555
1508 3416 4984 6390 8617

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 237580
2nd Prize Rs.7000/- 72309
3rd Prize Rs.3500/-
15354 15763 26949 37910 48434
59346 61197 72994 83763 94464
4th Prize Rs.200/-
1821 2108 2373 3267 4091
4952 5355 7141 7402 8480
5th Prize Rs.100/-
0546 1300 3015 3835 3902
4599 5198 7029 8093 9886
6th Prize Rs.50/-
0036 1476 2695 4285 6718 8111
0181 1487 2739 4478 6823 8318
0195 1523 2798 4596 6859 8390
0226 1539 3006 4820 6930 8506
0256 1779 3022 4865 6969 8611
0313 1793 3304 4880 7284 8684
0339 1865 3325 5154 7411 8717
0383 1944 3371 5318 7472 8861
0589 1969 3413 5339 7691 8864
0645 2085 3427 5604 7723 9193
0650 2216 3437 5865 7786 9235
0693 2344 3508 6118 7909 9406
0963 2374 3510 6285 7953 9736
0980 2410 3514 6326 7972 9760
1179 2420 3988 6330 8002 9903
1186 2489 3990 6343 8030
1390 2545 4063 6357 8051

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 469622
2nd Prize Rs.7000/- 36228
3rd Prize Rs.3500/-
14752 25528 36801 47302 58169
69411 71542 82450 93416 93861
4th Prize Rs.200/-
1075 1851 2127 3712 6337
6644 7044 8584 9090 9749
5th Prize Rs.100/-
0498 2932 3048 5849 6628
7629 8324 9069 9463 9802
6th Prize Rs.50/-
0060 2306 3772 4678 6646 8516
0100 2344 3785 4892 6941 8620
0211 2352 3899 4930 7003 8677
0454 2622 3905 4985 7196 8839
0500 2763 3910 5038 7211 8857
0642 2983 3982 5675 7801 8867
0681 2996 4043 5823 7807 8942
1022 3017 4073 5856 7846 9165
1028 3040 4138 5886 7938 9228
1058 3086 4216 5973 8000 9363
1462 3136 4241 5979 8034 9672
1538 3159 4317 6004 8292 9680
1664 3174 4320 6059 8317 9739
1788 3282 4491 6079 8339 9744
1802 3345 4539 6151 8390 9762
2137 3487 4632 6409 8455
2266 3504 4637 6425 8469

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

>> రాజీనామాను ఆమోదిస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ మంగళవారం ప్రకటించారు.పదవి కాలం ఇంకా నాలుగేళ్ళు ఉండగానే ఆర్,కృష్ణయ్య రాజీనామా చేసారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని అందుకు ఎంపీ పదవి రాజీనామా చేసినట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు.తెలంగాణాలో బీసీ ఉద్యమాన్ని బలపర్చేందుకు తాను ఎంపీ పదవికి రాజీనామా చేసానన్నారు.తెలంగాణాలో బీసీలకు రాజ్యాధికారం రావడనికి సహకరించేందుకు ఏ పార్టీ ముందుకు వస్తే ఆ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.టీజీ రాష్ట్రంలో బీసీలకు కాంగ్రెస్ న్యాయం చేయడం లేదన్నారు.ఇటీవలే వైకాంగ్రెస్‌కు చెందిన ఎంపీలు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణలు రాజ్యసభ్యత్వాలకు రాజీనామా చేసారు.దీంతో రాజ్యసభలో 12 మంది సభ్యులున్న వైకాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య9కి పడిపోయింది.కృష్ణయ్య రాజీనామా వైకాంగ్రెస్ పార్టీకి షాక్ లాంటింది.

## నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

>> ఎంటర్ ప్రైజెస్ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కేటాయించారు. ఏపీ మార్క ఫెడ్ ఎండీ మనజీర్ జిలానీ సమూన్ కు స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ కమిషనర్ ఎస్. రామసుందర్ రెడ్డికి పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఎండీ దినేశ్ కుమార్ కు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**వారం - వర్జ్యం**

తేది : 25-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అష్టమి మ.12.11
ఆరుద్ర రా.10.23
వర్జ్యం : ఉ.6.28-8.06
దు.11.43-12.31
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి విదేశీపర్యటనలు వుంటాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవుతాయి. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**కర్కాటకం :** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ఎంతోకాలంగాఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కన్య :** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకొంటారు.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది. ఇంటర్యూలు, పోటీపరీక్షల యత్నాలు ముమ్మరంచేస్తారు.

**మకరం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.


**కుంభం:** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యక్తులు పరిచయమై సహాయసహకారాలు అందిస్తారు.

**మీనం :** వృత్తి-వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

>> టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తిరుమలకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, మరింత సులభంగా సంతృప్తిగా స్వామివారి దర్శనం చేయించడం చూస్తున్నారని మంత్రి ఆనం అభినందించారు. లడ్డూలన్నీ నాణ్యతగా ఉన్నాయని, ఇప్పటికే ఆలయంలో పంచగవ్యప్రోక్షణ చేయడం జరిగిందన్నారు. భక్తుల్లో అపోహలు తొలగిపో యాయన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒలు హరీంద్రనాథ్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకుడు కిరణ్‌దీక్షితులు మంత్రి ఆనంకు స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం చేయించి వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ఉక్రెయిన్ అధ్యక్షుడితో ప్రధాని మోడీ భేటీ

**న్యూయార్క్, సెప్టెంబర్ 24:** మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి 79వ సర్వసభ్య సమావేశంలో భాగంగా ప్రపంచ భవితపై శిఖరాగ్ర సదస్సులో ప్రధాని ప్రసంగించారు. అయితే దానికంటే ముందు ప్రధాని మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు స్వయంగా మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో నెలకొన్న యుద్ధ వివాదాన్ని త్వరగా పరిష్కరించేందుకు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ మద్దతుగా ఉంటుందని మోడీ తెలిపారు.

25-9Pg3exHMNWJQEB.qxd:25-9Pg3exHMNWJQEB.qxd 1/1/02 7:45 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 238 పేజీలు: 14 వెల: 6.50


**సిద్దరామయ్య విచారణకు ఆమోదించిన హైకోర్టు**

5లో

**శ్రీలంక కొత్త ప్రధానిగా హరిణి అమరసూర్య**

## ఆ ఎన్ఆర్ఐ కోటా మోసం

### ఎంబీబీఎస్ ప్రవేశ నిబంధనపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :** ఎంబీబీఎస్ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఇటీవల పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ కోటా మోసం తప్ప మరొకటి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వైద్య కళాశాలల ప్రవేశాల్లో భాగంగా పంజాబ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఆర్ఐ కోటా నిబంధనపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ఆర్ఐ అనే పదం పరిధిని విస్తృతం చేస్తూ పంజాబ్ ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం నోటిఫికేషన్ ఇచ్చింది. ఎన్ఆర్ఐ బంధువులు కూడా ఈ కోటా కింద ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చని అందులో పేర్కొంది. దీనిని పంజాబ్, హరియాణా హైకోర్టు తొసిపుచ్చింది. ఈ నిబంధన దుర్వినియోగానికి దారితీయొచ్చని వ్యాఖ్యానించింది. దీంతో భగవంత్ మన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురైంది. ప్రవేశాల సమయంలో ఎన్ఆర్ఐ దగ్గరి బంధువును కూడా పరిగణనలోనికి తీసుకుంటామని మీరు చెప్పున్నారు. ఆసలు అదేంటి ఇదంతా ఆదాయం పొందే వ్యూహం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జేబీ పార్థివాలా కూడా హైకోర్టు తీర్పును సమర్థించారు. ఈ ఎన్ఆర్ఐ కోటా బిజినెస్‌ను మనం ఆపివేయాలి. ఇది పూర్తిగా మోసం, మీరు చెప్పున్న అభ్యర్థితో పోల్చుకుంటే మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారికి అడ్మిషన్ దొరకదు. సదరు అభ్యర్థులంతా భారతీయులే. కానీ, వారు కేవలం ఎన్ఆర్ఐకు బంధువులు అంటూ సుప్రీం కోర్టు ధర్మాసనం ఈ నిబంధనను తప్పుపట్టింది. చట్టవిరుద్ధమైన వాటిని కోర్టు నిస్సంకోచంగా తోసిపుచ్చుతుందని పేర్కొంది. పంజాబ్‌లోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో 185 ఎన్ఆర్ఐ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## నామినేటెడ్ తాయిలాలు!

### పలువురికి కీలక పదవులు

**ఆర్టీసీ బోర్డు చైర్మన్‌గా టీడీపి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ,**

**బిజెపినేత లంక దినకరణ్‌కు 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్**

**జనసేనకు చెందిన తోట మెహార్ సీతారామ సుధీర్‌కు పౌరసరఫరాలశాఖ చైర్మన్**

**ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్‌కుమార్**

**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నమాట నిలబెట్టుకున్నారు.ఇటీవల ప్రకటించినట్లుగానే ఆయన ఎన్‌డీఏ మిత్ర పక్ష కూటమిలోని కూటమి పక్ష పార్టీలో కీలకంగా వ్యవహరించిన వారికి,పలువురు కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చారు, ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది.ఈ జాబితాలో బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు ప్రభుత్వం చోటు కల్పించింది.టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు.యువతకు ప్రాధాన్యం కల్పించారు.11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి,ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించింది.20 కార్పోరేషన్లుకు చైర్మన్లు,సభ్యులను నియమించింది, ఈ నియామకాల్లో టీడీపీ, జనసేన,భారతీయ జనతాపార్టీ నేతలకు ప్రాధాన్యం కల్పించారు.టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు.యువతకు ప్రాధాన్యం కల్పించారు.11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి,ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించిందిను ప్రభుత్వం నియమించింది.టీడీపీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు సీఎం చంద్రబాబు ఈ జాబితాలో పెద్దపీట వేసారు.యువతకు ప్రాధాన్యం కల్పిం చారు.11 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,ఆరుగురు యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పదవులు దక్కాయి,ఓ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు చైర్మన్ పదవి వరించింది.వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,

>>2

## ఆర్టీజీ ద్వారా సత్వర సేవలు

**పౌరసేవలు సులభతరం, పాలనలో వేగం**

**విపత్తులవేళ 'రియల్‌టైం గవర్నెన్స్' ద్వారా సమర్థపాలన**

**వెళ్లిపోయిన పరిశ్రమలను తిరిగి రప్పించేయత్నం**

**100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్టు రూపొందించి అమలు చేశాం: సిఎం చంద్రబాబు**

**రియల్‌టైం గవర్నన్స్ కేంద్రాన్ని సందర్శించిన సిఎం**



మంగళవారం రియల్ టైం గవర్నెన్స్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలన వేగవంతంగా చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ప్రజలకు పూర్తి స్థాయి సేవలను అందిస్తామన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం తప్పిదాలను సరిదిద్దుకుంటూ ముందడుగులు వేస్తోందన్నారు.అత్యంత శక్తివంతంగా వరదలను తట్టుకుని, విజయవాడను ముంపునుంచి సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సద్వినియోగం చేస్తోందన్నారు సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ఉన్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టింది. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తరువాత తొలి సారి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించారు. ప్రస్తుతం ఈ కేంద్ర పనితీరును సమీక్షించారు. అనంతరం కంట్రోల్ కేంద్రంలో సమావేశం అయ్యారు. ఆర్టీజీ ద్వారా పౌరసేవలను సులభతరం చేయడం పాలనలో వేగం పెంచడంపై అధికారులతో చర్చించారు. సీఎం మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన మాస్టర్ డాటాను ఆర్టీజీ కేంద్రంగా అన్ని శాఖలు ఉపయోగించుకునిసత్వర సేవలు అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలి. ఆదార్, వాక్సినేషన్ డాటా, స్కూల్ అడ్మిషన్ , రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, మ్యారేజ్ సర్టిఫికేట్, ఇతర సర్టిఫికెట్ల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఆటోమేటిగ్ గా అందేలా పాలసీలు రూపొందించి అమలు చేయాలి. పారిశుద్యం ట్రాఫిక్, ప్రమాదాలు, నేరాలు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు పంట కాలువల నిర్వహణ అగ్రికల్చర్, వరదలు, భారీ వర్షాలు, విపత్తులు డిజాస్టర్ మేనేజ్మెంట్ వంటి అంశాల్లో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ఎలా పనిచెయ్యవచ్చో అనే అంశంలో ప్రణాళిక సిద్ధం చేయాలి అని ముఖ్యమంత్రి సూచించారు. సీసీ టీవీ కెమేరాలు డ్రోన్లు వంటివాటిద్వారా డాటా విశ్లేషణ, ప్రభుత్వ సేవల అందజేత రియల్ టైంలో సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం అందుబాటులోకి వస్తే ప్రజలకు సత్వర సాయం అందుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రియల్ టైం గవర్నెన్ ద్వారా పౌర సేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేసి అమలు చేసామన్నారు.సుపరిపాలనకు తొలిరోజు


>>2



## 'సిట్'చీఫ్‌గా ఐజి సర్వశ్రేష్ఠ

**తిరుమల లడ్డూ కల్తీ వివాదం**

**విజయవాడ,సెప్టెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వ నియమించింది. ఈ సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరి కొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారు.



## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాజీనామా

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ నుంచి వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్యసభకు ఎన్నికయిన బిసి నాయకుడు ఆర్,కృష్ణయ్య ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆయన తన రాజీ నామా లేఖను రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేసారు. కృష్ణయ్య

>>2

## నలుగురు ఐఎఎస్‌లకు అదనపు బాధ్యతలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:**ఏపీలో నలుగురు ఐఏఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది.పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్‌కు పబ్లిక్

>>2

## త్వరలో ఆలయాలకు పాలకమండళ్లు

**శ్రీవారి నైవేద్యప్రసాదాలు స్వచ్ఛంగా ఉండాలి**

**పవిత్రమైన ఆలోచనలతో అంతామంచి జరగాలని వేడుకున్నా**

**తిరుమలలో మంత్రి రామ నారాయణ రెడ్డి**



మంగళవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జ్ఞాపికను అందచేస్తున్న టిటిడి అధికారులు

**తిరుమల,సెప్టెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానంతో బాటు రాష్ట్రంలోని 27వేల దేవాలయాలకు పాలకమండళ్ళు నియమిస్తామని రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటించారు. తిరు మల లడ్డూపవిత్రత కాపాడుతూ నాణ్యతను పెంచేలా అధికారులు చూస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా తగిన విధంగా స్పందించారన్నారు. కలియుగప్రత్యక్ష దైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే నైవేద్యప్రసాదాలతోబాటు పవిత్రమైన లడ్డూలు స్వచ్ఛతగా ఉండాలని మంత్రి రామనారాయణరెడ్డి ఉద్ఘా టించారు. ఆలయంలోపల స్వామివారికి సమర్పించే నైవేద్య అన్నప్రసాదాలు, భక్తులకు అందించే ప్రసాదాలు కూడా నాణ్యతతో శుచిగా ఉండాలని సూచించారు. తిరుమల ఆలయంలో ఏ ఒక్కటి తేడా ఉన్నా ఇకపై సహించేదిలేదని ముఖ్యమంత్రి ఇప్పటికే హెచ్చరించారని మంత్రి తెలిపారు. ఇప్పటికే స్వామివారి లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వినియోగంపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, టిటిడి నుండి సమాచారం తీసుకుని చర్యలు తీసుకుంటుందన్నారు. లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగంపై ముఖ్యమంత్రి "సిట్"ఏర్పాటు చేశారని, అది అమలులోకి రాగానే పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎక్కడ ఏమి జరింగదని, గత టిటిడి ధర్మకర్తలమండళ్ళ పనితీరుపై విచారణ ఉంటుందన్నారు. తిరుమలలో దేవదేవునికి జరగనున్న బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు, సౌకర్యాలపై టిటిడి అధికారులతో సమీక్షించానన్నారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా వేగవంతం చేయాలని సూచించానన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, హిందువులు ప్రతి నిత్యం శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధించి స్వామివారి ఆశీస్సులకోసం వస్తుంటారన్నారు. రానున్న అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు జరగనున్న తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని స్వామివారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించానన్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రజలందరికీ, ప్రతి ఒక్కరికీ సౌభాగ్యాలను కలగజేయాలని, స్వామివారి దీవెనలు ఉండాలని కోరానన్నారు. స్వామివారిపై ప్రగాఢ విశ్వాసంతో మంగళవారం తిరుమలకు చేరుకుని బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్షించి, స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

>>2

## 'అనంత' జిల్లాలో రథం దగ్ధం

### సమగ్ర దర్యాప్తునకు సిఎం ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అనంతపురం జిల్లాలో రథం దగ్ధం ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కనేకల్ మండలం హనకనహల్‌లో అర్ధరాత్రి ఆలయ రథం దగ్ధమైంది. ఈ ఘటనను చంద్రబాబు ఖండించారు. అధికారులతో మాట్లాడి ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సీఎం ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లి విచారణ చేయాలని కలెక్టర్ ఎస్పీని కోరారు. దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలన్నారు.

## 3రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం కారణంగా మరో మూడు రోజుల్లో ఏపీలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది.ఏపీలోని రాయలసీమ , కోస్తా ఆంధ్రాప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వైజాగ్ , శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లో కూడా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇదేగనక జరిగితే రాగల మూడు రోజుల్లో అల్పపీడన ప్రభావంతో తెలంగాఫ, ఏపీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబరు 25 నుంచిర ర27 వరకు కోస్తాంధ్రా, వైజాగ్, శ్రీకాకుళం, విజయనగరం ప్రాంతాల్లోసాయంత్రం వేళల్లో, అర్ధరాత్రి , తెల్లవారు జాముల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ అల్పపీడన ప్రభావంతో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిస్తోంది.

## అక్టోబరు 3 నుంచి టెట్ పరీక్షలు

**విజయవాడ సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో టెట్ పరీక్షలకు రంగం సిద్ధమైంది. అక్టోబరు 3 నుంచి 21 వరకు రాష్ట్రంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో అక్టోబరు 11,12 తేదీల్లో మినహా మిగతా తేదీల్లో టెట్ పరీక్షలు ఉంటాయని వెల్లడించింది. టెట్ పరీక్షకు 4,27,300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది. సెప్టెంబరు 22 నుంచి టెట్ అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేస్తున్నట్లు పేర్కొంది. ఎస్ఇఎపి. జీఓవి.ఇన్ వెబ్ పోర్టల్ లో టెట్ హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.నిన్నటినుంచి ఇవాళ్టివరకు 284309 మంది హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించింది. వివరాలకు 93988 10958, 62817 04160, 81219 47387నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది.



మంగళవారం దుర్గమ్మ ఆలయం వద్ద మెట్లను శుద్ధి చేస్తున్న డి.సిఎం పవన్‌కళ్యాణ్

## దుర్గమ్మ ఆలయ మెట్లు శుద్ధి చేసిన పవన్

### ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా మెట్ల పూజ

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**ఇంద్రకీలాద్రిపైకి నడక మార్గంలో వెళ్ళే మెట్లను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం శుద్ది చేశారు. తిరుమల ఆలయంలో జరిగిన లడ్డూ కల్తీ ఘటనకు స్పందనగా ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా 3వ రోజున దుర్గమ్మ ఆలయ మెట్లను కడిగారు. అనంతరం మెట్లకు పసుపు రాసి కుంకుమబొట్లు పెడుతూ

>>2

## హైందవం పట్ల ఇంత అపచారమా?

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం**

**సనాతన ధర్మరక్షణ కోసం తుదిదాకా పోరాడుతా**

**క్షమాపణలు చెప్పిన కార్తి**

**తన కామెంట్ సరిగా చదవాలన్న ప్రకాష్‌రాజ్**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** హైందవ ధర్మం పట్ల అపచారం చేయడమే కాకుండా అమానవీయంగా మాట్లాడటం సరికాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం వ్యాఖ్యానించారు. మంగళశారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అపవిత్రం అయిందని మేము మాట్లాడితే హైకోర్టు ఏజీపీగా పనిచేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదం ఎక్కిన మాట్లాడుతున్నారు. పంది కొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని దాన్ని సాధారణ నెయ్యిలో ఎలా కలుపుతారు అంటూ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చాలా అవహేళన చేసి మాట్లాడుతున్నారు. ఆయన కూడా హిందువే. హిందూ ధర్మం పాటించే ప్రజలు ఎంత పవిత్రంగా భావించే లడ్డుకి అపచారం జరిగితే సాటి హిందువుగా ఇలాంటి మాటలు మాట్లా డడం దారుణం, భక్తుల మనోభావాలను మరింత దెబ్బ కొట్టేలా ఈ మాటలు ఉన్నాయి. సినీ నటుడు ప్రకాష్ రాజ్ నాకు మంచి మిత్రుడు ఆయనపై ఎనలేని గౌరవం

>>2

వార్త

శ్రమతో సంపాదించిన సంపదను అనుభవించడమంత మాధుర్యం మరొకటి లేదు. శ్రమించే వారున్నచోటే సంపద ఉంటుంది.

-గోథే

# ముంచుకొస్తున్న మాదకద్రవ్యాల ముప్పు

చేయబోయే పని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడంనైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో తెలియందికాదు. కానీ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మత్తు సామ్రాజ్యం విస్తరిస్తుంది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిపోయిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్దమార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభైలక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలోనే న్యాయస్థానాల ఆదేశాలమేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారు కోట్లమందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పది లక్షల మంది గంజాయి తాగుతున్నారని మరో రెండు కోట్ల అరవైలక్షల మందికి పైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని వెలుగుచూసింది. మారుతున్న జీవన విధానం, అధికమొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బులు చివరకు విద్యాలయాలు, నగర శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈదుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. జైళ్లకు వెళ్లినవారు తిరిగివచ్చి మళ్లీమళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. కేసులను సమర్థవంతంగా దర్యాప్తుచేసి తిరుగులేని సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువు చేయలేకపోతున్నారు. కేసులను నమోదు చేసే సమయంలో ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులో అధికారులకు ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందును నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తు మందుల నేరాల్లో మరణశిక్ష వేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఫిలిప్పీన్స్‌లోనైతే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైనవారిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధించేందుకుయేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. మొత్తం మీద ఈ మాదక ద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు. ఈ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకురావడంతో బయటపడిన సందర్భాలెన్నో ఉన్నాయి. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతా ఇంతాకాదు. కోట్లాదిమంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. దీనికి తోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఆ మత్తులో ఉన్నప్పుడు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ మొత్తాన్నిచంపిన పిదప మత్తు దిగిన తర్వాత చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. మరొక యువకుడు మాదకద్రవ్యాల మత్తులో కన్నతండ్రినే కిరాతకంగా నరికిచంపాడు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివార్లలో జరుగుతున్న రేవ్ పార్టీల్లో అధికశాతం యువతీ యువకులు ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంతో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదో రకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితేజీవిత కాలం జైళ్లలోనే మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. జాతి భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

అనుభవమనేది మనకున్న ఒకే ఒక్క గురువు. మనం జీవితాంతం ఎన్నో విషయాల గూర్చి మాట్లాడవచ్చు. కానీ ఒక సత్యమైన విషయాన్ని అనుభవించేంతవరకు అది అర్థం కాదు.



స్వామి వివేకానంద

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానం సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# హైడ్రా సమన్యాయం సాధిస్తుందా?

**సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే, కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్నిరకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయో తెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతయినా ఊరట లభిస్తుంది.**

చిట్టెడి కృష్ణారెడ్డి

సక్రమంగా అక్రమార్కుల భరతం పడుతూ, చెరువులను పునరుద్ధరించడం, కుంటలు, నాళాలను సరి చేయడం అత్యంత కీలకమైనది. కానీ అక్రమ నిర్మాణాల తొలగింపులో సమతుల్యత లోపించి పేద ప్రజలపైన ఉక్కుపాదం మోపినట్లుగా కొన్ని ఘటనలు కనిపిస్తుండటం బాధాకరం. గతకొన్ని రోజుల క్రితం దుర్గంచెరువు పరిసర ప్రాంతాలలో ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లు ఉన్నాయని మార్కింగ్ చేసిన తర్వాత నెలరోజుల సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఒకరోజు మాత్రం సమయం ఇవ్వడం, మరికొన్ని ప్రాంతాలలో ఆక్షణమే చెప్పినేరుగా కూల్చివేతలు చేయడం వివక్షతకు నిదర్శనంగా కనపడుతుంది. దుర్గం చెరువు ప్రాంతంలో ముఖ్యమంత్రి సోదరుడు నివాసాన్ని కూడా హైడ్రా అధికారులు మార్కింగ్ చేయడం తర్వాత ఆయా ప్రాంతాల ప్రతినిధులు కోర్టును సంప్రదించడంతో నేడు కోర్టు స్టేకూడా విధించడం గమనించవచ్చు. గృహాలు కూల్చివేస్తున్న సందర్భంలో వాటిలో ఉన్న యంత్రాలు, కుటుంబ సామాగ్రిని తీసుకోవడానికి సైతం కనీస సమయాన్ని ఇవ్వకుండా కూల్చివేయడంతో ఆ కుటుంబాలన్నీ మానసికంగా ఎంతో వేదన చెందుతున్నాయి. ఆనాడు ప్రభుత్వ పెద్దలు, అధికారులతో అనుమతులను ఇచ్చి, సంవత్సరాలు కొనసాగించి, నేడు ఆగమేఘాల మీదకూల్చివేస్తుండటంతో ఆ కుటుంబాలన్నీ రోడ్డున పడిపోయి ఆందోళన చెందుతున్నారు. హైడ్రా ఎఫ్టియల్, చెరువుల పరిధిలో వివరిస్తూ వెబ్‌సైట్లో పేర్కొనప్పటికీ నేటికీ ఆయా భూములలో అమ్మకాలు కొనుగోలు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ శాఖ ఎటువంటి పరిమితులు విధించకపోవడంతో కొంతమంది అమాయకులు ఆ బారిన కూడా పడుతున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో నిషేధంలేకుండా ఉండటంతో రిజిస్ట్రేషన్ ఆఫీసులో నేడు కూడా వాటిని రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సామాన్యులు కొంత మందితమకు తెలియకుండానే ఇలాంటి ఆస్తులు కొనుక్కున్న అతి కొద్ది రోజుల్లోనే హైడ్రా వచ్చి కూల్చివేతలు చేస్తుండటం కూడా ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తక్షణమే ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న సర్వే నెంబర్ల ప్రకారం ఆ నివాసాలు అన్నింటిని రిజిస్ట్రేషన్లు తక్షణం నిలిపివేయాలి. అంతేకాకుండా ప్రతి రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆయా సర్వేనెంబర్లు ఆస్తుల వివరాలను కూడా తెలియచేసినట్లయితే, మరింత మంది మోసపోకుండా జాగ్రత్త పడడానికి అవకాశం ఉంటుంది. ఇలా కొన్ని సంవత్సరాల క్రితం అమ్ముకున్నటువంటి బిల్డర్లు, భూయజమానుల నుంచి కూడా ఎంతో కొంత నష్టపరిహారాన్ని బాధితులకు అందించే విధంగా కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతేకాకుండా ఎఫ్టిఎల్, బఫర్‌జోన్లలో లీజుకు తీసుకొని లక్ష రూపాయల పెట్టుబడిపెట్టి నిర్మాణం చేసుకున్న వారికి కూడా కనీస సమయాన్నిఇచ్చి, లీజు రుసుము ఆయా కిరాయిదారులకు వచ్చే విధంగాను, నష్టపోయిన ఆస్తికి కొంత పరిహారాన్ని సైతం వారికి అందించినట్లయితే అమాయకులపైన భారం కాస్త తగ్గుతుంది. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లో అన్ని రకాల అనుమతులు తీసుకొని గృహాలు నిర్మించుకున్న కుటుంబాలు లక్షల రూపాయలు రిజిస్ట్రేషన్‌ల రూపంలో ప్రభుత్వానికి కట్టడం జరిగింది. ఈ రోజు అవినీతికి పాల్పడి అడ్డదారుల్లో అనుమతులు ఇచ్చిన అధికారులు నష్టపోతుంది లేదు, అదే విధంగా బిల్డర్లు కట్టి అధిక లాభాలు పొందివారు నష్టపోవడం లేదు. రిజిస్ట్రేషన్‌ల రూపంలో ఆదాయాన్ని పొందిన ప్రభుత్వం నష్టపోవడం లేదు. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు పోటీపడి మరీ లోన్లు ఇచ్చి, నేడు చెరువుల పరిరక్షణ పేరుతో ఆ నష్టంమొత్తం సామాన్య ప్రజలకు అంటగట్టారు. ఇన్ని వ్యవస్థలు నిమ్మకు నీరెత్తినట్టు సంవత్సరాలుగా కళ్లుమూసుకొని, నేడు నష్టాన్ని మాత్రం కేవలం సామాన్య సగటు కుటుంబాలు మాత్రమే భరించాలనడం ఎంతవరకు న్యాయం? కొంతమంది నిరాశ్రయులకు డబుల్ బెడ్ రూమ్‌లకు ప్రాధాన్యత ఇస్తామని చెపుతున్నప్పటికీ అది ఏనాటికీ వస్తుంది. ఆ గృహాలకు ఎవరు ఎవరు అర్హులు? ఆ అర్హులను ఏ ప్రాతిపదికన గుర్తించి వారికి కేటాయిస్తారు అనే విషయంలో స్పష్టత లేక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నేటికీ ఒక నిర్దిష్టమైన ఆలోచన కానీ, ప్రణాళిక కానీ లేకపోవడం, పేదవాడి గుండెను మరింత ఇబ్బంది పెడుతుంది. ఇప్పటికే నిర్మాణాలు పూర్తయి వాటిలో కొన్ని రోజులుగా నివాసం ఉంటున్నట్లయితే వాటిని కూల్చివేయం అనే ప్రకటన చేయడం జరిగింది. దీనితో ఇప్పటికే నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేసి, ఆ ఇంట్లోకి ప్రవేశిస్తున్నవారు కొంత మంది అయితే, మరికొంత మందిగృహనిర్మాణం పూర్తికాకపోయినా వాటిల్లో వెళ్లి నివాసం కొనసాగిస్తున్నారు. కాబట్టి ఇప్పటికే నిర్మాణం పూర్తయి నివాసం ఉంటున్న కుటుంబాలు ఎంత కాలంనుంచి వాటిలో నివసిస్తే ఈ పరిధిలోకి వస్తారో ఇలాంటి అంశాలపైన కూడా స్పష్టత తీసుకురావాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటివారికి రేపటి భవిష్యత్తులో ఈ నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించమని పూర్తిస్థాయిలో స్పష్టమైన హామీని హైడ్రా ఇవ్వగలుగుతుందా? అంతేకాదు ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన గృహాలను కూల్చివేయకపోతే నాళాలు, చెరువులు బఫర్ జోన్లను ఏ విధంగా కాపాడుతారో కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. సమస్య ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ రకరకాల ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికే నిర్మాణాలు కూల్చివేసిన కుటుంబాలు రోడ్డున పడితే కొన్ని సంవత్సరాల క్రితమే అన్ని అనుమతులతో గృహాలు నిర్మించుకొని ప్రభుత్వానికి అన్ని రకాల పన్నులను నేటికీ సక్రమంగా చెల్లిస్తున్న కుటుంబాలు ఏ రోజున తమ ఇళ్లపై బుల్డోజర్స్ వస్తాయోతెలియని మానసిక ఆందోళనతో కంటి మీద కునుకులేకుండా గడుపుతున్న మరికొన్ని కుటుంబాలు. ఇలా ఇబ్బందులు అన్ని కుటుంబాలకి మాట భరోసానే కాకుండా కూల్చివేత సమయం నాటికే, చేతికి ప్రత్యామ్నాయాన్ని అందించినట్లయితే వారిలో కొంతలో కొంతనైనా ఊరట లభిస్తుంది. నగరాలలో అభివృద్ధి కేంద్రీకృతమై జనవాస కేంద్రాలు అత్యధికంగా ఉన్నచోట చెరువులను, నాళాలను ఏవిధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వాటి వైశల్యాలను తగ్గించి, ప్రత్యామ్నాయంగా పట్టణాలకుశివారు ప్రాంతాలలో అవసరమైనటువంటి చెరువులు కుంటలను అభివృద్ధి చేసే ప్రణాళికలను కూడా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ఎన్నో సంవత్సరాలు కొంత మంది కొన్ని తరాలు కూడబెట్టిన సంపాదనతో ఏర్పరుచుకున్న ఆ చిన్న గృహాన్ని నేడుకూల్చివేస్తుంటే గుండెలు పగిలేలా రోధిస్తున్న కుటుంబాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఆల్రెడీ నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయనప్పుడు కేవలం నిర్మాణంలో ఉన్న వాటిని లేదా ఖాళీ స్థలాల్లో కొత్త అనుమతులు ఇవ్వకపోవడం ద్వారా చెరువులను ఎలా కాపాడగలుగుతున్నాం అనే విషయంపైన స్పష్టత రావాల్సి ఉంది. అంటే ప్రభుత్వం ఎఫ్టిఎల్ బఫర్ జోన్‌లో ఉన్న ఖాళీస్థలాలు, నిర్మాణంలో ఉన్న బిల్డింగులను కూల్చివేసి ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అవసరాలకు ఆ ఖాళీస్థలాన్ని వాడుకుంటుందా లేకుంటే ఏ విధంగా అది చెరువుల పరిరక్షణకు ఉపయోగపడుతుందో కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉంది. కాబట్టి హైడ్రా వేగంగా అక్రమ నిర్మాణం కూల్చివేసి చక్కదిద్దాల్సినంత అత్యవసర పరిస్థితులు నేడు లేవు. కాబట్టి ఆ ఇంటి యజమానులకు కనీస సమయాన్ని ఇస్తూ వారికి తగినట్టుగా నష్టపరిహారాన్ని అందిస్తూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లయితే ఈ కుటుంబాలకు న్యాయం జరుగుతుంది. అదే విధంగా ఈ రాష్ట్రాన్ని కూడా వరద ముప్పు ప్రాంతాల నుంచి కాపాడుతూ భూగర్భజలాలను పెంచి, రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధికి పెద్దపీట వేసిన వారు అవుతారు. కాబట్టి ప్రభుత్వం దీనిపైన మరింత లోతైన అధ్యయనాన్ని వీలైనంత త్వరగా చేసి ఈ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లవలసిన అవసరం ఉన్నది. ●



# దేశాభివృద్ధిలో పోషకాహారం పాత్ర కీలకం

డి.జె.మోహన రావు

ఆరోగ్యవంతులు కలిగిన దేశంలో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఆరోగ్యంలో పోషకాహారం కీలకపాత్ర వహిస్తుంది. పౌష్టికాహార లోపం భారంతో మనదేశం గణనీయమైన సవాలును ఎదుర్కొంటోంది. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల సంక్లిష్ట మిశ్రమంతో ముడిపడి ఉంది. పోషకాహార లోపం అనేది ఐదేళ్ల కంటే తక్కువైన పిల్లల్లోను, గర్భిణీ స్త్రీలలోనూ, యుక్త వయసు వారిలో ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ఒక సంవత్సరం వ్యవధిలో రోజువారీ కనీస ఆహార శక్తి అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని పొందలేకపోవడాన్ని పౌష్టికాహార లోపం అని అంతర్జాతీయ సంస్థలు నిర్వచించాయి. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి తాజా నివేదిక 2024 ప్రకారం దేశ జనాభాలో 55.6శాతం (79 కోట్లు) ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేదు. ఐదేళ్ల వయస్సుకంటే తక్కువ ఉన్న పిల్లల్లో వేస్టింగ్ 18.7శాతం, స్టంటింగ్ 31.7 శాతం, తక్కువ బరువు 27.4 శాతం పిల్లలున్నారని తెలిపింది. 15 నుండి 49 మధ్య వయస్సు మహిళలలో పోషకాహార లోపం 18.7శాతం ఉంది. దేశ జనాభాలోసరైన ఆహారం లభ్యంకాక, 16.6శాతం పోషకాహార లోపంతో ఉన్నారని, కనీసం 38 శాతం అనారోగ్యకరమైన ఆహారాన్ని తింటున్నారని గ్లోబల్ ఫుడ్‌పాలసీ రిపోర్టు2024 తెలిపింది. గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ 2023లో మనదేశం 111వ స్థానంలో నిలిచింది. పోషకాహార లోపం ఉన్న పిల్లలు తరుచుగా వ్యాధులకు గురవ్వడమేకాక మరణించే అవకాశాలు ఎక్కువ. యుక్త వయస్సులో పోషకాహారలోపం వల్ల ఉత్పాదకత తగ్గి దేశ జిడిపి తగ్గుతుంది. రక్తహీనత తల్లులు అనారోగ్య శిశువులకు జన్మనిచ్చి పోషకాహార లోపాల చక్రాన్ని శాశ్వతం చేస్తారు. పోషకాహార లోపం తరచుగా ఆర్థికంగా అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది సామాజిక అసమానతలను పెంచుతుంది. కారణాలలో అత్యంత ప్రధానమైనది పేదరికం. వీరిలో కొనుగోలుశక్తి తక్కువగా ఉండటం వల్ల సంతులిత ఆహారాన్ని తీసుకోలేకపోతున్నారు. ఒకరి సంపాదనపైనే ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తారు. గర్భంతో ఉన్నవారికి ఎక్కువ మోతాదులో పోషకాలు అవసరం. కాని వారికి సరైనఅవగాహన లేక పోషకాహారలోపానికి గురవుతున్నారు. కొన్ని కుటుంబాలలో బాలురులతో పోల్చితే బాలికలకు తక్కువ ఆహారాన్ని అందచేయడం ఈ లోపానికి ఒక కారణం. అనాథ పిల్లలు, వృద్ధులు ఎక్కువ శాతంలో పోషకాహారలోపానికి గురవుతారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడినవారు, మురికివాడ నివాసితులు, సంచార జాతులు తదితర వారికి తగినంత ఆర్థిక పరిపుష్టి లేక సమతుల్య ఆహారాన్ని పొందలేకపోతున్నారు. జాతీయ ఆరోగ్య విధానం 2025నాటికి ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని జిడిపిలో ప్రస్తుతమున్న 1.2 శాతం నుండి 2.5 శాతానికి పెంచాలని చేసిన సిఫార్సును అమలు చేయాలి. పోషకాహారం, ఆహార భద్రత, పేదరికం ఒకదానితో మరొకటి విడదీయరాని సంబంధం కలిగిఉంటాయి. పేదరికాన్ని రూపుమాపడానికి కృషి చేయాలి. అందరికీ ఆహార భద్రతను కలిగించాలి. గిరిజనులకు, ఆర్థికంగా అట్టడుగు వర్గాలకు, పోషకాలు కలిగిన ధాన్యాలను, పదార్థాలతోపాటు పండ్లను పౌరసరఫరాల దుకాణాల ద్వారా సబ్సిడీతో అందివ్వాలి. ●

# ప్రజావాక్కు



## జగన్ వ్యాఖ్యలు సబబుకాదు!

**తిరుపతి** లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడిన వైనం ల్యాబ్ పరీక్షలద్వారా ధృవపడింది. దానిపైప్రభుత్వం విచారణకు ఆదేశించడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో పులివెందుల శాసన సభ్యులు వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయం కోసం ముఖ్యమంత్రి దేవుడినివాడుకుంటున్నారనిఆరోపణ చేయడంసరికాదు. వాస్తవానికి గతంలో వైకాపానే తిరుమలలో దేవుని పింక్ డైమండ్ చంద్రబాబు దొంగిలించడానికి ఓ నిరాధార ఆరోపణలు చేశారు. అయిదేళ్ల అధికారంలో ఉండి ఆ ఆరోపణ నిజం నిగ్గు తేల్చలేకపోయారు. మరి దేవుని రాజకీయం కోసం వాడుకుంది జగన్‌మోహన్ రెడ్డే కదా!తన బాబాయ్ వివేకానందరెడ్డి హత్యపై చంద్రబాబుపై నిరాధార ఆరోపణలు చేశారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలు, వ్యర్థప్రేలాపనలతో ప్రజల్లో మరింత చులకన కావడం తప్ప జగన్ మోహన్ రెడ్డి సాధించేది శూన్యం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## రైల్వే మార్గాలను విస్తరించాలి

**రైలుమార్గాలు** మరింత ఎక్కువగా విస్తరించవలసిన అవసరం, అవశ్యకతను కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ గుర్తించాలి. చాలా మార్గాల గుండా రైలులైన్ వేయాలని సర్వేలు చేసినప్పటికి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కావడం లేదు. సామాన్యుడికి రైలుప్రయాణం ఒక కలగానే ఉండిపోతుంది. కొన్ని మార్గాల గుండా రైల్వేలైన్ వస్తుందని సంవత్సరాల నుంచి వింటున్నా, వాటి పనులలో మాత్రం ఎలాంటి పురోగతి లేకపోవడంబాధాకరం. ఇప్పటికైనారైల్వేమంత్రిత్వ శాఖ, తమ శాఖ పరిధిలో ఉన్న డిమాండ్‌లను సమీక్షించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రణాళికలు రూపొందించాలి

**విపత్కర** పరిస్థితులు దాపురించడానికి, పర్యావరణ కాలుష్యంలో కలుగుతున్న పెనుమార్పులే ప్రధాన కారణం. పట్టణాలు, నగరాలు అతివేగంగా విస్తరిస్తున్నాయి. చెట్లను ఇష్టారాజ్యంగా నరికివేస్తున్నారు. పర్యావరణానికి నష్టం కలుగుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించి, అమలు చేసినప్పుడే భావితరాలకు సహజ వనరులు అందించే అవకాశంఉంది. ఈ దిశగా ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ప్రణాళికలు రూపొందించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఇండియా గోల్డెన్ హిస్టరీ

**చదరంగానికి** పుట్టినిల్లు భారత్. విశ్వనాథన్ ఆనంద్, కోనేరు హంపి వంటి ఛాంపియన్లు దేశానికి ఎన్నో టైటిల్స్ అందించారు. కానీ చెస్ ఒలింపియాడ్‌లో పసిడి కాంతులు మనదేశ ఖాతాలో ఇప్పటివరకు లేవు. కానీ ఆ ముచ్చట ఇప్పుడు తీరింది. బుడాపెస్ట్ వేదికగా జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషులు, మహిళలు జట్లు స్వర్ణాలు గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించాయి. 190 దేశాలు పోటీపడ్డ చెస్ ఒలంపియాడ్‌లో మన క్రీడాకారులు అపజయమే లేకుండా టైటిల్ గెలవడం విశేషం. ఈ విజయంలో తెలుగు క్రీడాకారులు పెంటేల హరికృష్ణ, ద్రోణవల్లి హారిక, అర్జున్ ఇరిగేసి కీలక పాత్ర పోషించడం మనకు మరింత గర్వకారణం. ఈ విజయం చెస్ క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## గ్రంథాలయాలకు సొంత భవనాలు!

**నేడు** రాష్ట్రంలోని అనేక శాఖా గ్రంథాలయాలకు సొంత భవనాలు లేవు. ఇరుకైన అద్దె రూముల్లో సరైన వసతులు లేకుండానే ప్రభుత్వ గ్రంథాలయాలను కొనసాగిస్తున్నారు. ఆ భవనాలు మరీ చిన్నవిగా ఉండటంతోపాటు శిధిలావస్థకు చేరుకోవడంతో పాఠశాలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. దిన, వార, మాస పత్రికలు ఎన్నివస్తున్నాయి. ఎన్ని రావడంలేదు. ఎవరికీ తెలియదు. శాఖా గ్రంథాలయాల నిర్వహణ అగమ్యగోచరంగా ఉంది. శిథిలమవుతున్న పాత పుస్తకాల స్థానంలో కొత్తవి రావటం లేదు. ఇలాంటి దుస్థితులను తొలగించడానికి గ్రంథాలయ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఇకనైనా గ్రంథాలయాలకు సొంత భవనాలు నిర్మించి, కొత్త ఫర్నీచర్ కొనుగోలు చేసి ఇవ్వాలి. బ్రాంచ్ లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి. పాఠశాలకు అన్ని తెలుగు దినపత్రికలు చదివే భాగ్యం కల్పించాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

## పేదలకు వరం

**తెలంగాణ** ప్రభుత్వం ప్రజలకు నూతనంగా డిజిటల్ కార్డును అందిస్తుంది. ఇది ఎంతో గొప్ప నిర్ణయం. ముఖ్యంగా పేద బడుగు బలహీనవర్గాలకు ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల ఎంతో మంది ప్రజలు లబ్ధిపొందుతారు. అంతేకాదు వారి ఆరోగ్య సంరక్షణకు, అన్ని విధాల ప్రభుత్వ పథకాలకు కూడా ఈ డిజిటల్ కార్డు ఉపకరించడం హర్షణీయం. అయితే దీన్ని అర్హులకే అందేలాచూడాలి. వీటి జారీ పారదర్శకంగా ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

# వడ్డీసహా లెక్క జమ చేయక తప్పదు!



రావులపాటి సీతారాంరావు

తిరుమల లడ్డూ ప్రసాదం వార్త కావటం దేశ ప్రజల దురదృష్టం. నిజానికి ఏ ఒక్క ప్రాంతమూ, ప్రజలూ వేంకటేశ్వర స్వామిని మా దేవుడని 'క్లయిమ్ చేసుకోలేరు! ఆ దేవుడు అందరివాడు. కలియుగ దైవంగా, ప్రతి రోజూ మనకు దర్శనమిచ్చే ప్రత్యక్ష దేవుడిగా కొలవబడే దేవుడిని సొంతం చేసుకోడానికి ఎవరు ప్రయత్నించినా అది అవధులు మించి ప్రవర్తించటమే! చిన్నతనంలో పెద్దగా అవగాహన లేని వయసులో తిరుమల స్వామి దర్శనానికి కుటుంబం అంతా వెళ్లినప్పుడు ఒక అనూహ్య సంఘటన జరిగింది. ఆ కుటుంబంలోని చిన్న పిల్లకు ఏదో ఆపద సంభవించినప్పుడు తల్లి తలనీలాలు (ఆ పిల్లవి) ఇస్తానని మొక్కుకున్నదట! ఆ ప్రస్తావన దేవుడి దర్శనానికి వెళ్తున్నప్పుడు తల్లి తీసుకొని వచ్చింది. దేవుని దర్శనానికి ముందు తల నీలాలు సమర్పించుకొని దర్శనానికి వెళ్దామని భర్తను కోరగానే, ఆయన గయ్యిమని అరిచాడు. 'ఆడపిల్ల జుట్టును ఎవరైనా సమర్పిస్తానని మొక్కుకుంటారా? నేను ఒప్పుకోను! నాకు చెప్పలేదుకూడా. దేవుని దర్శనం చేసుకొని వద్దాం పదండి! తల నీలాలు ఇవ్వడానికి నేను ఒప్పుకోను అని మొండికేయటం, తల్లితో పాటు ఆ కుటుంబంలోని అందరూ ఖిన్నులయ్యారు. అందరూ అదే విషయాన్ని గొడవ గొడవగా చర్చించుకుంటున్నప్పుడు ఏదో తింటూ కూర్చున్న ఆ పిల్ల గబుక్కున స్పృహ తప్పిపడిపోవడంతో కుటుంబంలోని అందరూ ఘొల్లుమన్నారు. తండ్రి బిక్కమొహం వేశాడు. తల్లి 'నాయనా స్వామీ మా తప్పును, అపచారాన్ని మన్నించు! ఈ క్షణమే వచ్చి అమ్మాయి తలనీలాలు సమర్పించుకుంటాం. ఈసారికి మమ్మల్ని క్షమించు అని నానా విధాలా ప్రార్థించడం మొదలు పెట్టింది. ఏడుపు ఆపకుండా! తండ్రి కూడా చెంపలు వాయించుకుంటూ ఏదో తనలో తానే గొణుక్కుంటున్న తరుణంలో ఆ పిల్ల నిద్ర నుంచి లేచినట్లుగా లేచి కూర్చొని ఏమైంది నాకు? అని అడిగింది. అంతే ఆ అమ్మాయిని తీసుకొని కుటుంబం అంతా దేవుని క్షౌరశాలకు క్యూకట్టారు. తిరుపతిలో పోలీసు ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రధానమంత్రి ఇందిరాగాంధీ బందోబస్తులో ఉన్న తరుణంలో ఆ ఆఫీసరుకు ఒక చిలిపి ఆలోచన వచ్చింది. 'ప్రధాన మంత్రి దర్శనానికి తిరుమల రావటం వల్ల బందోబస్తులో ఉండటం చేత స్వామి దర్శనాలు ఇన్నిసార్లు జరుగుతున్నాయి! అదే సామాన్యుడిగా ఉంటే ఇలాంటి దర్శనం నాకు ప్రాప్తిస్తుందా? అని మనసులో అనుకుంటున్న మరుక్షణమే ఆలయ పేష్కార్ పేరు పెట్టి ఆ అధికారాని పిలిచి 'రండి! వి.ఐ.పిలుఅందరూ హుండీ దగ్గరకు, ప్రదక్షణకు వెళ్లారుగా మీరు లోనికి వస్తే హారతితో స్వామి దర్శనం చేయిస్తాను, రండి, వారంతా వచ్చే లోపు మీకు ప్రత్యేక దర్శనం స్వామి ప్రసాదిస్తారు' అని అన్నారు. మనసులోని ఆలోచనను చదివినట్లుగా అనటంతో ఆ పోలీసు అధికారికి సంతోషంతో మూర్చవచ్చినంత పని అయింది. తన ఒక్కడికి ప్రత్యేకంగా ఆ అద్భుత దర్శనం



ప్రసాదించినందుకు సంతోషంతో పొంగిపోయినా, తన కోరికలో ఔచిత్యం వుందా లేదా పర్యవసానం ఏవిధంగా పరిణమిస్తుందో అని మనసులో సంతోషంతోపాటు ఆలోచనలతో మధనపడ్డారు. దర్శనం అయిన తర్వాత! బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా ముగుస్తున్నాయి. ఆరోజు చక్రస్నానంతో ఉత్సవాలు ముగిసినట్లే! సంతోషంతో తిరుమల దేవాలయం ఇ.వో, ఆ పోలీసు అధికారి 'మొత్తానికి అనుకున్నట్లుగానే ఆ స్వామి అన్నీ సవ్యంగా జరిపించుకున్నారు. మనం నిమిత్త మాత్రులం! ఎంతమంది దర్శనాలు చేసుకున్నారు! ఈసారి రికార్డు బ్రేక్, దైవదర్శనాల సంఖ్య చూస్తే! అని సంబరపడుతున్న తరుణంలో ఎవరో వచ్చి చెరొక కప్పు టీ ఇచ్చారు. మాటల్లో పడి ఆలోచించకుండా ఇద్దరూ ఈ టీని సేవించిన తర్వాత ఇ.వోకు చటుక్కున చేసిన తప్పు తెలిసింది. మనిద్దరం మాటల్లో పడి పొరపాటుచేశాం. ఎవడో అతనికి ఆలయ సాంప్రదాయాలు తెలిసి ఉండకపోవచ్చు. ప్రసాదాలు తప్ప ఆలయ ప్రాంగణంలో ఏమీ తీసుకోకూడదు. అతనిచ్చిన టీ మాటల్లో పడి మనం త్రాగేశాం. పర్యవసానం ఎలా ఉంటుందో? స్వామి క్షమిస్తే అంతే చాలు అని అనుకుంటూ వెళ్లిన గంటలోనే పర్యవసానం అనుభవంలోకి వచ్చింది. బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బంది అంతా తిరుగు ప్రయాణంలో ఉన్నారు. ఒక పోలీసు తన కుటుంబంతో క్యూ రూల్‌ను పాటించకుండా దర్శనానికి వెళ్లడానికి ప్రయత్నించడంతో ఆలయ సిబ్బంది అభ్యంతరం తెల్పారు. అంతే శ్రుతిమించి రాగానపడ్డ గొడవ అంతటితో ఆగలేదు. చినికి చినికి గాలివానగా మారినట్లు, అనేక జిల్లాల నుంచి బందోబస్తు డ్యూటీలకు వచ్చిన పోలీసులుతిరుగు ప్రయాణానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఈ గొడవ సంగతి తెలిసిఅందరూ సమూహంగా ఆలయానికి రావడం, సిబ్బంది ఎదుర్కోవటం, ఎవరూ కంట్రోల్ చేయలేని పరిస్థితి ఏర్పడటం అన్నీ క్షణాల మీద జరిగిపోయాయి. తక్షణం అక్కడకు చేరుకున్న ఆలయ ఇ.వోకూ, పోలీసు అధికారికి ఇరుపక్షాలకూ వారి ఆవేశ కావేషాలను కంట్రోల్ చేయడం కష్టమైపోయి ఆలయ ముఖద్వారపు తలుపులు మూయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ఆలయంలో ఇ.వో ఆలయ సిబ్బందిని అదుపులోకి తేవడానికి ఆలయం బయట పోలీసు అధికారి పోలీసులను కంట్రోల్ చేయడానికి నానాశ్రమ పడాల్సివచ్చింది. మాట వినని పోలీసులను గత్యంతరం లేక ఆ అధికారి 'క్రమశిక్షణ పాటించని పోలీసులకు నేను అధికారిగా ఉండలేను' అని తల మీదున్న పోలీసు టోపీని నడుముకున్న బెల్టునుతీసేసి విసిరికొట్టి 'ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నాను' అని గట్టిగా అరవటంతో పోలీసుల ఉద్రేకం ఆవేశం చప్పున చల్లారింది. ఏమయితేనేం ఇద్దరు అధికారులు తమ సిబ్బందులను నియంత్రించడంతో జరిగినతప్పులకు సంప్రోక్షణ ఆలయ అధికారులు భక్తి శ్రద్ధలతో చేయడంతో జ్యుడిషియల్ విచారణ రూపంలో తప్పు చేసిన వారిపై చర్యలు తలపెట్టడంతో ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయాలు పాటించాలనే పాఠాన్ని అనుభవ రూపంలో స్వామి ప్రత్యక్షంగా తెలియచేయడంతో, అంత అలజడీ టీకప్పుతో మొదలైన తుపాను సమిసిపోయింది. తిరుపతి వేంకటేశ్వరస్వామి ఎప్పుడు ఎవరిని ఏ రూపంలో ఏవిధంగా ఆదరిస్తాడో, శిక్షిస్తాడో, క్షమిస్తాడో అనుభవించిన భక్తులకే తెలుస్తుంది. వేంకటేశ్వరస్వామి లీలలు అనంతం. తెలుసుకోవడానికి జీవిత కాలం సరిపోదు. ఎవరికి ఏది ఏవిధంగా ప్రాప్తించాల్నోఅదే జరిగితీరుతుంది. తిరుమల లడ్డూ మనుషులు అపవిత్రం చేయాలనుకున్నా చేయలేరు. స్వామికి అపవిత్రత అంటదు. కానీ మానవ మాత్రుల సహజ న్యాయసూత్రాలూ, సాంప్రదాయాలూ ఆచరించటంలో ఏమరుపాటు వహిస్తే తానువడ్డీ కాసులు చెల్లించినట్లే. పాపప్రక్షాళనకు మూల్యం అణాపైసలతో సహా ఎవరైనా చెల్లించకతప్పదు. స్వామివారు కూడా కుబేరుడికి వడ్డీతోసహా లెక్కకట్టి జమ చేస్తున్నారుగా! ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

25-9Pg5exHMNWJQEC.qxd OK:25-9Pg5exHMNWJQEC.qxd 1/1/02 7:51 AM Page 1



# 'ముడా' స్కాంలో సిద్దరామయ్యకు షాక్

## కర్ణాటక సిఎంపై విచారణకు ఆమోదం తెలిపిన హైకోర్టు

## గవర్నర్ ఉత్తర్వు మేరకు సిఎంను ప్రాసిక్యూట్ చేయాలని ఆదేశం



**బెంగళూరు, సెప్టెంబరు 24:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఎ) కేసులో హైకోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు ఉపశమనం కల్పించలేదు. సిఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపి, పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరంఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నెల 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తననిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంయుడిఎ) కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాల్ చేశారు.

**గవర్నర్ విచారణ:** మంగళవారం ముడా కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్టప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం.నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టిజె అబ్రహం కూడా తమ వాదనలు వినిపించారు.

**ఆగస్టు 19న తాత్కాలిక ఉపశమనం:** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె.సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి 'చర్చల' తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల 'రాజ్‌భవన్ చలో' నిరసన**

కానీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 'చల్ రాజ్‌భవన్' నిరసన చేపట్టారు. గవర్నర్ వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతోపాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలినీ రజనీష్‌ను కోరారు. ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సిఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సిఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31నవాయిదా వేసింది. ఆగస్టు 19నాటి మధ్యం తర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సిఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యా దుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

# శ్రీలంక కొత్త ప్రధానిగా హారిణి అమరసూర్య ప్రమాణం



**కొలంబో, సెప్టెంబరు 24:** శ్రీలంక నూతన ప్రధానిగా హారిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994-2000) తర్వాత ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హారిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి)కి చెందిన హారిణి (54)తో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరిని కేబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన కేబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హారిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను అప్పగించారు. అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి సోమవారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్సిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హారిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పిపికి చెందిన ఎంపిలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలనం విజయంతో శ్రీలంక నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండురోజుల్లో రద్దు చేస్తామని దిసనాయకే సోమవారం చెప్పడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంట్ ఎన్నికలు నవంబరులో జరిగే అవకాశం ఉంది.

# ఇండియా-చైనా మధ్య మేం నలిగిపోదల్చుకోలేదు

## శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకే



**కొలంబో, సెప్టెంబరు 24:** భారత్-చైనాల మధ్య తాము నలిగిపోదల్చుకోలేదని శ్రీలంక నూతన అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వెల్లడించారు. అసలు ఏ రెండు దేశాల మధ్య తాము ఒత్తిడికి గురికావాలని కోరుకోవడం లేదని తేల్చి చెప్పారు. ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన విదేశాంగ విధానంపై తన వైఖరిని స్పష్టం చేశారు. భౌగోళిక రాజకీయ శత్రుత్వాల మధ్య చిక్కుకొనే పరిస్థితులకు కొలంబో వీలైనంత దూరంగా ఉంటుందని తేల్చి చెప్పారు. తాము ఓ వర్గం పక్షం వహించమన్నారు. భారత్-చైనాతో సంబంధాలను ఎన్‌పిపి ప్రభుత్వం సమతుల్యం చేసుకొంటూ వెళ్లాలని నిర్ణయించింది. 'భౌగోళిక రాజకీయ యుద్ధంలో మేము పోటీదాలం కాదు. భవిష్యత్తులో వాటిల్లో భాగస్వామి కాబోము. వీటిల్లో శాండ్‌విచ్ వలే నలిగిపోవాలనుకోవడం లేదు. ముఖ్యంగా భారత్-చైనా మధ్య ఇబ్బంది పడాలనుకోవడం లేదు. ఇరు దేశాలు మాకు విలువైన మిత్రులే. ఎన్‌పిపి ప్రభుత్వ హయాంలో మా స్నేహం మరింత బలపడుతుందని భావిస్తున్నాను. అదే సమయంలో ఐరోపా, పశ్చిమాసియా, ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నాం' అని తన విదేశాంగ విధానంపై దిసనాయకే కీలక విషయాలు వెల్లడించారు.

ప్రాంతీయ ఉద్రిక్తలు పెరుగుతున్న వేళ శ్రీలంక సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి తటస్థ వైఖరి చాలా కీలకమని దిసనాయకే అభిప్రాయపడ్డారు. ప్రపంచ శక్తుల ఆధిపత్య పోరుకు శ్రీలంక దూరమన్నారు. అదే సమయంలో ఉభయ పక్షాలకు ప్రయోజకరంగా ఉండేలా దౌత్య, భాగస్వామ్యాలను కుదుర్చుకోవడంపై తాము దృష్టి పెడతామని పేర్కొన్నారు.

ఇటీవల ఎన్నికల్లో విజయం సాధించిన దిసనాయకే సోమవారం బాధ్యతలు చేపట్టారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జయంత జయసూరియా దేశ 9వ అధ్యక్షుడిగా ప్రమాణం చేయించారు. అధ్యక్ష సచివాలయం ఇందుకు వేదికైంది. అనంతరం దిసనాయకే జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజాతీర్పును గౌరవిస్తూ అధికార మార్పిడి శాంతియుతంగా సాగేందుకు సహకరించిన తాజా మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సింగ్ విద్యార్థిని కిడ్నాప్, గ్యాంగ్ రేప్

**దిండిగల్, సెప్టెంబరు24 ప్రభాతవార్త:** తమిళనాడులో ఓ నర్సింగ్ విద్యార్థినిని దుండగులు ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెలుగులోకి వచ్చింది. దిండిగల్ జిల్లా థేనిలో ఈ దారుణం జరిగింది. కళాశాల నుంచి ఆ యువతిని ఎత్తుకెళ్లిన దుండగులు మరొక ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేశారు. ఆమెను అపస్మారక స్థితిలో ఉండగా దిండిగల్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు కనుగొన్నారు. అనంతరం బాధితురాలిని దిండిగల్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు దిండిగల్ ఎస్పి తెలిపారు.

# యుఎస్‌కు బాగా దగ్గరైన భారత్ పిఎం

## అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు



**న్యూయార్క్, సెప్టెంబరు 24:** భారత ప్రధాని అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ చరిత్రలో అమెరికాకు బాగా దగ్గరైన ప్రధాని మోడీ అని, యుస్ చరిత్రలో భారత్‌కు బాగా దగ్గరైన అధ్యక్షుడు బైడెన్ అని ఆయన కొనియాడారు. ఇరు దేశాల ప్రజలకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వీరిరువురి మధ్య చాలా స్నేహపూరిత సంబంధాలున్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యానికి, సంబంధాలకు వీరి మధ్య ఉన్న స్నేహమే కారణమని పొగిడారు. భారత్ అమెరికా మధ్య పెరుగుతున్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల్లో వ్యూహాత్మక, ఆర్థిక, సాయుధ, సాంస్కృతిక సహకారంలో వృద్ధికి సహకరిస్తాయని గార్సెట్టి అన్నారు. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్య దేశాలుగా ఉన్న క్వాడ్ శిఖరాగ్ర సదస్సును ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సహకారానికి శక్తివంతమైన వేదికగా పేర్కొన్నారు. 'క్వాడ్ సదస్సు సభ్యదేశాల మధ్య ఒక విజన్, అభివృద్ధి, సహకారం, సమస్యల పరిష్కారం గురించి చర్చించే వేదిక. ఇండో-పసిఫిక్ సమస్యలకు పరిష్కారాలను రూపొందించడానికి మేము చురుగ్గా పని చేస్తున్నాం' అని గార్సెట్టి పేర్కొన్నారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నివాసంలో క్వాడ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య ఆందోళనలు, వ్యూహాలు, కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సదస్సు సందర్భంగా 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరుతో సభ్య దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. నాలుగు దేశాల కూటమి బలం ముందుకంటే పెరిగిందని క్వాడ్ పేర్కొంది.



# పుణె విమానాశ్రయం పేరు మార్పు!

**ముంబయి, సెప్టెంబరు 24:** పుణె విమానాశ్రయం పేరును జగద్గురు సంత్ తుకారాం మహరాజ్ పుణె అంతర్జాతీయ విమానాశ్రయంగా మారుస్తూ చేసిన ప్రతిపాదనలకు మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్‌నాథ్ షిండే తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. ఒబిసి జాబితాలో మూడు కుంబి ఉపకులాలను చేర్చాలనే మరో కీలక నిర్ణయాన్ని కూడా మంత్రివర్గం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. రూ.1,484 కోట్లతో శిరుర్ నుంచి ఛత్రపతి శంభాజినగర్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను పరిరక్షించే జిఎస్టీ యాక్ట్‌కు సవరణలు చేయడం, సకల సదుపాయాలతో స్పోర్ట్ ఫెసిలిటీ ఏర్పాటుకు క్రికెటర్ అజింక్య రహానేకు బాంద్రాలో స్థలం కేటాయించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించినట్లు ఏక్‌నాథ్ షిండే చెప్పారు.

# వేతనంతో కూడిన నెలసరి సెలవు కావాలి

## ఐక్యరాజ్యసమితి వేదికపై గళమెత్తిన భారత మహిళ



**న్యూయార్క్, సెప్టెంబరు 24:** నెలసరి రోజుల్లో మహిళలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలంటూ ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఒడిశాకు చెందిన సామాజిక ఉద్యమకారిణి రంజితా ప్రియదర్శిని గళం విప్పారు. అప్పుడే మహిళలు జీతంలో కోత పడుతుందని ఆలోచించకుండా సెలవు తీసుకోగలుగుతారని వెల్లడించారు. అమెరికాలో న్యూయార్క్ నగరంలో 79వ సర్వసభ్య ప్రతినిధి సభలో సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నెలసరి విషయంలో సమాజంలో ఉన్న అపోహలను తొలగించేందుకు ఆమె కృషి చేస్తున్నారు. రెండోసారి ఐక్యరాజ్యసమితి సదస్సుకు హాజరైనందుకు గర్వంగా ఉంది. నెలసరి రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆ రోజుల్లో ఒకటి నుంచి రెండు రోజులు సెలవులు ఇవ్వాలి. జీతం ఇవ్వకపోతే ఏ మహిళ కూడా ఆ సెలవు తీసుకోదు. కెన్యాలో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో తొలిసారి ఈ విషయం గురించి ప్రస్తావించాను అని ప్రియదర్శిని తెలిపారు. కెన్యా సదస్సు అనంతరం ఒడిశా ప్రభుత్వం ఈ దిశగా నిర్ణయం తీసుకుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి పెయిడ్ పీరియడ్ లీవ్ ఇన్షియేటివ్‌ను అమలు చేసింది. అలాగే కర్ణాటక ప్రభుత్వం ఏడాదికి ఆ తరహాలో ఆరు సెలవులు ప్రకటించింది. కర్ణాటక ప్రభుత్వం చర్యను అభినందించిన ఆమె ఆ సెలవుల సంఖ్యను 12కు పెంచాలని తన పోరాటం వెనుక వ్యక్తిగతంగా ఎదుర్కొన్న అనుభవాలు కారణమని ఆమె తెలిపారు. ఆ సమయంలో తాను సెలవు కోరినందుకు తన మేనేజర్ నుంచి అవమానం ఎదుర్కొన్నానని, ఆ తర్వాత తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని వెల్లడించారు. ఆమె ప్రయత్నాలు నెలసరి ఆరోగ్యం గురించి చర్చించేలా, ఆ దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు దోహదం చేస్తున్నాయి.

ఇదిలా ఉంటే స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఒడిశా ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ఉద్యోగినుల కోసం ఒక రోజు నెలసరి సెలవు పాలసీని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు ఇది వరిస్తుందని వెల్లడించింది. ఈ పాలసీ తక్షణమే అమల్లోకి వస్తుందని అప్పట్లో ప్రభుత్వం పేర్కొంది. మహిళా ఉద్యోగులు ప్రతినెల తమ రుతుక్రమంలో తొలి లేదా రెండో రోజు ఈ సెలవును తీసుకునేలా దీన్ని రూపొం దించినట్లు తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్యం, శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ నిర్ణయం తీసు కున్నట్లు వెల్లడించింది.

# బీరూట్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు : 274 మంది మృతి




**జెరూసలెం, సెప్టెంబరు 24:** హెజ్బుల్లా ఉగ్రవాదులకు ఇజ్రాయెల్ సైన్యం చుక్కలు చూపిసున్నది. 2006 తర్వాత అత్యంత భీకరంగా దాదాపు 300 లక్ష్యాలపై దాడులు జరిపింది. ఇందులో 274 మంది మరణించగా, సుమారు 1,000 మంది గాయపడ్డారు. హెజ్బొల్లాపై గగనతలం నుంచి విరుచుకుపడతామని, ఇళ్లను ఖాళీచేసిన వెళ్లిపోవాలని దక్షిణ, తూర్పు లెబనాన్ ప్రజలను ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. హెజ్బొల్లా ఆయుధగారాలపై దాడుల చేస్తామని చెప్పింది. దీంతో ప్రజలు లెబనాన్ రాజధాని నగరం బీరుట్ వైపు హుటాహుటిన కార్లు, తదితర వాహనాల్లో పరుగులు తీశారు. గత ఏడాది అక్టోబర్ నుంచి గత మంగళవారం పేజర్ల పేలుళ్లు జరిగే వరకు ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు 600 మంది లెబనాన్ ప్రజలు మరణించారు. వీరిలో 100 మందికిపైగా సాధారణ ప్రజలు, మరిన్ని దాడులు చేయడానికి సైనిక ప్రధాన కార్యాలయం నుంచి ఆమోదం లభించిందని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. గలీలీలోని ఇజ్రాయెల్ సైనిక స్థావరంపై డజన్లకొద్దీ రాకెట్లను ప్రయోగించామని హెజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ చర్యలు సమూల నాశనం కోసం యుద్ధంతో సమానమని లెబనాన్ ప్రధానమంత్రి ఆరోపించారు. అక్టోబర్ 7 నాటి దాడుల రూపకర్త, హమాస్ అధినేత యాహ్యా సిన్వార్ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు అనుమానిస్తున్నాయి. సుదీర్ఘ కాలంగా అతడి కదలికలు లేకపోవటంతో అతడు సజీవంగా ఉండచకపోవచ్చునని భావిస్తున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# ఆహారంలో కల్తీ ఘటనలను సహించం

## ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వార్నింగ్

**లక్నో, సెప్టెంబరు24:** సామాన్య ప్రజానీకం అనునిత్యం తీసుకునే జ్యూస్‌లు, పప్పుధాన్యాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలలో మానవ వ్యర్థాలు కలుస్తున్న ఘటనలు ఇటీవల కాలంలో తరచు వెలుగుచూస్తుండటంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సీరియస్ అయ్యారు.



వీటిని అసహ్యకరమైన చర్యలుగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని, వీటివల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఆహారంలో కల్తీ ఘటనలపై మంగళవారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని యోగి ఆదిత్యనాథ్ ఏర్పాటు చేశారు. అన్ని హోటళ్లు, దాబాలు, రెస్టారెంట్లు సహా ఆహార విక్రయశాలలపై తక్షణమే సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, స్థానిక యంత్రాంగం మధ్య పూర్తి సమన్వయంతో తనిఖీలు జరపాలి. ఆహార భద్రత విషయంలో ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి యోగి స్పష్టం చేశారు.

# శంషాబాద్ నుంచి ఆరు నగరాలకు ఇండిగో సేవలు

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సిఇఒ ప్రదీప్ పణికర్




విమానాశ్రయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న పలువురు ప్రతినిధులు

**శంషాబాద్ సెప్టెంబరు24,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి దేశంలోని ఆరు నగరాలకు ఇండిగో విమాన సేవలను ప్రారంభించనున్నట్లు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పణికర్ ప్రకటించారు. దేశియ విమాన కనెక్టివిటీని పెంచి విభిన్న సాంస్కృతిక గమ్యస్థానాలను అన్వేషించే ప్రయాణికులకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అగర్తలాకు వారానికి నాలుగు సార్లు విమానాలు నడపనున్నారు. అదేవిధంగా మంగళవారం నుండి జమ్మూకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయని ప్రకటించారు. సెప్టెంబరు 28 నుంచి ఆగ్రాకు వారానికి మూడుసార్లు విమానాలు నడుస్తాయి కాన్పూర్‌కు సెప్టెంబరు 27 నుండి వారానికి నాలుగుసార్లు అనుసంధా నించబడుతుందని, సెప్టెంబరు 27నుంచి అయోధ్యకు వారానికి నాలుగు సార్లు ,ప్రయాగ్ రాజ్‌కు వారానికి మూడుసార్లు సెప్టెంబరు 28 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని తెలిపారు. కొత్త నెట్ వర్క్ గురించి జిహెచ్ ఐఎఎల్ సిఇఒ ప్రదీప్ పణికర్ మాట్లా డుతూ ప్రయాణికులకు ప్రయాణ ఎంపికలకు మెరుగు పరిచే కొత్త దేశియ మార్గాలను ప్రవేశపెట్టడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు. కనెక్టివిటిని మెరుగుపరచడానికి హైదరాబాద్‌కు అక్కడి నుండి అంతరాయంలేని ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తమిళనాడులో ఎన్ఐఎ దాడులు

## హెచ్‌యుటి ఉగ్రవాద సంస్థ భర్తీలపై పక్కా సమాచారంతో కీలక పత్రాల జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** భారత్‌లో ఐసిస్‌కు అనుకూల సంస్థగా పేరున్న హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే నిషిద్ధ ఉగ్రవాద సంస్థ కార్యకలాపాల కోసం కొత్తగా భర్తీలు చేబట్టిన ట్లు అందిన వార్తలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) తమిళనాడులో మంగళవారం నాడు ఏకంగా 11 చోట్ల దాడులు నిర్వహించింది. భారత్‌లో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్నందుకు, ఐసిస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నందుకు హెచ్‌యుటిపై కేంద్రం ఇప్పటికే నిషేధం విధించడం తెలిసిందే. ఇంతకు ముందు మధ్యప్రదేశ్‌లో విధ్వంసం సృష్టించేందుకు ఈ సంస్థ చేసిన కుట్రలను ఎన్ఐతో పాటు ఆ రాష్ట్ర పోలీసులు భగ్నం చేయడంతో పాటు 16 మందిని అరెస్టు చేయడం తెలిసిందే. భారత్‌కు చెందిన యువతను జిహాద్‌కు వైపు మళ్లించేందుకు కట్ర పన్నడం, ఎంపిక చేసిన వారికి ఆయుధాల వినియోగం, పేలుడు పదార్థాల వాడ కంపై శిక్షణ ఇవ్వడం ఈ సంస్థ ఉగ్రవాదులు చేబట్టారు. తాజాగా తమిళనాడులో ఆ సంస్థ కొత్తగా భర్తీలు చేబట్టినట్లు అందిన వార్తలపై ఎన్ఐఎ పక్కా సమాచారంతో దాడులు నిర్వహించింది. ఈ సంస్థకు చెందిన ఉగ్రవాదులు జీవాయుధ ఆయుధాల వినియోగంలో కొత్తవారికి శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం అందింది.

ఈ సంస్థపై చెన్నై సెంట్రల్ క్రైం బ్రాంచ్‌లో ఇప్పటికే కేసు నమోదు కాగా దీని ఆధారంగా ఎన్ఐఎ అధికా రులు మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చెన్నై, కన్యాకుమారి, పుదుకొట్టై తదితర ప్రాంతాలలో సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి ఉగ్రవాద సాహిత్యం, ఇతర వస్తువులను జప్తు చేశారు. అదుపులోకి తీసుకున్న వారిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు.

# హార్యానా యువత 'డంకీ'లుగా మారుతున్నారు: రాహుల్



**చండీగఢ్, సెప్టెంబరు 24:** హరియాణాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శలు చేశారు. యువతకు బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించల్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి వైఖరి వల్లే హరియాణా యువత "డంకీ"లుగా మారుతున్నారన్నారు. రాష్ట్రంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఉపాధిని కల్పించకపోవడం వల్ల వారు గత్యంతరం లేక విదేశాలకు వెళ్తు న్నారని పేర్కొన్నారు. అక్కడ వారు సరైన వసతి, ఆహారం లేకపోవడమే కాకుండా, చిత్రహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా పర్యటన సమయంలో వారు తమ సమస్యలు చెప్పుకొని బాధపడ్డారని తెలిపారు. హరియాణా నుంచి విదేశాలకు వెళ్లిన వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పేర్కొంటూ వారు మాట్లాడిన వీడియోను షేర్ చేశారు. వీడియోలో కొందరు యువత మాట్లాడుతూ-తమ సొంత రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉండటం వల్ల తాము ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అక్కడ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ వీడియోను షేర్ చేస్తూ 'హరియాణా ప్రజలు 'డంకీ'లుగా ఎందుకు మారుతున్నారు?' అంటూ ప్రశ్నించారు. బిజెపి చేస్తున్న తప్పుకు యువత తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ శిక్ష అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కారణంగానే వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రులను చూసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయిందని అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే యువత తమ కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడకుండా ఇక్కడే ఉద్యోగావ కాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలి వెళ్లే వారిని 'డంకీ'లుగా పిలుస్తారు. అక్టోబర్ 5న హరియాణా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారంలో ఉన్న బిజెపి నుండి అధికారాన్ని హస్త గతం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తోంది.

**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

**స్వాధీనతా ప్రకటన** [నిబంధన 8(1) మరియు (2)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపుయిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన అస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNVIZLAP-10210019482 | 1. శివ ఎండపల్లి 2. క్రిష్ణవేణి ఎండపల్లి | రూ.6,89,750/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల యాభై మాత్రమే) తేదీ: 21-జూన్-2023 | 19-09-2024 | సింబాలిక్‌గా స్వాధీనం |

ఆస్తి కలిగి ఉన్నది : విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, బంగారమ్మపాలెం పంచాయతీ యొక్క పరిధిలో సబ్బవరం మండలం, బంగారమ్మపాలెం గ్రామం వద్ద ఉన్న ఏదైతే గ్రౌండ్‌ఫ్లోర్ 720 చ.అ'తో కలిపి 80 చ.గజాలు లేదా 67.2 చ.మీ. యొక్క విస్తీర్ణం సర్వే నం.44/1 కలిగిన ఆస్తి మొత్తం అదంతా.

ప్రదేశం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 25.09.2024
సం/ అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

# ఈఎన్‌సీలో ఆధునిక జనరేషన్ సాంకేతిక సదస్సు



విశాఖపట్నం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

కామ్‌నెటెన్‌లో నెక్స్ట్ జనరేషన్ నెట్‌వర్క్లు ,డిజిటల్ క్రిప్టోగ్రఫీపై అత్యాధునిక సాంకేతిక సదస్సు ను నిర్వహించారు. సెమినార్ వైస్ అడ్మ్ సమీర్ సక్సేనా, చీఫ్ ఆఫ్ స్టాఫ్, ఈఎన్‌సీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ సంస్థల నుండి కమాండ్ నిపుణులైన స్పీకర్లు హాజరయ్యారు. సురక్షిత కమ్యూనికేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎన్‌క్రిప్షన్ మెథడ్స్, క్వాంటం క్రింతం క్రిప్టోగ్రఫీ తోపాటు 6జీ కమ్యూనికేషన్‌తో సహా డిజిటల్ నెట్‌వర్క్‌ల భవిష్యత్తులో అవిష్కరణలు 500 మందికి పైగా పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తప్పని సరిగా తీసుకోవాలి

## ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి



పాడేరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త

గర్భిణీలు,బాలింతలు పోషకాహారం తప్పని సరిగా తీసుకోవాలని అలాగే పిల్లల్లో లభ్యమయ్యే ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అమ్మకుండా మీరు మాత్రమే తినాలని దీంతో ఆరోగ్యవంతమైన జీవితం సాగించవచ్చని ఐసిడిఎస్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి పేర్కొన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా పాడేరు చిల్డ్రన్స్ హోం, స్వచ్ఛతిహిసేవా, పాడేరు ఐసిడిఎస్ కార్యాలయాల్లో నిర్వహించే పలు కార్యక్రమాల్లో ఆర్‌జెడి చిన్మయిదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి చిన్మయిదేవి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు బరువుతక్కువ,పిల్లలు, కూర గాయలు, మాంసపు కూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె సూచించారు. పౌష్టికాహార వేడుకలు ఏడాది ప్రతీ గ్రామంలో బ్లాక్‌లెవెల్, ప్రాజెక్టు లెవెల్ నిర్వహిస్తూ సిడిపిఒలు, సూపర్ వైజర్లు, అంగన్‌వాడి వర్కర్లు అవగాహన కార్యక్రమాలు చేపట్టి లబ్ధిదారుల్లో పోషకాహారం గురించి వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలని ఆర్‌జెడి చిన్మయిదేవి సూచించారు.ఈ మాసోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సూర్యలక్ష్మి,సిడిపిఒ. ఝాన్సీరాణి, సూపర్‌వైజర్లుఆర్.ఉర్మిళ, విల్లయమ్మ, రాజేశ్వరి, లక్ష్మి అంగన్‌వాడీలుతదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా బాలింతలను గోరుముద్ద లను ఆర్‌జెడి తినిపించారు. అలాగే స్వచ్ఛతిహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో పాల్గొని మొక్కలను నాటారు. బాలింతలు, గర్భిణీలు,ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉర్రూతలూగించిన 'భూషణ్‌బ్రదర్స్' అక్కినేని సినీ గీతాలు



జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆల్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుగ్రహీత పద్మవిభూషణ్ నటసామ్రాట్ డా.అక్కినేని శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో గత నాలుగు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం భూషణ్‌బ్రదర్స్ సాంస్కృతిక సంగీత సంస్థ నిర్వహించిన ఎఎన్ఆర్ సినీ గీతాల సంగీత విభావరి సంస్థ అధ్యక్షుడు ఫణిభూషణ్ ఆధ్వర్యంలో ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఫణిభూషణ్, జ్యోతి, యమునా, వైజాగ్‌రామకృష్ణ, శశిభూషణ్, కె.వెంకట్, సుబ్రహ్మణ్యం,కె.వెంకట్, హర్షిణి,శారదా తదితర గాయనీ గాయకులు ఆలపించిన మధుర సినీ గీతాలు అందరిని ఉర్రూతలూగించాయి.ప్రతి పాటకు ఆడిటోరియంలో చప్పట్లతో హుషారెత్తించారు. ఘంటసాల గాయకులు రాజేంద్రప్రసాద్, కొణతాలరాజు, డి.భూపతిరావు,సన్‌మూర్తి, సిహెచ్.వి.సత్య నారా యణ, భయ్యాశ్రీనివాస్ అధిక సంఖ్యలో సంగీత ప్రియులు పాల్గొన్నారు.కార్య క్రమ వ్యాఖ్యాతగా రాధారాణి వ్యవహరించగా, షోమేష్ బృందం వాద్యసహకారం అందించారు.

## ఉత్తరాంధ్ర ప్రజా పరిరక్షణకు భారత నాస్తిక సమాజం పూర్తిమద్దతు
## -అక్టోబర్ 2న విశాఖ ఉక్కుపరిరక్షణ కోసం ప్రజా ర్యాలీ

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

లాభాల బాటలో నడుస్తున్న విశాఖ ఉక్కును క్రమంగా నష్టాల ఊబిలోకి దించేస్తూ, ప్రైవేటీకరణకు కుట్రపన్నిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి, దీనికి మౌనం వహిస్తున్న రాష్ట్రంలోనికూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కు పరిరక్షణకై ఉద్యమిస్తున్న ఉత్తరాంధ్ర సంస్థకు భారత నాస్తిక సమాజం సంపూర్ణమద్దతు ఇస్తున్నట్టు ఆ సంస్థ కేంద్ర కమిటీ నాయకులు టి.శ్రీరామమూర్తి, జె.రవి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కుకు సరిపడినన్ని గనులు కేటాయించకపోవడం వల్లే మూడు బ్లాస్ట్ ఫర్నేష్‌లతో నడపాల్సిన విశాఖ ఉక్కు ఒక బ్లాస్‌ట ఫర్నేస్‌తో నడపాల్సిన దుస్థితికి వచ్చిందన్నారు. వేలాది మంది ప్రత్యక్షంగా, మరికొన్ని వేలమంది పరోక్షంగా ఉపాధి పొందుతున్న విశాఖ ఉక్కును కాపాడతారన్న ఆశతో రాష్ట్రంలోని కూటమి ప్రబుత్వాన్ని ప్రత్యేకించి విశాఖ ప్రజలు ఎన్నికల్లో గెలిపించడం జరిగిందని అందులో గాజువాక నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యదిక మెజారిటీతో గెలిపించారని కానీ ప్రభుత్వంలోకి వచ్చాక కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎదురుతిరిగి ఒక్క ప్రకట కూడా చేయలేఇని దారుణమైన పరిస్తితిలో రాష్ట్రప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలువిశాఖ ఉక్కు పరిరక్షణకోసం పూనుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా 2024 అక్టోబర్ 2న విశాఖ ఉక్కు రక్షణకోసం తలపెట్టిన ప్రజా ర్యాలీలో ప్రజా స్వామ్య పరిరోణ కోరుకునే ప్రజాస్వామ్య వాదులందరు పాల్గొనాల్సిందిగా కోరారు.


**వార్త VAARTHA CLASSIFIEDS** CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ **I, INDIGAPALLI SUDARASANA RAO** S/O INDIGAPALLI LAZAR, R/O 11-145 JAGGAMPETA, JAGGAMPETA, EAST GODAVARI, changing my name from INDIGAPALLI SUDARASANA RAO to INDIGAPALLI SUDARSANA RAO S/O INDIGAPALLI LAZAR henceforth being called as **INDIGAPALLI SUDARSANA RAO** for all purposes.
**(Ro.No.25096)**

★ **I, SATYAADA GEORGEBOB** S/O SATYADA ABRAHAM, R/O 2-191, CHURCH STREET, JAGGAMPETA, RAJAPUDI, EAST GODAVARI, changing my name from SATYAADA GEORGEBOB to SATYADA GEORGEBOB S/O SATYADA ABRAHAM henceforth being called as **SATYADA GEORGEBOB** for all purposes.
**(Ro.No.25104)**

**DOCUMENT LOST**

★ **I, SHREYAS SIRIGERI** S/o Srinivas Sirigeri.Resident of Dr.No. C/1601, lake castle, Powal, Mumbai. I have lost my original title deed and original link documents wide No's: 3326/2016 & 2414/2016 in Yendada on 19th-Sep-2024 while Traveling in public transport. Any use of these original documents is unauthorised. If found Contact: **9920057885.**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# ఏపీ రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా బత్తుల నియామకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్‌గా నియమితులైన అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ని నద్దాని లో ఆయన ఇంటికి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ కష్టపడే వారికి పార్టీ ఎప్పుడూ సముచిత స్థానం కల్పిస్తుందని తాతయ్యబాబు ని చైర్మన్‌గా ఎంపిక చేసిన నారా చంద్రబాబునాయుడుకి నారాలోకేష్‌కి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. తాతయ్యబాబును శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టీడి సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి భీమిరెడ్డి శ్రీను, ఎలమంచిలి, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, అనకాపల్లి పార్లమెంట్ ఐటీడిపి ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయుడు పెంటకోట శ్రీరామ్ మూర్తి కాండ్రేగుల శంకర్, విల్లూరి సాయిరాం పాల్గొన్నారు.

# సింహాచలం శాంతి హోమంలో గంటా

సింహాచలం ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో మంగళవారం దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంప్రోక్షణ శాంతి హోమం సాంప్రదాయంగా జరిగింది. సంప్రోక్షణ కార్యక్రమంలో దీనిని నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా.శ్రీనివాసరావు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు ,పెందుర్తి ఎమ్మెల్యే రమేష్‌బాబు హోమం, పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా ఆలయంలో సంప్రోక్షణ చేశారు.వేదోక్తంగా ఆరాధన, పుణ్యాహవచనము పంచగవ్య ప్రోక్షణము ,ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం జరిపించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం ,నెయ్యి కొనుగోలుపై జరుగుతున్న వివాదం నేపధ్యంలోసింహాచలం ఆలయంలో కూడా స్వయంగా తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నెయ్యి కొనుగోలుపై అభ్యంతరాలు అనుమానాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే ఈ నేపధ్యంలో పాతనియమని వినియోగాన్ని నిలిపివేసి విశాఖ డైరీ నుండి కొనుగోలు చేసిన నెయ్యి వినియోగాన్ని దేవస్థానం ప్రారంభించింది. కిలో రూ.609లకు కొనుగోలు చేసిన దేవస్థానం వినియోగానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహం, గునిడి అవినాష్, గునిడి శంకరరావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిలో అభివృద్ధి సంక్షేమం

కాపులుప్పాడ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

సంపద సృష్టించి సంక్షేమాన్ని అభివృద్ధి ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047నాటికి రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి విజన్ డాక్యుమెంట్ ను రూపకల్పన చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం మంగళవారం కార్యక్రమంలో భాగంగా 4వ వార్డు కాపులుప్పాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.10వేల కోట్ల ఆదాయంతో ఉన్న హైదరాబాద్ ను రూ.లక్ష కోట్ల ఆర్థిక నగరంగా అభివృద్ధి చేసి 10లక్షల మంది యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చేట్లు చేసిన ఘనత చంద్రబాబు కు దక్కుతుందని చెప్పారు. కియా ఆటోమొబైల్ పరిశ్రమ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడగా మన రాష్ట్రానికి వచ్చేట్లు చేసిన ముఖ్యమంత్రి అనంతపురం రూపురేఖలు మార్చివేశారన్నారు. చంద్రబాబు తీసుకువచ్చిన లులు మాల్, అమరరాజా విస్తరణ ప్రాజెక్టు ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్టెన్, ట్రైటన్ రిలయన్స్ వంటి పరిశ్రమలను కేవలం రాజకీయ కక్షతో వెళ్ల గొట్టిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. అయిదేళ్ల వైసీపీ హాయంలో శంకుస్థాపన చేసి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసిన పరిశ్రమ ఒక్కటి చూపించినా ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ చేశారు. వాలంటీర్ల ప్రమేయం లేకుండా 65 లక్షల మంది కి రూ.450కోట్ల పెన్షన్లు ఒక్క రోజులో పంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెబుతుందని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామని పునరుద్ఘాటించారు. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వరి చేలను గంటా సందర్శించారు. అధిక దిగుబడితో రైతుకు మేలు చేయాలని ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వర్షాలొస్తే పొంగి పొర్లుతున్న పరదేశిపాలెం కాజ్ వేను పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు కె రామానాయుడు డిఎవన్ రాజు, పి నరసింహరావు, త్రినాధ్, గంటా నూకరాజు, బోర బంగారు రెడ్డి, శీరపు రమణ జోనల్ కమిషనర్ పి ప్రసన్న వాణి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అవును..వీళ్లలకు న్యాయం జరిగింది

అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసిన నామినేటెడ్ పదవులలో విశాఖ ఉమ్మడి జిల్లాలో ముగ్గురుకు పదవులు దక్కాయి. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది అలాగే అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబుకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. విశాఖ జనసేన పార్టీకి చెందిన తమ్మిరెడ్డి శవశంకర్‌కు ఏపీ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌పదవి దక్కింది. జరిగన ఎన్నికల్లో తమకు టిక్కెట్ కేటాయించకపోయినా నిరాశ చెందక అధినేత నిర్ణయాన్ని స్వాగతించిన వీరికి సముచిత స్థానాలు దక్కాయనే చెప్పాలి గత ఎన్నికల్లో అనకాపల్లి అసెంబ్లీ టిక్కెట్ పీలా గోవిందకు దాదాపుగా ఖరారు అయింది. అయితే పొత్తులో భాగంగా జనసేన కు కేటాయించడంతో పీలా కు నిరాశ తప్పలేదు అలాగే చోడవరం ఎమ్మెల్యే టిక్కెట్‌కు బత్తుల తాతయ్యా బాబు గట్టిగానే కృషి చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు బుజ్జగింపులతో బరిలోంచి తప్పుకున్నారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి గత ఎన్నికల్లో కష్టపడ్డారు. ఇక విశాఖ కు చెందిన తమి మ్మరెడ్డి శివశంకర్ కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ ఆశించి పవన్ హామీతో బరిలిలోంచి తప్పుకున్నారు. పార్టీ పట్ల వీరు చూపిన విధేయతే నేడు నామినేటెడ్ పదవులు వీరికి దక్కేలా చేసింది.

# ఎన్‌ఏఓబి పైన మంత్రి అనితమ్మ సమీక్ష

నక్కపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం వాకపాడు పంచాయితీ పరిధిలో వాకపాడు బంగారమ్మ పాలెం, వాతాడ గ్రామాల ఎన్‌ఏఓబి నిర్వాసిత ప్రాంతాల ప్రజలతో హోంమంత్రి అనిత జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ తో కలిసి మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. నక్కపల్లి మండలం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద జరిగిన సమావేశానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎస్పీ దీపిక నర్సీపట్నం ఆర్డిఓ ,అధికారులు హాజరయ్యారు. దేశరక్షణ కోసం తమ భూములు ఇచ్చామని జవణ ఉపాధికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని బంగారమ్మపాలెం మత్స్యకారులు కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి జెట్టి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బంగారమ్మపాలెం, గ్రామస్తులపై పెట్టిన కేసులపై కూడా ప్రస్తావించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనితమ్మ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన ఉపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జెట్టి నిర్మాణంపై కూడా దృష్టి సారించాలన్నారు. వాకపాడు పంచాయితీలో గల ఎన్‌ఏఓబి నిర్వాసిత గ్రామాలకు మంచి జరిగేలా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే బంగారమ్మపాలెం గ్రామంలో కల్వర్టలు నిర్మిస్తామని మంత్రి చెప్పారు. బంగారమ్మపాలెం గ్రామస్తుల ఎన్‌ఏఓబవి సంబంధించి కేసులు వివరాల ఇవ్వాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ దీపిక చెప్పారు. ఈ సమావేశంలో చర్చిస్తామని మరోసారి అధికారులతో సమావేశం నిర్వహించాలని ఎన్‌ఏఓబి నిర్వాసితులు మంత్రిని కోరారు. త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని మంత్రి చెప్పారు.

# ఇంటర్ కాలిజియట్ టోర్నమెంట్ నిర్వహణకు రూ.20వేలు

7వ పేజీ తరువాయి..

సూచించారు. అలాగే క్రీడా మైధానాలు సౌత్ నార్త్ క్యాంపస్‌లో పెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏయూ నుంచి ఏదైనా క్రీడలో ఎంపికయిన క్రీడాకారులకు రూ.400కోచ్‌లకు మేనేజర్స్‌కు డిఏ ఇతర స్టేట్ యూనివర్సిటీలకు ఉన్నట్లు ఇక్కడ నుంచి పాల్గొనే వారికిమంజూరు చేయాలని ఏయూస్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య విజయమోహన్ కు వీసీ సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్ ధనుంజయరావు మాట్లాడుతూ వర్సిటీ క్రీడామైదానాలు అభివృద్ధి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని క్యాంపస్ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా కృషిచేయాలని కోరారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ వీసీ, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ధనుంజయరావు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసే విధంగా అనుమతి ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు.ఒలింపియన్ ఎంవి మాణిక్యాలు మాట్లాడుతూ సాఫ్ సహకారంతో సింథటిక్ మైదానాలు ఏర్పాటుకు తామంతా సహకరిస్తామని రాష్ట్ర ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు.ఈకార్యక్రమలో వ్యాయామ విద్యావిభాగం హెడ్ ఆచార్య ఎ పల్లవి ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వర్లు ఒలిపింయన్ పోర్టు మాజీ క్రీడాధికారి ఎంవి మాణిక్యాలుగీతం పిడి జి శ్రీనివాస్ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.వాసుదేవరాజు, గొన్నా కాలేజ్‌ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డా.సిహెచ్ సత్యనారాయణ బొబ్బిలి కోడి రామ్మూర్తి కళాశాల ప్రిని స్పాల్ డా. అశోక్, ఐఐపిఇ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా.జి వెంకటేశ్వర్లు వరలక్ష్మీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ డా.బార్గవరామ్, రఘు కాలేజ్ స్పోర్ట్స్ డైరెక్టర్ డా.జిసిహెచ్ సూర్యనారాయణరాజు పిడి ఎన్ శంకరరావు బివికె కళాశాల సమతా కళాశాల పిడి జి రామకృష్ణ గాయిత్రి విద్యాపరిషత్ పీడీ ఎన్ ఎం గౌరి వ్యాయామ విద్యా విభాగం స్టాప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెం జాతీయ రహదారిపై

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కంచరపాలెం జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం సుమారు 6గంటల సమయములో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఊర్వశి జంక్షన్ నుంచి తాటిచెట్లపాలెం వైపుగా ముగ్గురు యువకులు ద్విచక్రవాహనం పై వెళ్తున్న క్రమంలో సంజయ్ నగర్, జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి ద్విచక్ర వాహనం పై వెళ్తున్న పై అదుపుతప్పి డివైడర్ ను ఢీకొంది ప్రమాదంలో ద్విచక్ర వాహనం డ్రైవ్ చేస్తున్న సీతమ్మపేట ప్రాంతానికి చెందిన ప్రవీణ్(24) మధ్యలో కూర్చున్న మరో యువకుడు కంచరపాలెం ప్రాంతానికి చెందిన ప్రశాంత్ (22) అక్కడిక్కడే మృతి చెందగా వెనుక కూర్యున్న కంచరపాలెం ప్రాంతానికి చెందిన మమేష్ (20) కు తీవ్ర గాయాలయా య్యి వెంటనే పాలైన మహేష్ ను 108వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కేజీహెచ్ తరలించారు ఈ సంఘటనలో ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి వాహనం కిలో మీటర్ మేర దూసుకుపోవడం గమనార్హం ఘటన స్థలానికి కంచరపాలెం ట్రాఫిక్ సిఐ దాశరధి చేరుకొని పరిస్దితిని సమీక్షించారు. రెండు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు ట్రాఫిక్ సిఐ దాసరధి నేతృత్వంలో కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా స్వరరంజని 35వ వార్షికోత్సవం



జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ప్రముఖ లలిత సంగీత సంస్థ స్వరరంజని 35వ వార్షికోత్సవం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు లతారాములు, ప్రధానకార్యదర్శి కోరుకొండ రంగారావు, సంయుక్త కార్యదర్శి రూపవాణి, కోశాధికారి ఎంవిఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ మహిళామణులు ఆలపించిన లలిత గీతాలు హృదయాలను మీటాయి. ఈకార ్యక్రమంలో నటుడు, డైరెక్టర్ యాద్‌కుమార్ అందరికి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఇలాంటి లలితగీతాల కార్యక్రమం ఉన్నప్పుడు తప్పక విచ్చేస్తానని, నావంతు సహాయసహకారాలు అందచేస్తానన్నారు.స్వర్గీయ రచయిత కొసనా తనయుడు బ్రహ్మాజీ అందరికి అభినందించి తేనీరు బిస్కట్ స్పాన్సర్ చేసారు. అన్ని లలితగీతాలు చక్కని వాయిద్య సహకారం సోమేష్ బృందం సహకారం అందించారు.మహిళా మణులు ఆలపించిన లలిత గీతాలు శ్రోతలను ఆకట్టుకోగా, ఎంవిఆర్ ఈవెంట్స్ అధినేత,గాయకుడు ఎంవిఆర్ నాగేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# సమ్మిళిత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళిక

7వ పేజీ తరువాయి..

అన్ని విభాగాల అధికారులు ప్రణాళికల తయారీలో శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వీసీలో సిపివో శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి అప్పలస్వామి, మత్స్యశాఖ జేడి విజయ, పశుసంవర్ధక శాఖ జేడీ రామకృష్ణ , ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాలల క్షేత్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత/హామీదారు: **1) శ్రీ చంద్రశేఖర్ వర్మ చిప్పల మరియు 2) మీసాల దుర్గాప్రసాద్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.12,25,798.72 (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై రెండు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **18-05-2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **23.09.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్, అక్కయ్యపాలెం బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ.12,25,798.72 (అక్షరాల పన్నెండు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు డబ్బై రెండు పైసలు)** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం, గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, వేపగుంట, చీమలాపల్లి గ్రామం, డి. నెం. 6-56, అసెస్‌మెంట్ నెం. 100009/81084, సర్వీస్ కనెక్షన్ నెం. 11136-72273 000363, 11136-72273 000421, ఎస్.నెం. 24/3C, L.R.C Field Sketch ప్రకారం ఎస్.నెం.24/1 భాగం సందు మొత్తం 170 చ॥గ॥ లేదా 142.142 చ॥మీ॥ స్థలంతో అందులోని గ్రౌండ్ ఫ్లోర్ 340 చ॥అ॥ ప్లింత్ ఏరియా మరియు మొదటి అంతస్తు 340 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన **ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ మరియు** గ్రౌండ్ ఫ్లోర్‌లో 280 చ॥అ॥ ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి షీట్స్ షాప్స్. హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: చింతల అగ్రహారం రోడ్డుకు దారి, పడమర: శ్రీమతి సడిగట్ల కమల కుమారి స్థలం, ఉత్తరం: ఎక్కల రామకృష్ణ స్థలం.

తేది: 23-09-2024, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం-I, విశాఖపట్నం
9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **శ్రీమతి ములుకుట్ల సుష్మ @ సుష్మ చౌదరి ములుకుట్ల, తండ్రి: శంకర్ ములుకుట్ల,** డి.నెం. 26-54-8, ప్రశాంతినగర్, సంపతి వినాయక గుడి, గాజువాక, విశాఖపట్నం-530026.
2. **శ్రీ ఈగల అప్పలరాజు,** డి.నెం. 13-1429/A, బిసి కాలనీ, అరిలోవ, విశాఖపట్నం.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధలనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.**

గౌరవనీయ డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, కలకత్తా వారు నిర్దేశించిన 8(6) రూల్ ప్రకారం అధీకృత అధికారి తదుపరి అమ్మకం కొరకు 30 రోజుల నోటీసును జారీ చేయవలసి ఉంటుంది మరియు ఆ తరువాత రూల్ 9(1) ప్రకారం 15 రోజుల నోటీసు జారీ చేయడం జరుగుతుంది.

లోను అకౌంట్ **శ్రీమతి ములుకుట్ల సుష్మ @ సుష్మ చౌదరి ములుకుట్ల** వారిని బకాయి **రూ.1,16,48,881.86 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్** అధీకృత అధికారి **తేది 01.01.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 14.05.2024**న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.16.05.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **01.01.2024** నాటికి నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.1,16,48,881.86 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఒక్క రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

**స్థిరాస్తి వివరములు: సేల్ డీడ్ నెం. 2882/2016 ప్రకారం:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గాజువాక మండలం, చిన గంట్యాడ, ప్రశాంతినగర్, ఎస్. నెం. 181/4, డోర్ నెం. 26-54-8 సందు 400 చ॥గ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: శ్రీ ఎల్. కన్నారావు ఆస్తి, పడమర: గంటా రవి స్థలం, ఉత్తరం: 10 అ॥ వెడల్పు రోడ్డు.

**వాస్తవికంగా:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, గాజువాక మండలం, చిన గంట్యాడ, ప్రశాంతినగర్, ఎస్. నెం. 181/4 సందు డోర్ నెం. 26-54-8 కలిగిన మొత్తం విస్తీర్ణం 400 చ॥గ॥ స్థలం మరియు అందులోని గ్రౌండ్ + 2 అంతస్తుల రెసిడెన్షియల్ ఆర్‌సిసి బిల్డింగ్. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒక ఫ్లాట్, 1వ అంతస్తులో ఫ్లాట్ నెంలు. 101, 102 & 103 మరియు 2వ అంతస్తులో ఫ్లాట్ నెంలు. 201, 202, 203 & 204. హద్దులు: తూర్పు: 10 అ॥ వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: శ్రీ ఎల్. కన్నారావు ఆస్తి, పడమర: గంటా రవి స్థలం, ఉత్తరం: 10 అ॥ వెడల్పు రోడ్డు.

గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఫ్లాట్ (ప్లింత్ ఏరియా 1565 అ॥, అవిభాజ్యపు వాటా 83.89 చ॥గ॥) హద్దులు: తూర్పు: సెట్ బ్యాక్ స్థలం, దక్షిణం: సెట్ బ్యాక్ స్థలం, పడమర: బహిరంగ స్థలం, ఉత్తరం: బహిరంగ స్థలం. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 101 (ఫ్లాట్ నెం.1 ప్లింత్ ఏరియా 851 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 45.62 చ॥గ॥): తూర్పు: వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: 1వ అంతస్తు ఫ్లాట్ 2. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 102 (ఫ్లాట్ నెం.2 ప్లింత్ ఏరియా 919 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 49.26 చ॥గ॥): తూర్పు: మెట్లు మరియు వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : 1వ అంతస్తు ఫ్లాట్ 1, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం. 1వ అంతస్తులో ఫ్లాట్ నెం. 103 (ఫ్లాట్ నెం.3 ప్లింత్ ఏరియా 1178.24 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 63.15 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: మెట్లు మరియు వరండా మరియు ఫ్లాట్ 1&2, ఉత్తరం: శూన్యాకాశం. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 201 (ఫ్లాట్ నెం.S1 ప్లింత్ ఏరియా 851 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 45.62 చ॥గ॥): తూర్పు: వరండా మరియు ఫ్లాట్ 3, దక్షిణం : శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: 2వ అంతస్తు ఫ్లాట్ 2. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 202 (ఫ్లాట్ నెం.S2 ప్లింత్ ఏరియా 919 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని అవిభాజ్యపు వాటా 49.26 చ॥గ॥): తూర్పు: మెట్లు, వరండా మరియు ఫ్లాట్ 4 & 3, దక్షిణం : 2వ అంతస్తు ఫ్లాట్ 1, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం, 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 203 (ఫ్లాట్ నెం.S3 ప్లింత్ ఏరియా 764.24 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 41.20 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం : వరండా మరియు శూన్యాకాశం, పడమర: వరండా మరియు ఫ్లాట్ 1 & 2, ఉత్తరం: ఫ్లాట్ నెం.4. 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. 204 (ఫ్లాట్ నెం.S4 ప్లింత్ ఏరియా 414 చ॥అ॥ ఉమ్మడి ఏరియా కలుపుకొని, అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥): తూర్పు: శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.3, పడమర: వరండా, మెట్లు మరియు ఫ్లాట్ 2, ఉత్తరం: శూన్యాకాశం.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23.09.2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్ Canara Bank** (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి.నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్: 8331036926

**స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్ విశాఖపట్నం చినవాల్తేరు** బ్రాంచ్ వారికి ఋణగ్రహీతలు: **శ్రీ కలగర్ల శ్రీనివాసరావు, తండ్రి: సింహాచలం మరియు శ్రీమతి కలగర్ల లత, భర్త: శ్రీ కలగర్ల శ్రీనివాసరావు** గార్లు తేది 30-11-2023 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.27,90,785.65/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల తొంభై వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు)** + వడ్డీను కలిపి మొత్తంను రాబట్టుకొనుటకు రీజనల్ ఆఫీస్-I, కెనరా బ్యాంక్, విశాఖపట్నం అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది **30-10-2024** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 30.10.2024 మ॥ 12:00 గం.ల నుండి మ॥ 01:00 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)**

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013582కు తేది: 28.10.2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గాజువాక మండలం, చినగంట్యాడ గ్రామం, సమీప డోర్ నెం. 25-1-10, ఎస్.నెం. 147/8 మరియు 147/9లో మొత్తం 865.75 చ॥గ॥ లోని అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 42.86 చ॥గ॥ల లేదా 35.836 చ॥మీ॥ వాటాతో "ఎవిఎస్ ఎన్‌క్లేవ్", 4వ అంతస్తులో 1000 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) మరియు 80 చ॥అ॥ కారు పార్కింగ్ గల **రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 503.** హద్దులు: తూర్పు: ఎవిఎస్ అప్పారావుకు చెందిన ఆస్తి, దక్షిణం: శ్రీ అచ్చన్న ఆస్తి మరియు ఇతరులు శ్రీ లంకా అనీల్ కుమార్‌కు అమ్మిన ఆస్తి మరియు ఈ భాగంలో ఇతరులు, 33 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: నడక దారి, ఉత్తరం: సోములు, కొమ్ము దేముడు, దొంతుల కన్నయ్య మరియు సీతాన లక్ష్మి చింతాడ రాము, పొట్టి అప్పారావు, కొమ్మోజి కాంతమ్మ మరియు సిరసపల్లి అప్పసరసమ్మ ఇల్లు. కొలతలు: ఈస్ట్ వింగ్: 54'6" అ॥ లేదా 16.61 మీ॥, సౌత్ వింగ్: 137'9" అ॥ లేదా 41.99 మీ॥., వెస్ట్ వింగ్: 60'0" అ॥ లేదా 18.28మీ॥, నార్త్ వింగ్: 134'5" అ॥ లేదా 40.98 మీ॥. **4వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 503 కు హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం 502 ఉమ్మడి, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఫ్లాట్ నెం. 504, ఉత్తరం: ఉమ్మడి వరండా.

**రిజర్వు ధర: రూ. 38,80,800/-** | **ధరావత్తు సొమ్ము: రూ. 3,88,080/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ **www.canarabank.com** లోఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌నురిఫర్‌చేయండి లేదాకెనరాబ్యాంక్, చినవాల్తేరు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం: 9440905111/8331019134.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 23-09-2024, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ఏపీ రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా బత్తుల నియామకం

శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి కర్రి సాయికృష్ణ


6లో



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మేయర్ హరివెంకట కుమారి దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు శాలువాకప్పి, మొక్కను బహుకరించి స్వాగతం పలికారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)



# ఎన్ఏపీబి పైన మంత్రి అనితమ్మ సమీక్ష


6లో

# సింహాచలం శాంతి హోమంలో గంటా




6లో

# ఉద్రిక్తంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం




10లో



మేయర్ రాజీనామా చేయాలంటూ కూటమి కార్పొరేటర్ల డిమాండ్ -అవినీతి భాగోతంలో డిప్యూటీ మేయర్ బాణాల పాత్ర ఉందని ఆరోపిస్తూ ఆందోళన -నిగ్గుతేల్చి చర్యలు తీసుకోవాలని మేయర్ పోడియంను చుట్టుముట్టిన వైనం -ప్లకార్డులు పట్టుకుని కౌన్సిల్‌లో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల నిరసన -తీవ్ర గందరగోళం మధ్యసభ వాయిదా

## అవును..వీళ్లలకు న్యాయం జరిగింది

ఉమ్మడి విశాఖ జిల్లాకు మూడు నామినేటెడ్ పదవులు


6లో

## నేడు విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ పర్యటన



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఈనెల 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు విశాఖపట్నంలో నారా లోకేష్ పర్యటన వివరాలను తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు నోవొటెల్ హోటల్‌లో సిఐఐ నిర్వహిస్తున్న ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమిట్‌లో లోకేష్ పాల్గొననున్నారు. పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్న నారా లోకేష్, రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రజలు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులను కలసి పార్టీ కార్యాకలపాలు, ప్రభుత్వ విధివిధానాలు చర్చించనున్నారు అని ఒక ప్రకటనలో తెలిపారు.

# సమ్మిళిత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళిక

మండల స్థాయి అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సమ్మిళత ఆర్థిక విధానాలకు, అభివృద్ధి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ విజన్ ప్రణాళికలు రూపొందించాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా జిల్లాలోని ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం సాయంత్రం అన్ని మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన వివిధ అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. విజన్ ప్రణాళికలు రూపొందించటంతో అనుసరించాల్సిన పద్ధతులపై విధివిధానాలపై అవగాహన కల్పించారు. శాఖల వారీగా జాబితాలను చేసే క్రమంలో జిల్లా స్థాయి అధికారుల సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర స్థాయి అంశాలకు ప్రధాన్యత ఇస్తూ 2024-29 కాలాలనికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. సమ్మిళత అంశాలను ఆధారంగా జిల్లా స్థాయిలో సమీక్ష ఉంటుందని ఆ మేరకు మిగతా 6లో

# సంపద సృష్టిలో అభివృద్ధి సంక్షేమం

మీ హయంలో ఒక్క పరిశ్రమ పూర్తి చేసినట్లు నిరూపించగలరా? -వైసీపీకి గంటా ఛాలెంజ్


6లో

## విశాఖ ఉక్కు ఎస్ఎంఎస్‌లో ప్రమాదం

తీవ్ర గాయాలపాలైన ఉక్కు అధికారి

10లో

కంచరపాలెం జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

ఇద్దరు యువకులు దుర్మరణం.. మరొకరికి తీవ్ర గాయాలు


6లో

# ఇంటర్ కాలిజియట్ టోర్నమెంట్ నిర్వహణకు రూ.20వేలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఏయూ పరిధిలో ఉన్న కళాశాలలు ఏదోక టోర్నమెంట్ నిర్వహించినట్లు అయితే కళాశాల వ్యాయామ విద్యా విభాగానికి రూ.20వేలు మంజూరు చేస్తూ ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి శశిభూషణరావు పేర్కొన్నారు. మంగళవారం సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు ఎగ్జిక్యూటివ్ సమావేశ మందిరంలో ఎన్యువల్ స్పోర్ట్స్ బోర్డుమీటింగ్ 2024-25 జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఏయూ స్పోర్ట్స్ బోర్డు ఏయూ వీసీ ఆచార్య శశిభూషణరావు మాట్లాడుతూ ఇంజ నీరింగ్ క్యాంపస్ లోపది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని విద్యార్థులు సాంయంత్రం సమయంలో క్రీడలు ఆడేందుకు క్రీడా మైదానాలు సిద్ధం చేయాలని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్‌కు మిగతా 6లో

ఇంటర్ యూనివర్సిటీలో పాల్గొనే క్రీడాకారులకు రూ.400 డిఎ -యూనివర్సిటీ క్రీడా మైదానాలు పటిష్టం చేయాలి : వీసీ ఆచార్య జి.శశిభూషణరావు

## ప్రతి ఫిర్యాదుకూ పరిష్కార మార్గం

### అర్జీదారులకు హోం మంత్రి అనిత హామీ



**నక్కపల్లి, సెప్టెంబర్ 24 :**
ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుకు పరిష్కార మార్గం చూపుతామని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.సోమవారం సాయంత్రం నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలే కాకుండా చుట్టిపక్కల జిల్లాల నుండి వచ్చిన, ప్రజల నుంచి హోం మంత్రి అర్జీలు స్వీకరించారు. సుమారు 300 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు,కుటుంబ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదిదారుల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని చెప్పారు. కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అక్కడికక్కడే పరిష్కరించారు.

## జనవాణికి వినతుల వెల్లువ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ప్రజా సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం 12వ రోజు కి చేరింది. , నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయం, పాయకరావుపేట నియోజకవర్గం. జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మాట్లాడుతూ వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరిస్తున్న జనవాణి కమిటీ సభ్యులు రాష్ట్ర పార్టీ కార్యాలయం పంపించడం జరుగుతుందని తెలిపారు.అర్జీలు అందుకున్న వారిలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, ఉప్మాక పంచాయతీ జనసేన అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, జోగారావు, దవరసింగ్ రాజా, యరిపల్లి చిన్న, సుంకర సాయి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపమాకలో "బోడపాటి" ప్రత్యేక పూజలు..



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
ఉప్మాక వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుతూ గోత్రనామాల తో పూజలు నిర్వహించారు. ఆయన మట్లాడుతూ తిరుపతి లడ్డూ తయారి విషయంలో కల్తీ నెయ్యి వాడి అపవిత్రత మూటగట్టిన గత వైసీపి ప్రభుత్వం, ఇది జరగడం చాలా బాధాకరమన్నారు.పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దత్తుగా రాష్ట్రం అంతటా జనసేన నాయకులు సంఘీభావ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. దర్శించుకున్న వారిలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, ఉప్మాక పంచాయతీ జనసేన అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, జోగారావు, దవరసింగ్ రాజా, యరిపల్లి చిన్న, కందాల నాగరాజు, జగన్నాధరావు, సతీష్, అంజి, జగదీష్, కురమదాసు శ్రీను, సుంకర సాయి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు చెక్కు పంపిణీ

**( నక్కపల్లి, ప్రభాతవార్త):**



ఉన్నతి కార్యక్రమంలో భాగంగా ఎస్. రాయవరం మండలం ఉన్న 41 మంది డ్వాక్రా మహిళలకు 20 లక్షల 50 వేల రూపాయలు చెక్కును రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ చేతుల మీదుగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో అందజేశారు. పలువురు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల బాక్స్‌లను ప్రారంభించిన హెూంమంత్రి

**( నక్కపల్లి, ప్రభాత వార్త)**



పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తనకు తెలియజేసిన పర్వాలేదు లేకపోయినా ప్రజల సంచరించే ప్రదేశాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సుల్లో వేసి ఆమెకు తెలిసే విధంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్దం, జనసేన నాయకులు తోట నగేష్ ,గెడ్డం బుజ్జి ఉన్నారు.

## ఆనందపురం ఎంపీడీవోగా జానకి

**ఆనందపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**



ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) వి.జానకి మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె భీమిలి మండల పరిషత్ నుంచి బదిలీ పై ఆనందపురం వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న అడపా లవరాజు అరకులోయ మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జానకి మాట్లాడుతూ మండలంలోని పంచాయితీల అభివృద్ధికి కృషి చేయనున్నట్టు చెప్పారు.

## నక్కపల్లి ఎండిఓగా "దెందుకూరి"



**(నక్కపల్లి , ప్రభాతవార్త ) :**
నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎఫ్ఎసి ప్రస్తుతం ఏవోగా పని చేస్తున్న దెందుకూరు సీతారామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉత్తర్వులు అందాయి ఇక్కడ పనిచేసిన వి శ్రీనివాసరావు బదిలీపై తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లారు ఎండిఓ గా సీతారామరాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రి వంగలపూడి అనితమ్మ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ప్రజలందరూ సహకారంతో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎండిఓ గా బాధ్యతలు చేపట్టిన సీతారామరాజును పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిశ్రమలు స్థాపించి యువతకి ఉపాధి కల్పిస్తాం : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**కసింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**
మండలంలోని ఏ ఎస్ పేటలో గ్రామంలో మన మంచి ప్రభుత్వ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు కొణతాల రామకృష్ణ , అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నియోజవర్గంలో యువతకు పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పిస్తామని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మన మంచి ప్రభుత్వంలో భాగంగా ఎన్నికలలో ఇచ్చినా హామీలు నెరవేరుస్తున్నామని, దీపావళికి మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తామని త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే పిల్లా గోవింద సత్యనారాయణ మళ్ళ సురేంద్ర, గొంతిని శ్రీనివాసరావు కాయలు మురళీధర్ పచ్చికురరాము కర్రి దుర్గి నాయుడు, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, నిమ్మదల సన్యాసినాయుడు, కాంద్రేగుల సతీష్, వేగి వెంకటరావు, ఎస్ కే బాబర్ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్‌గా" బోడపాటి"



**(నక్కపల్లి, ప్రభాత వార్త):**
రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ గా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ,సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిక చేస్తూ ప్రకటించిన పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. బోడపాటి శివ దత్తు కి పదవి దక్కడం పట్ల అర్థం చేసే హర్షం వ్యక్తం చేసే అభిమానులు ఆయన అభినందించారు. జనసేన పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులు ఆకేటి గోవిందరావు, కురందాసు అప్పలరాజు, పాము గణేష్, పిక్కి స్వామి, ఎలమంచిలి చంద్ర రావుతో పాటు పలువురున్నారు.

## నక్కపల్లి తాసిల్దార్ గా "నరసింహమూర్తి"

**(నక్కపల్లి , ప్రభాతవార్త ):**



నక్కపల్లి మండల తాసిల్దార్‌గా ఆర్ .నరసింహమూర్తి నియమితులయ్యారు. ఇక్కడ బాధ్యతగా పని చేసిన ప్రజలు మన్నలను పొందిన ఎస్వీ అంబేద్కర్ పరవాడ మండలానికి బదిలీపై వెళ్లారు. నరసింహమూర్తి అనకాపల్లి కలెక్టరేట్లో ల్యాండ్ విభాగంలో సూపర్నెంట్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి బదిలీల్లో భాగంగా నక్కపల్లికి రానున్నారు రెండు మూడు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.



## అంగన్వాడి కేంద్రం తనిఖీ..

**(నక్కపల్లి, ప్రభాతవార్త) :**
మండలంలోని చిన్న దొడ్డుగల్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మంగళవారం తనిఖీ నిర్వహించి పిల్లలకు తయారుచేస్తున్న భోజన పదార్థాలను రుచి సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఈవోపీఆర్డి సత్యనారాయణ టిడిపి నాయకులు వెలగ శ్రీనివాసరావు ఉన్నారు.

## నేడు చిన్నదొడ్డుగల్లో ప్రజా వేదిక

### హెూం మంత్రి అనితమ్మ రాక



**(నక్కపల్లి, ప్రభాతవార్త):**
ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న ప్రజావేదిక కార్యక్రమాన్ని పాయకరావుపేట నియోజకవర్గం అయినా మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు మండల స్థాయి అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఈవోపీఆర్డి సత్యనారాయణ లు కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర హోం మంత్రి వంగరపూడి అనిత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆమెతో పాటు జిల్లా అధికారులు హాజరవుతారని ప్రజలందరూ జయప్రదం చేయాలని దెందుకూరు సీతారామరాజు కోరారు. వారితో పాటు మండల పార్టీ నాయకులు వెలగా శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, బిజెపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పురస్కారం అందుకున్న గృహిణి చందన




**అనకాపల్లి, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :**
ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పట్టుదలతో లక్ష్యాన్ని సాధించి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పురస్కారం అందుకుని తన కల నెరవేర్చుకున్న గృహిణి చందన గౌరీ ఎంతోమంది మహిళలకు ఆదర్శంగా చెప్పవచ్చు. విశాఖ కు చెందిన చందన తల్లిదండ్రులు ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుకునేవారు. చందనకు చిన్నతనం నుంచి బాగా చదువుకోవాలని, ప్రొఫెసర్ కావాలని, డాక్టరేట్ సాధించాలనే కోరికతో కష్టపడి చదివేది. వివాహం జరిగినప్పటికీ భర్త దొడ్డి రామ వెంకట చంద్రరావు ఇచ్చిన ప్రోత్సాహంతో రఘు విశ్వ విద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తూనే మరోవైపు అమరావతి యూనివర్సిటీ లో డాక్టర్ ఆఫ్ ఫెలోషిప్ పూర్తి చేసి మంగళవారం గవర్నర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డిగ్రీ పట్టా పురస్కారాన్ని పొందారు. డాక్టరేట్ పురస్కారం సాధించిన చందనను రఘు విశ్వ విద్యాలయం ప్రొఫెసర్స్, విద్యార్థులు అభినందించారు. అలాగే నాగులాపల్లి గ్రామంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ తన భర్త అందించిన సహకారం కారణంగా డాక్టరేట్ సాధించడం జరిగిందని తెలిపారు.

## నర్సింగపల్లిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**కసింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



మండలంలోని నరసింగబిల్లి గ్రామ సచివాలయం వద్ద, జిల్లా అంత్య నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారు, సర్పంచ్ కోన అరుణ నాగేశ్వర రావు గ్రామ జెట్టాపురెడ్డి తుని వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరామ్ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరం లో 85 మంది కంటి రోగులను పరీక్షలు చేయగా 25 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 2, కంటి పై పొర చికిత్స కోసం 3,కంటి నీటి కాసుల చికిత్స కోసం 2, కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 2, వీరిని ప్రత్యేకంగా స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు తరలించారు. కార్యక్రమములో కోన అరుణ నాగేశ్వర రావు గ్రామ , శంకర్ ఫౌండేషన్ వైద్యరాలు గీతాంజలి, ఆప్తలమిక్ ఆఫీసర్ వరహాలు, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ సి హెచ్ అశ్వనీకుమార్, క్యాంపు కో ఆర్డినేటర్ వై పైడిరాజు ,నర్సింగ్ స్టాఫ్ గిరిజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నర్సింగపల్లి పిఏసిఎస్ మహాజనసభ

**కసింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



నేడు నర్సంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ జరుపుతున్నట్టు సంఘ పర్సన్ ఇన్చార్జ్ ఏ.సుబ్రహ్మణ్యేశ్వరి, కార్యదర్శి ఎన్ .అచ్చినాయుడు మంగళవారం తెలిపారు. ఈ మహాజన సభకు సంఘంలో ఉన్న ప్రతి ఒక్క సభ్యులు విధిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## పవిత్రతను కాపాడుదాం ర్యాలీ..



**(నక్కపల్లి, ప్రభాతవార్త ):**
ఎస్ రాయవరం మండలంలోని తిమ్మాపురంలో తిరుపతి లడ్డు "ప్రసాదం "అపవిత్రం చేయడానికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జనసేన రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ర్యాలీ నిర్వహించారు. దోషులను శిక్షించాలని రామాలయంలో నిరసన తెలుపుతూ పట్నంలోని జనసేన నాయకులు మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరావు , రవిరాజు ,బాబురావు మాష్టారు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ల పంపిణీ

**( నక్కపల్లి, ప్రభాతవార్త):**



రాష్ట్రంలో వంద రోజులు కూటమి ప్రభుత్వ ఏర్పడి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ బలోపేతం చేస్తున్న కార్యక్రమాలు అంటూ ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను పాయకరావుపేటలోని పంపిణీ చేసి ఇంటింటికీ అంటించారు.జిల్లా మాజీ గ్రంథాల సమస్య చైర్మన్ తోట నగేష్ తోపాటు టిడిపి నాయకులు ఉన్నారు.

## పీలా పదవిపై మండల తెలుగు తమ్ముళ్ల హర్షం

**కసింకోట, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు పదవే తకడముతో మండల తెలుగు తమ్ముళ్లు వేగి గోపికృష్ణ, పెంటకోట రాము, కాంద్రేగుల సతీష్, ఉగ్గిన రమణమూర్తి, గొంతెన శ్రీనివాసరావు, ఉలింగల రమేష్ , జెర్రిపోతుల నూక నాయుడు, కర్రీ దుర్గి నాయుడు, నైనంశెట్టి రమణారావు, పంచదారల సూరిబాబు, మజ్జి నిరంజన్ కుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

**చింతూరు/మోతుగూడెం ప్రభాతవార్త సెప్టెంబర్24 :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం, జంతు శాస్త్ర ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్నమాణిక్యం తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యతోపాటు సేవా దృక్పథాకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సేవా కార్యక్రమంలో పాల్గొనుట వల్ల వ్యక్తిత్వ వికాసంతోపాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ తమ గ్రామంలో జరిగిన గతకాలపు ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమాలు తెలుపుతూ విద్యార్థులు ఎలాంటి ధన సహాయం లేకుండా ప్రజలకు ఉచిత సేవ చేయడం తన హృదయాన్ని ఆకర్షించిందన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాలు చేయడంలో పోటీ పడాలన్నారు.ఆంగ్ల అధ్యాపకులు ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక ప్రవర్తన నిజాయితీ సేవా దృక్పథకం అలవాటు చేసుకోవాలన్నారు.వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి. హారతి మాట్లాడుతూ సమాజ సేవా కూడా విద్యలో భాగమేనన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క చిహ్నం మరియు లక్ష్యాలను వివరించారు.అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.వై. పద్మ కె.శకుంతల ఎస్. అప్పనమ్మ కె. శైలజ కె.శ్రీలక్ష్మి కె. శ్రీదేవి ఎన్. రమేష్,ఆర్.మౌనిక పి. అలివేలు ప్రకాష్ శ్రీనివాస్ సుభద్ర మరియు అధ్యపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు ఆవిష్కరణ

**నర్సీపట్నం(కోటవురట్ల), సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**




కోటఉరట్ల మండలంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. కార్యక్రమానికి హాజరైన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ దీపిక...కోటఉరట్ల మండలం పందూరులో ఇందేశమ్మ అమ్మ వారిని దర్శించికున్న అనంతరం. పి.కొత్తపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నరు.పి.కొత్తపల్లి గ్రామంలో వివిధ శాఖల స్టాల్స్‌ను పరిశీలించిన అనంతరం ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి వంద రోజులు పూర్తయ్యాయి అని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ దీపిక,ఆర్డీవో జయరాం, ఎంఆర్ఓ, అనకాపల్లి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు జానకిశ్రీనివాసరావు.పలువురు కూటమి నాయకులు,కౌన్సిలర్లు , పార్టీ కార్యకర్తలు, ఇతర ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రత్యామ్నాయ రహదారుల పై దృష్టిసారించాలి



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**
గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యాన్మయ రహదారుల పై దృష్టి సారించాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్న బాబులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని సోములగూడెం, లక్ష్మీనగర్ గ్రామాల్లో సిపిఎం శాఖ మహాసభలు జరిగాయి. మహాసభల ప్రారంభానికి ముందుగా, గ్రామ కూడలిలో పూనెం సత్యనారాయణ పార్టీ జెండా ఆవిష్కరించి, ఇటీవల మరణించిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం శాఖ మహాసభలు జరిగాయి. గత మూడేళ్లుగా పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించి, భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాలను రూపొందించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ మాట్లాడారు. గోదావరి వరదల సమయంలో గ్రామాలను వరద ముంచెత్తిన, ప్రజలు సురక్షితమైన ప్రాంతానికి తరలి వెళ్లేందుకు, సోములగూడెం నుంచి వీరపాపన్న కుంట గ్రామం వరకు ప్రభుత్వం తక్షణమే రహదారి మంజూరు చేసి, నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహాసభల్లో సిపిఎం సీనియర్ నాయకులు సున్నం రాజులు, వడ్లాది రమేష్, పులి బొజ్జి, వుయిక దుర్గారావు, తదితర నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా అధికారి గరుడపల్లి ప్రశాంత్ కుమార్ బదిలీ



పాడేరు,సెప్టెంబర్24, ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి గరుడపల్లి ప్రశాంత్ కుమార్ ను విజయనగరం జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సహ ఉద్యోగులందరూ గరుడుపల్లి ప్రశాంత్ కుమార్‌కి మర్యాదపూర్వకంగా దుస్సాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. అల్లూరి సీతారామరాజు జిల్లా , రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సిబ్బంది పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో పొలం పిలుస్తోంది



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :
సేంద్రియ ఎరువుల వాడకంతో పంట అధిక దిగుబడికి అవకాశముంటుందని ఎడిఏ జాహ్నవి,వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు అన్నారు.మంగళవారం దుచ్చరపాలెం గ్రామంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ బోయిన కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయటం వల్ల భూమి సారవంతమై పంట దిగుబడులు అధికంగా రావటానికి అవకాశం ఉందని సేంద్రీయ ఎరువుల వాడకం పెంచాలని రైతులకు సూచించారు. వరి,రాగులు,రాజ్మా ఇతర పంటల సాగులపై మెలుకువలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇస్తున్న వ్యవసాయ యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు.శాస్త్రవేత్త బాల హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ సర్పంచ్ మడపల సోమేష్ కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్, తెదేపా నాయకుడు పసుపులేటి రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 26న కంటి వైద్య పరీక్షలు

డుంబ్రిగుడ రూరల్,సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :
ఈనెల 26న డుంబ్రిగూడ మండలం గుంటగన్నెల పంచాయతీ లక్క గ్రామంలో విశాఖపట్నం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు హెచ్ ఆర్ ఏ సి ఏ కే కృష్ణకుమారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి కంటి చూపు లేని వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ జరుగుతుందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం అధ్యక్షురాలు మంగళవారం తెలిపారు. చూపులేని ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టుకొని వైద్య శిబిరానికి హాజరుకావాలని ఆమె అన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :
పౌష్టికాహారంతోనే చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సిడిపిఓ నీలిమ అన్నారు. మంగళవారం శుభ పంచాయితీ ఒడియా వలస అంగన్వాడి కేంద్రంలో పోషణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సిడిపిఓ నీలిమ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాలను అంగన్వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలు తీసుకుంటే మంచి ఆరోగ్యం అందుతుందని ఆమె అన్నారు. నిత్యం ఆకుకూరలు తీసుకుంటే రక్తహీనత లేకుండా తల్లి బిడ్డ గుర ఆరోగ్యంగా ఉంటుందని ఆమె అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికారమును సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీలకు అవగాహన కల్పించారు.

## రెండు పంచాయతీలలో పొలం పిలుస్తోంది



ఆనందపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
మండలంలోని వెళ్ళంకి, వేములవలస పంచాయితీలలో మంగళ వారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యసాయ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో ఉదయం ఒక గ్రామం మధ్యాహ్నం మరొక గ్రామంలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు గ్రామాలలో పర్యటించి సాగులో ఉన్న సమస్యలపై రైతులతో చర్చించి సలహాలు, సూచనలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఏపీ ఎంఐపిపీడీ ఎం.మన్మధరావు డ్రిప్, స్ప్రింకలర్లు వినియోగం పై వివరించి కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసారు. జిల్లా ఉద్యానవన అధికారి కె.సత్యనా రాయణ రెడ్డి షేడ్ నెట్స్ ఉపయోగించడం వల్ల రైతులు అధిక ఆదాయాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. మండలం వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ వరిలో ఆశించే చీడ పీడల గురించి వివరించి నివారణ చర్యలను సూచించారు. ప్రకృతి వ్యవసాయం విభాగం ఎన్ ఎఫ్ ఏ శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క అవశ్యకత పంటలను పండించే విధానం , పురుగులు తెగుళ్ల నివారణకు కసాయాలు వినియోగం, పంటలు సాగు మార్కెటింగ్ గురించి చెప్పారు. అనంతరం పొలాలను సందర్శించారు. జరిగింది. ఆనందపురం మండల ఇన్ చార్జ్ రామారావు ,వెళ్ళంకి సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు , ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు పడాల అప్పలనాయుడు, బీపీవి కల్లాలు సర్పంచ్ కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్నసంతర్పణ



పాడేరు,సెప్టెంబర్24, ప్రభాతవార్త:
శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారంలో మూడు రోజులు నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో సుమారు 200 మంది భక్తులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన అన్న సంతర్పణకు ముకుందం గారు తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయం ను సందర్శించిన గరుడపల్లి ప్రశాంత్ కుమార్(జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి) కి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి నాయుడు సాలువతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో శ్రీనాథ్ శ్రీను (కవర్ల శ్రీను) అన్న సంతర్పణ నిమిత్తం 50 స్టీల్ ప్లేట్లు వితరణగా కిల్లు కోటి నాయుడు సమక్షంలో ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాస రాము .కొణతాల సతీష్, గూడపు ప్రకాశరావు, బింగినపల్లి హరి తమర్బ ఈశ్వరరావునాయుడు, కిల్లు రాధాకృష్ణ నాయుడు, చంద్రమోహన్ కుమార్ నాయుడు ,గబలంకి శంకర్రావు, టి కుమార్, కూడా త్రినాథ్, శ్రీనాధు శ్రీను, కారం దేవుళ్ళు, ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఎన్ఎస్ఎస్ దినోత్సవం



పాడేరు,సెప్టెంబర్24, ప్రభాతవార్త:
పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్.ఎస్ ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టబ్బాయి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో చేరి సేవా దృక్పథాన్ని అలవర్చుకొని సమాజ సేవకు కృషి చేయాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘ సేవ చేయడానికి యువత కృషి చేయాలని తెలియజేశారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు మాట్లాడుతూ 1969 సెప్టెంబర్ 24న అప్పటి కేంద్ర విద్యా శాఖ మంత్రి డాక్టర్ వి కే ఆర్ వి రావు జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్: డాక్టర్ వి. రమేష్ బాబు డాక్టర్ డి గణేష్ శ్రీ జి దామోదర్ రావు జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ 1990 నుండి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలైన రక్తదాన శిబిరాలు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాములు మొక్కలు నాటడం సీజనల్ వ్యాధులపై అవగాహన గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాలలో శ్రమదాన కార్యక్రమాలు రహదారులు శుభ్రం చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని సూచించారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు టీ చక్రధర్ మహేశ్వరి బి పవన్ ట్రైబల్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో హర్యానా ముంబై ఢిల్లీ లలో పర్యటించి అక్కడ ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను అవగాహన చేసుకుని వారి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## పరిసరాలను శుభ్రం చేసిన విద్యార్థులు



ఆనందపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :
శొంఠ్యాంలో ఉన్న ఎన్ స్ఆర్‌టి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్ఎస్ డే వేడుకలు నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ కార్య క్రమం నిర్వహించి 80 మొక్కలు నాటారు. కళాశాల, బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో వ్యర్థాలను, ప్లాస్టిక్ వస్తువులను సేకరించి పార వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. శంభు ప్రసాద్, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ పి ఎస్ రాజు, పి ఓ హరగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు డిల్లేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ ......నో ఎంట్రీ




భీమునిపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త
భీమునిపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గేటు వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ అంటూ బ్యానర్స్ ని ఏర్పాటు చేశారు. హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిల్ నడిపిన వారికి చట్ట ప్రకారంగా 1035 రూపాయలు జరిమానాతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ మూడు నెలలపాటు రద్దు చేయబడుతుందని భీమిలి ట్రాఫిక్ ఎస్ఐ సి.హెచ్. చిరంజీవి రావు పేర్కొన్నారు. కావున స్టేషన్ కి వచ్చిన వారంతా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్.ఐ.చిరంజీవి రావు తెలియపరిచారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభం



గొలుగొండ, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :
పాతమాల్లంపేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొలం పిలుస్తుంది పత్రిక గోడ పత్రికను అధికారులతో కలిసి మండల నాయకులు ఆవిష్కరించారు. అనంతరం ఏవో సుధారాణి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ నుండే పొలం పిలుస్తుంది వారానికి రెండు రోజులు రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు క్షే త్ర సందర్శన చేసి, తదుపరి సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వరి పొలాలు పరిశీలించి, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు ముగ్గు చూపే విధంగా చైతన్యం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న వివిధ పథకాల రాయితీలను, ప్రోత్సాహాలను వివరిస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు తప్పనిసరిగా తమ వివరాలు ఈ పంటలో ఈ కెవైసి చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటకెలా సాంబమూర్తి, పాతమల్లంపేట సర్పంచ్ ఆదిలక్ష్మి, గ్రామ రైతులు, వ్యవసాయ సహాయక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయానికి ధ్వజస్తంభం



పాడేరు,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
మినుములూరు పంచాయితీ, సంగోడి గ్రామము నందు ఈ సంవత్సరం మార్చి నెల 23, 24,25 వ తేదీలలో శ్రీ శ్రీ పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి వారి నూతన ఆలయ ప్రతిష్ఠ తెనాలి నుండి విచ్చేసిన శైవాగమ పండితులచే ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా ఆలయానికి ధ్వజస్తంభం నిమిత్తం అనంతగిరి రేంజ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, పాడేరు వారి సహకారంతో శివలింగపురం గ్రామం నుండి 36 అడుగుల టేకు చెట్టును జీవ ధ్వజస్తంభం నిమిత్తం మంగళవారం ఆలయ నిర్వాహకులు, బ్రహ్మకుమారి సోదరీలు విజయ, శారద , సోదరులు చంద్రశేఖర్, హరీష్ కొంతమంది సంగోడి గ్రామస్తులతో కలసి సంగోడి గ్రామానికితీసుకువెల్లారు. ఈ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం 2025వ సంవత్సరం జనవరి మాసంలో చేయుటకు వేదపండితులు పెద్దలు నిర్ణయించారు.

## 'పొలం పిలుస్తోంది 'తో పంటలపై సంపూర్ణ అవగాహన

మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి



కొయ్యూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :
వ్యవసాయ పంటల సాగుపై తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తులు సాధించటం, చీడ, పీడల పట్ల సస్యరక్షణ కు తగిన ప్రాధాన్యత కల్పించుటకే 'పొలం పిలుస్తోంది' అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయధికారిణి ఉమాదేవి అన్నారు. మండలంలోని రావణాపల్లి, కొండగొకిరి పంచాయతీల్లో మంగళవారం సర్పంచ్‌లు రెగటి ముసిలినాయుడు, రీమల శ్రీనివాస్,మండల ఏ ఓ ఉమాదేవి, వెటర్నరీ వైద్యాధికారి రాజేష్, తదితరుల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది " కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన రైతులతో ఏ ఓ ఉమాదేవి మాట్లాడుతూ... క్షేత్ర స్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించి ఎక్కువగా ఆకు ముడత తెగులు మరియు అగ్గి తెగులు ఉన్నట్టు పరిశీలించినట్టు తెలిపారు. వీటి నివారణకై 0.6గ్రా ట్రై సైక్లోజల్ ను పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ యాత్రికరణ కోసం కూడా రైతులతో చర్చహించారు. ఖరీఫ్ సీజన్‌కి సంభాదించిన ఈ పంట మరియు ఈ కేవైసీలు నమోదు పై రైతులకు తెలియజేసారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ... పశువులకు సంభాదించిన వ్యాధులకు తీసుకోవాల్సిన నివారణ చర్యలు వివరించారు. 350ఎకరాల సాగులో రవాణాపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. సర్పంచ్ కాకూరి లక్ష్మి, ముసిలినాయుడు, శ్రీనివాస్, ఎం పి ఓ శాంతి, వి హెచ్ ఏ హరి, తదితరులు పాల్గొన్నారు.

## పీసా గ్రామసభల్లో అవగాహన ఉన్న వారిని కమిటీలో ఎన్నుకోండి



రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :
పీసా గ్రామసభల్లో చట్టాలపై అవగహన ఉన్న వ్యక్తులను కమిటీలో చైర్మన్, కార్యదర్శులు, ఉపాధ్యక్షులను ఎన్నుకోవాలని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఆ గ్రామంలో ఆదివాసీలకు కమిటీ సభ్యులను ఎన్నుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, గ్రామ సభ జరుగుతున్న గ్రామంలో మూడు వంతుల హాజరు కచ్చితంగా ఉండాలని, మొక్కుబడి గ్రామసభలు నిర్వహించవద్దన్నారు. చదువుకున్న యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాలు, హక్కులు, జీవోలు, రక్షింపబడాలంటే పీసా గ్రామసభ తీర్మానం చాలా ముఖ్యమన్నారు. చట్టాలపై అవగాహన ఉన్న వారిని ఎన్నుకోవాలని ఆయన కోరారు. లేకుంటే గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతానికి తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. పీసా లక్ష్యం నీరుగారుతుందన్నారు.

## రాజవొమ్మంగిలో పొలం పిలుస్తోంది



రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :
రాజవొమ్మంగిలో వ్యవసాయ శాఖ ఏ. ఓ రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అనుబంధ శాఖలతో కలిసి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి మంగళ, బుధవారాలలో రైతుల పొలాలను పరిశీలించి రైతులకు ఆయా శాఖల వారీగా అందించే సేవలు పై రైతులకు అవగాహన కల్పిస్తామని అన్నారు. రసాయిన ఎరువులు వాడకం తగ్గించి, జీవనఎరువులు వాడకం వల ఉపయోగం, పొలంలో ప్రకృతి వ్యవసాయం, పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులు వాడకం పెంచాలని రైతులకు రమేష్ నాయుడు వివరించారు. భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యవసాయాధికారి పి రమేష్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు, పశువైద్యాధికారి డా. తరుణ్, మత్యశాఖ సహాయకులు జె సత్యవతి, ఉద్యానవనశాఖ సహాయకులు పి సీతారామరాజు, వ్యవసాయశాఖ సహాయకులు కే ప్రదీప్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 9,655 పార్య పుస్తకాలు పంపిణీ



రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త
మండలంలో గల 97 పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ విద్యార్థినీ, విద్యార్థులకు సెమిస్టర్ 2 లో భాగంగా 9, 655 పాఠ్యపుస్తకాలను సంబంధిత ఉపాధ్యాయులకు యం.ఇ. ఓ టి.సూరయ్య రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. మొదటి విడత 5,126 పుస్తకాలను ఇచ్చామన్నారు. యం.ఇ.ఓ టి. సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు, విష్ణు, సిబ్బంది ఉష, ఏసుబాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పీసా గ్రామ సభలు తాత్కాలికంగా వాయిదా

రాజవొమ్మంగి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త
మండలంలో 24 తేదీ నుండి ప్రారంభం కావాల్సిన పీసా గ్రామ సభలు తాత్కాలికంగా వాయిదా పడినట్లు రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. గ్రామసభలు నిర్వహించే తేదీలను తెలుపుతామని అన్నారు.

## జడ్పిటిసికి చింతపల్లి జెడ్పిటిసి బాలయ్య పరామర్శ



కొయ్యూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త
గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం ఆయుష్మాన్ ఆసుపత్రిలో చికిత్స పొంది, స్వగ్రామమైన మండలంలోని చిట్టింపాడు గ్రామం తిరిగి వచ్చిన మండల జడ్పిటిసి వారా నూకరాజును చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య మంగళవారం పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి, చికిత్స అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహా మేరకు మందులు తీసుకుంటూ, ఆహార నియమాలు పాటించాలని చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య సూచించారు. ప్రస్తుతం జడ్పిటిసి వారా నూకరాజు కోలుకుంటుండటంపై చింతపల్లి జెడ్పిటిసి బాలయ్య సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఈ సమయంలో వీరి మధ్య కొంతసేపు నియోజకవర్గ తాజా రాజకీయాలపై ఆసక్తికర చర్చ సాగింది.

## ప్రభుత్వ ఆదేశాలతో అసైన్డ్ ఫ్రీ హెూల్డ్ భూములపై విచారణ

ఆనందపురం తహాసిల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిశీలన
తనిఖీలలో పాల్గొన్న అధికారుల బృందం



ఆనందపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త
ఫ్రీ హెూల్డ్ చేసిన డి పట్టా భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంత మయ్యాయని ఆరోపణలు వెలువడిన నేపథ్యంలో అధికారుల బృందం విచారణకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఫ్రీ హెూల్డ్ చేసిన డి పట్టా భూముల రికార్డులను మంగళ వారం విచారణ అధికారుల బృందం ఆనందపురం తహసిల్దార్ కార్యాలయంలో తనిఖీ చేసింది. రికార్డుల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ల బృందం ఆనందపురం తహసిల్దార్ కార్యాలయంలో గ్రామాల వారీగా రికార్డులను పరిశీలించారు. గతంలో ఎవరెవరికి డి పట్టాలు మంజూరు చేశారు, ఎంత మంది పేర్లు డి ఆర్ రికార్డులలో నమోదు అయ్యాయి అన్న విషయాలను సరి పోల్చుతున్నారు. తమ వెంట తెచ్చుకున్న ఫ్రీ హెూల్డ్ రికార్డులలో గల పేర్లు, రికార్డులలో ఉన్న పేర్లతో సరి పొల్చుతున్నారు. గండిగుండం లో 100 మంది పట్టాలు, భీమన్నదొర పాలెంలో 14 మంది పట్టాలను తొలిరోజు పరిశీలన చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆనందపురం మండలంలో లోని అన్ని గ్రామాలకు సంభందించి డి పట్టా భూముల వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన అనంతరం నేరుగా క్షేత్ర స్థాయి విచారణకు వెళ్తారు. అనంతరం ఆ భూములు ఫ్రీ హెూల్డ్ అయిన తర్వాత ఎన్ని రోజులకు ఎవరికి విక్రయించారన్న పూర్తి వివరాలను సేకరిస్తారు. అందుకు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల సహకారం కూడా తీసుకుంటారు. అనంతరం ప్రభుత్వానికి నివేదికలను అందజేస్తారు.

## ముంచంగిపుట్టు మండలంలో పొలం పిలుస్తోంది



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
మండలంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కుంబ్రిపడ గ్రామంలో మధ్యాహ్నం ఒంటి పుట్టు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.కాఫీ మరియు మిరియాల సాగుపైన మరియు ఆర్థిక అభివృద్ధిపై ,వరి, చోడి మరియు సామలు పంటలలో మేలైన సాగు పద్ధతుల ద్వారా అధిక దిగుబడులను పొందే విధానాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై వివరిస్తూ పశు సంపద ఆవశ్యకత గురించి వివరించారు.ప్రకృతి వ్యవసాయంలో గోమూత్రము పేడ వంటి పదార్థాలతోపాటు కషాయాల తయారీ వినియోగం గురించి వివరించారు. ఆవులు మేకలు గొర్రెలు కోళ్లు అంటే పశు సంపదల విషయములో టీకాల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబుతో పాటు మాకవరం గ్రామంలోఎంపీటీసీ వంతాల డొంబ్రు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అనురాధ, వెటర్నరీ అసిస్టెంట్ ఇంద్ర కుమారి, ఎపిసిఎన్ఎఫ్ ఐసిఆర్పి అల్లంగి రామకృష్ణ, సింహాచలం, వెటర్నరీ అసిస్టెంట్ బి రామ నాయుడు, పాల్గొగా పనసపుట్టు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ జనం . నోయిన, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ యమున, విహెచ్ ఏ మోహనరావు, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, లైజాన్ వర్కర్ వంతల రామచందర్, ఎపిసిఎన్ఎఫ్ బృందం భాస్కర్ జగన్నాథం , వైసీపీ నాయకులు జనం తిరుపతి తో పాటు అధిక సంఖ్యలో రెండు గ్రామాల రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో "ఎన్ఎస్ఎస్" డే



కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త
మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం "ఎన్ ఎస్ ఎస్" డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థునులకు సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ వికేటి మహాలక్ష్మి మాట్లాడుతూ... సేవ చేయడం ద్వారా మెరుగైన సమాజాన్ని సాధించవచ్చునన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.మంగమ్మ ఎన్ఎస్ఎస్ డే ప్రాముఖ్యతను విద్యార్థునులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థునులు పలుసాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు బి. కుమారి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పుష్ప, వెంకటరమణ, శేఖర్, భువన, సౌమిత్రి, సీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సంపద సృష్టితో అభివృద్ధి, సంక్షేమం

మీ హయాంలో ఒక్క పరిశ్రమ పూర్తి చేసినట్టు నిరూపించగలరా? : వైసీపీకి గంటా ఛాలెంజ్



భీమునిపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త
సంపద సృష్టించి సంక్షేమాన్ని, అభివృద్ధిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 నాటికి రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి విజన్ డాక్యుమెంట్ ను రూపకల్పన చేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివరించారు. "ఇది మంచి ప్రభుత్వం" మంగళవారం కార్యక్రమంలో భాగంగా 4 వ వార్డు కాపులుప్పాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.10 వేల కోట్ల ఆదాయంతో ఉన్న హైదారాబాద్ ను రూ.లక్ష కోట్ల ఆర్థిక నగరంగా అభివృద్ధి చేసి, 10 లక్షల మంది యువతకు ఐటీ ఉద్యోగాలు వచ్చేట్టు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని చెప్పారు. కియా ఆటోమొబైల్ పరిశ్రమ కోసం అనేక రాష్ట్రాలు పోటీ పడగా, మన రాష్ట్రానికి వచ్చేట్టు చేసిన ముఖ్యమంత్రి అనంతపురం రూపురేఖలు మార్చివేశారన్నారు. చంద్రబాబు తీసుకువచ్చిన లులు మాల్, అమరరాజా విస్తరణ ప్రాజెక్టు, ఫ్రాంక్లిన్ అండ్ టెంపుల్టెన్, ట్రైటన్, రిలయన్స్ వంటి పరిశ్రమలను కేవలం రాజకీయ కక్షతో వెళ్ల గొట్టిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. అయిదేళ్ల వైసీపీ హయంలో శంకుస్థాపన చేసి, నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసిన పరిశ్రమ ఒక్కటి చూపించినా ఏ శిక్షకైనా సిద్ధమని సవాల్ చేశారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, కె.రామానాయుడు, డి.ఎ.ఎన్. రాజు, పి. నరసింగరావు, త్రినాధ్, గంటా నూకరాజు, బోర బంగారు రెడ్డి, శీరపు రమణ, జోనల్ కమిషనర్ పి. ప్రసన్న వాణి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జర్జుల పంచాయతీలో రాజ్మా విత్తనాలు పంపిణీ



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :
అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయతీ పరిధి గ్రామాల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రాజ్మా విత్తనాలను మంగళవారం మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పంట సాగు చేసే లాభాలను పొందాలని విత్తనాలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మ రాదని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాధురం గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 2వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త**



భీమునిపట్నం 2వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్య మంత్రివర్యులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా బొగ్గు రోడ్ లో ఉన్న చిల్లపేట, జీరుపేట, సచివాలయం సిబ్బంది తో భీమిలీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు , జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ , జోనల్ కమిషనర్ పి.ప్రేమ ప్రసన్న వాణి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అను కార్యక్రమం స్థానక 2వ వార్డ్ కార్పోర్టర్ గాడు చిన్ని కుమారి చేరవు మేరుకు పై కరపత్రాల ద్వారా గ్రామ మహిళలకు వివరించి ప్రభుత్వం నుంచి వచ్చే కొత్త పథకాలు అర్హులు అయిన వారందరూ సద్వినియోగపర్చుకోవాల్సిందిగా కూటమి నాయకులు తెలియజేశారు. జనసేన పార్టీ 2వ ప్రెసిడెంట్ నీలపు శంకర్ రెడ్డి మాట్లాడతూ పెన్షన్ ఒకసారిగా 1000 పెంచడం అలాగే డీఎస్సీ నోటిఫికేషన్ గురించి,సీపీఎస్,విజయవాడలో ఫ్లడ్స్ గురించి మహిళలకి, ఆర్పి లూకీ , సీపీ లూకీ వివరించి చేప్పారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎర్రయ్య రెడ్డి , జీరు సత్యం , 2వ వార్డ్ జనసేన పార్టీ ప్రెసిడెంట్ నీలపు శంకర్ రెడ్డి ,జనసేన 2వ వార్డ్ సెక్రటరీ నలం నాగేశ్వర్ రావు ,జాయింట్ సెక్రటరీ నరిసింగ్ ,టీడీపీ మహిళా వెంకట్ లక్ష్మి ,జీరు పద్మ, పాల్గొన్నారు.

## రేపు అండర్ 14, 17 రెజ్లింగ్ సెలక్షన్స్

**కొయ్యూరు, సెప్టెంబర్24, ప్రభాతవార్త :**

ఈనెల 26వ తేదీన కొయ్యూరు జిటిడబ్ల్యుఎస్ బాలుర పాఠశాలలో అండర్14, 17 బాల బాలికల ఉమ్మడి విశాఖజిల్లా రెజ్లింగ్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్టు కొయ్యూరు రెజ్లింగ్ అకాడమీ శిక్షకుడు, పిడి అంబటి నూకరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా కొయ్యూరు జిటిడబ్ల్యుఎస్ గ్రౌండ్స్‌కు ప్రతిభగల ప్రతి క్రీడాకారులను తీసుకొని రావలసిందిగా ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులకు ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కాలువ పనులు ప్రారంభానికి శంకుస్థాపన

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంబి కర్రిముఖిపుట్టు గ్రామ పంచాయతీ నందిమెట్ట గ్రామంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి .సుభద్ర ప్రత్యేక చొరవతో మంగళవారం డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభానికి శంకుస్థాపన కార్యక్రమం వైఎస్ఆర్పిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి .పద్మారావు , వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి , వారి చేతిలో మీదుగా కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలంలో డ్రైనేజీ లేక చాలా ఇబ్బందుల గురవుతున్నామని సర్పంచ్ గల్లెల పూలమోతి తెలియజేశారని వారి కృషి వల్ల ఈ డ్రైనేజీ వ్యవస్థ ను ప్రత్యేక నిధులు 95 మీటర్లకు 5 లక్షలు మంజూరు చేసి గ్రామంలో డ్రైనేజీ కాలువను నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. వైయస్సార్సీపి నాయకులు అర్జున్ , వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు జయదేవ్ , సన్యాసిరావు , రాంప్రసాద్ , గ్రామ నాయుడు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో పీఎం జన్‌మన్ పై అవగాహన సదస్సు

**గూడెంకొత్తవీధి , సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :**



గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు పీఎం జన్ మన్ పివిటీజీలకు సువర్ణ అవకాశమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లక్కవరపుపేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ అన్నారు.మంగళవారం పంచాయతీ పరిధిలో కొత్తపాలెం,సురవరం గ్రామాలలో పిఎం జన్మన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ వీరేంద్రప్రసాద్ మాట్లాడుతూ పంచాయితీలో నేరేళ్ల బంధ, పెదకొండ, కొత్తపాలెం,సురవరం గ్రామాలను పిఎం జన్ మన్ పథకానికి ఎంపిక చేయటం జరిగిందన్నారు. పీఎం జాన్మన్ పథకం యొక్క ఉద్దేశాన్ని వివరించి గ్రామంలో పథకం ద్వారా ఏర్పాటు చేయబడిన పనుల గురించి అడిగి తెలుసుకొని పనులను గుర్తించారు.పీఎం జన్ మన్ పథకం పీవీటీజిలకు గొప్ప సువర్ణ అవకాశమని ఈ పథకం ద్వారా రోడ్లు, పాఠశాలలు, విద్యుత్ మంచినీరు, ఇలా అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పివిటిజి గ్రామాలలో అభివృద్ధి సంక్షేమానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుందని వివరించారు. పర్యవేక్షకులుగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో అప్పలరాజు పాల్గొన్నారు. ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ,మాజీ సర్పంచ్ కంకిపాటి రామారావు, ఎన్డీఏ కూటమి నాయకులు శెట్టి రామారావు, కంకిపాటి వీరభద్రం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖఉక్కు ఎస్ఎంఎస్‌లో ప్రమాదం

**-తీవ్ర గాయాలు పాలైన ఉక్కు అధికారి**

**గాజువాక,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**



విశాఖ ఉక్కు కర్మాగారం స్టీల్ మెల్టిషాప్ (ఎస్ఎంఎస్)-1లో మంగళవారం ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం లో సీనియర్ మేనేజర్ సీహెచ్. మల్లేశ్వరరావు (53) తీవ్ర గాయాల పాలయ్యారు. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం... గాజువాక దరి జోగవానిపాలెంలో నివాసముంటున్న మల్లేశ్వరరావు స్టీల్ ప్లాంట్ ఎస్ఎంఎస్ విభాగంలో సీనియర్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణ లో ఉండగా విభాగంలో ఎల్ పి బెల్ కదులుతున్న స్టీల్ ట్రాన్స్ఫర్ కార్ (ఎస్ సీ) నుంచి లిక్విడ్ స్టీల్ మెటల్ కొంత మేర ఒలికిపోయింది. ఆ సమయంలో అక్కడ విధి నిర్వహణలో ఉన్న సీనియర్ మేనేజర్ మల్లేశ్వరరావుపై ఆ వేడి ద్రవం పడింది. దీంతో ఆతనికి తీవ్ర గాయాలు కావటంతో హుటాహుటిన ఉక్కు జనరల్ ఆస్పత్రికి అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్టీల్ ప్లాంట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశ్వరరావు కృష్ణా జిల్లా పెను గ్రంచిప్రోలు స్వగ్రామం కాగా, ఆతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## హెచ్ఆర్ఏ సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలి

**-రద్దు కోరుతూ ఇంటక్ ధర్నా**

**గాజువాక,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**



ఉక్కు కార్మికులకు హెచ్ఆర్ఏ ,ఎల్టిసి,ఎల్ఎల్ టిసి,ఎల్ టి ఏ తో పాటుగా ఇతర అలవెన్సు లను వాయిదా వేస్తూ యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకొని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇంటక్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈడి వర్క్స్ బిల్డింగ్ వద్ద నినాదాలు చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు ఇంటక్ అధ్యక్షులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ నూతన వేతనాలు అమలు కాక సకాలంలో జీతాలు అందక కార్మికులు ఇబ్బంది పడుతుంటే, హెచ్ఆర్ఏ,ఎల్టిసి ,ఎల్ఎల్ టిసి, ఎల్టిఏ ,లీవ్ఎన్ క్యాష్మెంట్ లను వాయిదా వేస్తూ సర్క్యులర్ ఇవ్వడం అన్యాయమని, కార్మికులు ఎంతో సహనంతో ఉన్నా వారిని రెచ్చగొట్టేవిధంగా యాజమాన్యం వ్యవహరిస్తున్నాయని, వేతన ఒప్పందం అమలుకాక, సకాలంలో జీతాలు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులకు కరెంటు చార్జీలు పెంచి వారి నడ్డి విడిచే చర్యలు తగవని, తక్షణమే కరెంటు చార్జీలు తగ్గించి యదావిధిగా పాత ఛార్జీలనే కొనసాగించాలని, కార్మికులకు వెంటనే మిగిలిన సగం జీతం చెల్లించాలని కోరారు. అనంతరం ఉక్కు ఈడి వర్క్స్ శ్రీధర్ ను కలిసి మెమొరాండం సమర్పించి సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఉన్నత యాజమాన్యంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలియజేసారు. ఇంటక్ నాయకులు కారు రమణ,రమణమూర్తి, ఎస్పి నాయుడు, సుబ్బయ్య, కొమ్ము ప్రసాద్,మింది దేముడు,రాథోడ్, ప్రభాకరరెడ్డి,డి మోహన్,జెర్రిపోతుల మోహన్ కుమార్,ఎంఎస్ రావు, ఎస్ నర్సింగరావు,ఎం పైడికొండలరావు,ఎన్ రమేష్,పివి నగేష్,జె నాయుడు,నూకరాజు,ఈశ్వరరావు,రవి తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఇంటక్ కార్యకర్త సభ్యులు పాల్గొన్నారు.

## చింతూరులో పొలం పిలుస్తోంది

**చింతూరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**

చింతూరు మండలం కుమ్మూరు, చట్టి పంచాయితీ పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గ్రామాల్లోని రైతులకు పంటల సస్యరక్షణ పై అవగాహన కల్పించారు. పంటలకు చీడ పీడలు సంభవిస్తే తీసుకోవలసిన చర్యలు వివరించారు. వరి చిరు పొట్టదశలో ఉన్న రైతులు పోటాష్ వాడటం వాళ్ళ దిగుబడి పెరుగుతుందని, గింజ గట్టిపడుతుందని తెలిపారు. ఏ వ్యవసాయ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమములో సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## సామూహిక సీమంతం... పులకరించె 'గిరి'హృదయం..!

**కొయ్యూరు సెప్టెంబర్ 24 ప్రభాత వార్త**



కొయ్యూరు ఐసిడిఎస్ సెక్టార్ పరిది లోని అతి మారుమూల బాలరేవుల అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ విజయకుమారి, సూపర్వైజర్లు సునీత, కొండమ్మ, పలువురు అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మారుమూల గల 18 కేంద్రాల్లో పని చేసే కార్యకర్తలు, రోడ్డు పాయింట్‌లో ఉన్న 10కేంద్రాల కార్యకర్తలు లోయలపాలెం హామ్లెట్ గ్రామం నుండి గర్భవతులు,బాలరేవులు నుండి గర్భవతులు బాలింతలు మరియు గ్రామస్తులు, కిషోర్ బాలికలు హాజరయ్యారు. పోషకాహారం ప్రాముఖ్యత గురించి పోషణ స్టాల్ ఏర్పాటు చేసి వారికి వివరించారు. గర్భవతులు తప్పక హాస్పిటల్ డెలివెరీలు పై అవగాహన పెంచుకునేలాగున, పిల్లల ఎత్తులు, బరువుల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషణ ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఏడుగురు గర్భవతులకు సామూహిక సీమాంతాలు అలాగే 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు . సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నిరిష్టమైన గడువులోగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,సెప్టెంబరు24, ప్రభాతవార్త:**



జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను నిర్దిష్టమైన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ అధికారులతో ప్రత్యక్షంగాను, రంపచోడవరం, చింతూరు డివిజన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ను పనుల పురోగతిపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించిన వంద రోజులలో పూర్తి చేయవలసిన పనులను త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మల్టీ పర్పస్ భవనాలు, జన్ మన్ పథకంలో మంజూరు చేసిన పనుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. భవన నిర్మాణాలు, గోకుల షెడ్డులు, బర్త్ వెయిటింగ్ హాల్సు, సిసిడిపి పనులన్నింటికి నిధులు వస్తాయని జాప్యం లేకుండా పూర్తి చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ పాడేరు డివిజన్కు ఏడు బర్త్ వెయిటింగ్ హాల్సు, అరకు వ్యాలీ డివిజన్కు ఏడు మంజూరు చేసామని పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి 170 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 45 పనులు పూర్తి చేసారని మిగిలిన పనులు నవంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సూచించారు. 72 బిటి రోడ్లలో 14 పూర్తి చేసారని మిగిలిన రోడ్డు పనులు డిసెంబరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు.పాడేరుపి ఐ యు విభాగంలో లో 28 కి 6పనులు పూర్తయ్యాయని అన్నారు. 22 సిసి రోడ్లకు 12 పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. రహదారులు భవనాల శాఖకు రూ.138 లక్షలతో 26 పనులు అప్పగించడం జరిగిందన్నారు.ఈనెల 27 వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అన్ని పర్యాటక ప్రాంతాలలో నిర్వహించాలని చెప్పారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా టూరిజం అధికారి దాసు, 22 మండలాల ఎంపిడి ఓలు వర్చువల్గా పాల్గొన్నారు.

## ఆనందపురం సబ్ స్టేషన్ డిఈఈగా రాజశేఖర్

**ఆనందపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త**

ఆనందపురం సబ్ స్టేషన్ డిఈఈగా ఎస్.రాజశేఖర్ మంగళవారం ఉద్యోగ భాద్యతలు స్వీకరించారు. ఆయన మధురవాడ నుంచి ఇక్కడకు బదిలీ పై వచ్చారు. ఆనందపురం లో పని చేసిన కిరణ్ కుమార్ మధురవాడకు బదిలీ అయ్యారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలల తనిఖీ

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో పలు పాఠశాలలను జిల్లా విద్యా శాఖ అధికారి బ్రహ్మాజీ రావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు చూచ నాలు చేశారు. విద్యార్థులు విద్యా సామర్థ్యాలను విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.రోజు మధ్యాహ్నం భోజనం అమలు, రోజు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని దగ్గరుండి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఉపాధ్యాయులు ముఖ హాజరు రోజు వెయ్యాలని, విద్యార్థుల హాజరును తప్పనిసరిగా రోజు వేయాలని ఉపాధ్యాయులు. లెషన్ ప్లాన్ డైరీని తప్పనిసరిగా రాయాలని, అకాడమిక్ క్యాలెండరు ప్రకారంగా సిలబస్ పూర్తి చెయ్యాలని, మరుగుదొడ్ల ఫొటోలు తీసే కార్యక్రమాన్ని వారానికి రెండు రోజులు వెల్ఫేర్ అసిస్టెంట్ స్కూల్స్‌లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు. సకాలంలో ఇన్ టైమ్, అవుట్ టైం స్కూల్ అటెండన్స్ యాప్ లో నమోదు చెయ్యాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.జోలాపుట్ జడ్పీ, ప్రాథమిక పాఠశాల, పనసపు ట్టు హై స్కూల్, లబ్బురు హై స్కూళ్లను ఆయన సందర్శించి పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తితో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులతోపాటు సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటక శాఖ సభ్యుడుగా కిల్లు రమేష్

**ట్రైకార్ సభ్యుడిగా కూడా కృష్ణారావు నియామకం**

**పాడేరు,సెప్టెంబర్24, ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవులకు టిడిపి,బిజెపి,జనసేన పార్టీలకు చెందిన నాయకులను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నామినేట్ పదవుల్లో పాడేరు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ సభ్యుడుగా ప్రభుత్వం నియమించింది.ఈయన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి టిడిపి పాడేరు టిక్కెట్ ఆశించగా చంద్రబాబునాయుడు పాడేరు టిడిపి టిక్కెట్ ప్రకటించి అనంతరం జరిగిన రాజకీయ సమీకరణలో ఈశ్వరి కి టిక్కెట్ కేటాయించారు. అయితే టిక్కెట్ ప్రకటించి ఈశ్వరికి టిక్కెట్ ఇవ్వడం తో ప్రభుత్వం ఏర్పడితే నామినేటెడ్ పదవీ ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే చైర్మన్ పదవీ కాకుండా డైరెక్టర్ పదవికి నామినేట్ చేశారు.అలాగే కూటమి ప్రభుత్వం: పదవులు పంపకాల్లో భాగంగా పాడేరు నియోజక వర్గానికి చెందిన బిజెపి మండల కన్వీనర్ కూడా కృష్ణారావును ట్రైకార్ డైరెక్టర్‌గా కూటమి ప్రభుత్వం నామినేట్ చేసింది.

## ఉత్తమ సమాజ నిర్మాణమే మానవతా ధ్యేయం

**గాజువాక,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేసిన సేవలలో భాగం గా మంగళవారం అనాధ శవం నకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక పోలిసు శాఖ మానవతా గాజువాక యూనిట్ సంయుక్తంగా సేవలలో భాగం గా మానవతా చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు మహిళా సబ్ ఇన్స్పెక్టర్ లంక సూర్యకళ వూట శ్రీనువాసరావు బలివాడ సత్యారావు శాంతి రథం రథసారధి కె.ఈశ్వరరా వు తదితరులు పాల్గొన్నారు. సేవలలో ఉత్తమం మానవత అని పలువురు ప్రశంసించారు.మానవతా సేవలు అజరామరమని కొనియాడారు చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ శాంతి రథం ఫ్రీజర్ అందుబాటులో ఉన్నాయని అలాగే సమాజంలో శాంతి ర్యాలీలు కూడా చేయగలగాలని మా సేవలు గాజువాక పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## జీవీఎంసీ సర్వసభ్య సమావేశం నేటికి వాయిదా

**- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో నేడు జరిగిన సర్వసభ్య( సాధారణ) సమావేశం బుధవారంకి(నేడు) వాయిదా పడినట్టు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల కౌన్సిల్ సమావేశ మందిరంలో జీవీఎంసీ సర్వసభ్య( సాధారణ) సమావేశం తిరిగి నిర్వహించడం జరుగునని తెలిపారు.

## పడాల శరత్ చంద్ర మృతిపై స్పీకర్ విచారం

**నర్సీపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జనసేన నాయకురాలు, మాజీ మంత్రి పడాల అరుణ కుమారుడు పడాల శరత్ చంద్ర అనారోగ్యంతో మృతి చెందడం పట్ల అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు అరుణ టీడీపీ పార్టీలో కలిసి పనిచేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

**గాజువాక,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**

గాజువాక నియోజకవర్గం కొత్తగాజువాక మండలం జీవీఎంసీ 67వ వార్డులో మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో కార్యదర్శి కాశీవిశ్వనాథం పేరున సభ్యత్వ నమోదు చేయడం జిగింది. ముఖ్య అతిధిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ఇంటింటికి వెల్లి సభ్యత్వ నమోదు చేసామని తెలిపారు. సభ్యత్వ నమోదు మొదటి విడత 25వ తేదీతో ముగుస్తుందని అన్నారు. 26 నుండి 30 వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందన్నారు. కనీసం 100 మందిని సాదారణ సభ్యత్వం చేసిన వారికి మాత్రమే క్రియాశీలక సభ్యత్వం పార్టీ తరపున ఇవ్వనున్నట్లు తెలిపారు. నాయకులు గంటా.బాలకృష్ణ, మధుసూదన్ మాస్టర్ , స్వాతి , అన్నపూర్ణ,ఆలపాటి .సత్యనారాయణ, గోవింద్ సింగ్ , రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు ప్రారంభం

**నర్సీపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :**

భగత్ సింగ్ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్ఎఫ్ జిల్లా ప్రెసిడెంట్ జి.గీతాకృష్ణ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోరాటాలతో పాటు విజ్ఞానం, వినోదం కూడా ఉండాలన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఈ రోజుల్లో ఆటలకు దూరమై ఫోన్లకి చాలా దగ్గర అవుతున్నారన్నారు. కాబట్టి విద్యార్థుల్లో వినోదాన్ని పెంచడానికి ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఎంతో మంది విద్యార్థులు మత్తుకు బానిస అవుతున్నారని, కావున ఇలాంటి అలవాటులకు విద్యార్థులు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించామన్నారు. ఎంతో మంది విద్యార్థులు వీడియో గేమ్స్‌తో పాటు ఫ్రీ ఫైర్ ఇతర ఆన్లైన్ గేమ్స్‌కి దగ్గరవుతున్న తరుణంలో ఆటలు ప్రాముఖ్యత తెలియజేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు రాజు, మోహన్, స్వామి, వరహాలు, భార్గవ్, విష్ణు, జై. కృష్ణ, రమణ, 300 మంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి

**-ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా గ్రీన్ పెట్రోలియం కోక్ నిల్వలు**

**-తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్**

**గాజువాక,సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :**



మింది నుంచి షీలా నగర్ టోల్ గేట్ వెళ్లే పోర్టు రహదారిలో సాన్వీరా అనే ప్రైవేటు యాజమాన్యానికి విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ కేటాయించిన స్థలంలో గోడౌన్స్ నిర్మించి గ్రీన్ పెట్రోలియం కోక్ (జిపిసి)నిల్వ చేసి పర్యావరణానికి, ప్రజలకు తీవ్ర ముప్పు వాటిల్లే విధంగా ఉన్న ఆ కంపెని అనుమతులు తక్షణమే రద్దు చేయాలని 68 వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష డిమాండ్ చేశారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం గుడివాడ అనూష మాట్లాడుతూ మింది, అక్కిరెడ్డిపాలెం గ్రామాలకు ఆనుకుని ఉన్న విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ భూమిలో ఉందని, ఈ గ్రీన్ పెట్రోలియం కోక్ అనేది చమురు శుద్ధి ప్రక్రియ ఉప-ఉత్పత్తి అయిన ఘనమైన నలుపు నాన్-రియాక్టివ్, నాన్-పేలుడు గుణం కలిగి ఉంటుందని, నీటిలో కరగని ఈ ఉత్పత్తి గోడౌన్‌లో భారీ మొత్తంలో నిల్వ ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల వాసులకు తీవ్ర దుమ్ము, వాయుకాలుష్యం కలుగుతోందన్నారు. దీనిపై నిపుణులను సంప్రదించగా దీని ద్వారా ఏర్పడే కాలుష్యం పీల్చడం వలన ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఇప్పటికే మింది, అక్కిరెడ్డిపాలెం, ఇతర చుట్టుపక్కల గ్రామాల్లో సుమారు 50 వేల మంది ప్రజలు ఇతర పరిశ్రమల కారణంగా భారీ కాలుష్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆయా గ్రామాల వాసులు శ్వాసకోశ సమస్యలతో వారి ఆరోగ్యం క్షీణిస్తుంది అన్నారు. ఇప్పుడు మరొక కాలుష్య కంపెనీని భరించే స్థితిలో ప్రజలు లేరని ఆమె స్పష్టం చేశారు. పైగా మింది, అక్కిరెడ్డిపాలెం తదితర గ్రామాల నుంచి వెళ్లే ప్రధాన డ్రైనేజీలపై సాన్వీరా గ్రూపునకు చెందిన గోడౌన్‌ను నిర్మించడంతో డ్రెయిన్‌లో మురుగునీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పైన వివరించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని, ఏ కోణంలో చూసినా పైన పేర్కొన్న గోడౌన్‌లో జీపీసీ నిల్వ చేసుకునేందుకు శాన్వీరా కంపెనీ అనుమతిస్తే చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కోలుకోలేని ఆరోగ్య సమస్యలకు గురవుతారని ఆమె స్పష్టం చేశారు. ధూళి, వాయుకాలుష్యాన్ని తీవ్రంగా వెదజల్లే ఈ కంపెనీ కార్యక లాపాలను నివారించడానికి జిల్లా కలెక్టర్,జీవీఎంసీ కమిషనర్, పోర్టు యాజమాన్యం సంబంధిత అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు. యాజమాన్యం మొండి వైకిరి విడనాడకపోతే ప్రజాఉద్యమం తప్పదని ఆమె హెచ్చరించారు.

## ఉద్రిక్తంగా జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

**(విశాఖపట్నం - ప్రభాత వార్త)**

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతికి పాల్పడిన మేయర్ వెంటనే రాజీనామా చేయాలని కూటమి నేతలు పట్టుబట్టారు. డిప్యూటీ మేయర్ తో పాటు ఆ పార్టీకి చెందిన బాణాల శ్రీనివాస్ పాల్పడిన అవినీతి బయల్పరిచి వారిపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఉద్రిక్త పరిస్థితిలో పడింది. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం ముగిసే వరకూ తీవ్ర గందరగోళంగా మారింది. మేయర్ రాజీనామాకు కూటమి కార్పొరేటర్లు డిమాండ్ చేసి మేయర్ పోడియం ను చుట్టుముట్టడంతో వై ఎస్సార్ సిపి నేతలు వాగ్వివాదం కు దిగడంతో గందరగోళ పరిస్థితి కౌన్సిల్ లో నెలకొంది. నగర పాలక సంస్థ మేయర్ రాజీనామా చేయాలంటూ కూటమి కార్పొరేటర్లు పట్టుపట్టడంతో కౌన్సిల్‌లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ముందుగా కౌన్సిల్ సమావేశం మొదలైన వెంటనే జీవీఎంసీలో వెలుగుచూసిన అవినీతి ఆరోపణలపై కూటమి కార్పొరేటర్లు ప్రశ్నలు సంధించారు. యూసీడీ నిధులలో మేయర్ హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్, కట్ట మూరి సతీష్?లు ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావులు అవినీతికి పాల్పడ్డరని విచారణ కోరుతూ డిమాండ్ చేశారు. పాలకవర్గం సమావేశం మొదలైన వెంటనే సీపీఎం నేత సీతారాం ఏచూరికి నివాళి అర్పించి సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సభలో జీరో అవర్ నడపాలని కార్పొరేటర్లు పట్టుపట్టారు. దీంతో సభలో ఒక్కసారిగా గందరగోళం మొదలైంది. అదే సమయంలో రఘురామ కృష్ణంరాజు, పంతం నానాజీలపై చర్యలు తీసుకోవాలంటూ ప్లకార్డులు పట్టుకొని కౌన్సిల్?లో వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ఎక్కడో జరిగిన సంఘటనలు పట్టుకొని ఈక్కడికి రావడంమెంటని జనసేన కార్పొరేటర్ల ఆకార్డులను తీసిపారేశారు. అనంతరం సీపీఎం కార్పొరేటర్ డాక్టర్ గంగారంతో సహా, వామపక్ష కార్పొరేటర్లు, వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తీర్మానం చేయాలంటూ నినాదాలు చేశారు. గతంలో చేసిన తీర్మానం ఏమైందని, దానిపై గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏం చేసిందంటూ తెలుగుదేశం కార్పొరేటర్లు ప్రతిగా మాటల దాడికి దిగారు. మేయర్ ని పదవిలో కొనసాగే హక్కు లేదు అంటూ డిమాండ్ చేశారు. ఈ గందరగోళ సమయంలోనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మేయర్ హరి వెంకట కుమారి పదవిలో ఉండే నైతిక హక్కు లేదంటూ మహిళా కార్పొరేటర్లు పోడియం వద్ద నిరసన తెలిపారు. మేయర్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టారు. మేయర్?గా తనపై విచారణ చేయవచ్చని ఆమె సమాధానం చెప్పినా, సభలో ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. ఈ క్రమంలోనే కమిషనర్ సంపత్ కుమార్ జోక్యం చేసుకుని జీవీఎంసీ స్పెషల్ ఆఫీసర్ హోదాలో కలెక్టర్ విచారణ చేయాలని వినతి పంపుతామని చెప్పారు. ఇలా తీవ్ర గందరగోళం మధ్య సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు మేయర్ హరి వెంకట కుమారి తెలిపారు. వెంటనే కూటమి కార్పొరేటర్లు జీవీఎంసీ కమిషనర్?ను కలిసి నగర పాలక సంస్థలో జరిగిన అవినీతి అంశాలుపై విచారణ చేయాలని వినతి పత్రం ఇచ్చారు. అలాగే మేయర్, డిప్యూటీ మేయర్?లు, వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్లు అవినీతి మీద విచారణ జరిపించాలని కూటమి కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. నిరసనలతో ప్రారంభమైన జివిఎంసి కౌన్సిలి సమావేశం ఆద్యంతం గందరగోళ పరిస్తిలో ముగిశాయి తిరిగి రేపటికి వాయిదా పడింది. కౌన్సిల్ సమావేశం ప్రారంభిస్తుండగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేవ్ స్టీల్ ప్లాంట్ అంటూ వైసీపీ కార్పొరేట్లు పెద్ద ఎత్తున నిరసన తెలియచేశారు. అంతేకాకుండా కూటమి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని వారంతా ధ్వజమెత్తారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ దళిత ప్రొఫెసర్ ఉమామేశ్వరరావు పై జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ దాడిని ఖండించి తక్షణమే అతని శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని వారంతా డిమాండ్ చేశారు.అలాగే ఏలూరులో జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ చించివేసి అవమానపరచిన ఉండి టిడిపి శాసనసభ్యులు రఘురామ కృష్ణం రాజును వెంటనే కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేయాలని నినదించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దళిత అధికారులపై,దళితులపై జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేసి అవమానపరచిన ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని వైసీపీ కార్పొరేటర్లు నినాదాలు చేస్తూ కోరారు. అనంతరం కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగా, జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మొదటిసారి హాజరైన సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్య నారాయణకి, గొల్ల బాబురావుకి, కుంభ రవిబాబుకి , రవీంద్ర బాబుకి, వరుదు కళ్యాణికి,దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తో పాటుగా జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్‌కు సభ్యులు ఘనంగా సత్కరించారు. చివరికి తీవ్ర గందరగోళం నడుమ కౌన్సిల్ సమావేశాన్ని మంగళవారానికి వాయిదా వేశారు.

## స్వచ్ఛతాహి సేవా 2024 నిజమైన సేవ కార్యక్రమం




మధురవాడ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

స్వచ్ఛతాహి సేవా 2024 శుభ్రత పాటించడమే నిజమైన సేవ అనే కార్యక్రమం క్రింద విశాఖ జిల్లాలో గల 7శాసన సభ నియోజకవర్గంలో 1గాజువాక ప్రాథమిక ఆరోగ్యకే ంద్రం పురుషోత్తపురం, మధురవాడ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లక్ష్మీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం కొబ్బరితోట పట్టణ ఆరోగ్య కేంద్రం ఇసుకతోట పట్టణ ఆరోగ్య కేంద్రం అక్కయ్యపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9గంటలనుంచి 6గంటల వరకు నిర్వహించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖ జిల్లా ఆసుపత్రులు సమన్వయ అధికారి సిఎంఒహెచ్ జివిఎంసి వారు టీచింగ్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ వారిని ఒక్కో వైద్య శిబిరం నందు 7గురు స్పెషలిస్ట్ వైద్యులను జనరల్ మెడిసిన్ గైనకాలజీ డెర మ్కటాలజీ, ఆర్తోపెడిక్ ఇఎన్‌టి జనరల్ డాక్టర్స్ స్టాఫ్ నర్స్ పారా మెడికల్ ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బందితో కూడిన మెడికల్ టీమ్స్‌ను నియమించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా మందులు ల్యాబ్ టెస్ట్స్ చేయడం జరిగింది సుమారుగా 2500మంది ఓపి సేవలు వినియోగించుకున్నారు. 157మంది కేజీహెచ్ ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. 7శాసనసభ నియోజకవర్గాలో 7గురు ప్రోగ్రాం అధికారులను సమన్వయ కర్తలుగా ఏఎంఒహెచ్ లను వివిధ స్పెషలిస్ట్ డాక్టర్స్ పట్టణ ఆరోగ్య కేంద్ర డా.శానిటరీ సూపర్వైజర్స్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఏఎస్ఎంఎస్ తదితరులు పాల్గొన్నారు.

## టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతగా విశాఖకు చెందిన పేరూరి లక్ష్మీసహస్ర



విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

విశాఖ నగరానికి చెందిన యంగ్ ఆర్టిస్ట్ 17వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెటయోటాద డ్రీమ్ కార్ ఆర్ట్ కంటెస్ట్‌లో విజేతగా నిలిచారు. టయోటాస్ మెమరీ కార్ పేరుతో రూపొందించిన ఆమె ఊహాత్మక సృష్టి 90దేశాలు ప్రాంతాలలో 712,845 ఎంట్రీల విశేషమైన పూల్ నుంచి టాప్ 26ప్రపంచ ఫైనలిస్టలలో ఆమె స్థానాన్ని సంపాదించుకుంది. 12-15ఏళ్ల విభాగంలో ఆమె సాదించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా ఆమెకు యూఎస్డీ 3వేల బహుమతి లభించింది. టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ ద్వారా ప్రారంభించబడిందని టికేయం ప్రాంతీయ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. పిల్లలను వారి డ్రీమ్ కార్లను ఊహించడానికి రూపొందించడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రారంభమైనప్పటి నుంచి 144దేశాలు ప్రాంతాల నుంచి 9.4మిలియన్లకు పైగా పిలలు పాల్గొన్నారన్నారు. 15ఏళ్లు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఈ పోటీని మూడు విభాగాలుగా విభజించామన్నారు. 7,8,11, 12-15ఏళ్లలోపు ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 26మంది విజేతలు ఎంపికయ్యారన్నారు.

## సెగ్మెంట్-ఫస్ట్ ఫీచర్లతో విండ్సర్

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఎంజి విండ్సర్ ధరలను రూ 13,49,800 వద్ద ప్రకటించిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశపు 1వ ఇంటెలిజెంట్ సి యు వి సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని మిళితం చేసి వినియోగదారులకు విలాసవంతమైన బిజినెస్-క్లాస్ అనుభవాన్ని అందిస్తుందని సి యు వి అత్యాధునిక ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన విలాసవంతమైన ఇంటీరియర్స్, భరోసాతో కూడిన భద్రత, స్మార్ట్ కనెక్టివిటీ, డ్రైవింగ్ సౌకర్యం అనేక హైటెక్ ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా మిస్టర్ సతీందర్ సింగ్ బజ్వా మాట్లాడుతూ ఎంజి విండ్సర్ దాని ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, ధర ద్వారా ప్రజలను ఎలక్ట్రిక్ వాహనాల జీవనశైలికి మారేలా ప్రోత్సహిస్తుందని, ఇది ఎలక్ట్రిక్ కార్లను కొనుగోలు చేయడానికి మరింత మంది వినియోగదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తులకు మారడాన్ని వేగవంతం చేస్తుందనడంలో మాకు ఎటువంటి సందేహం లేదన్నారు.

## 27న మీషో మెగా బ్లాక్‌బస్టర్ సేల్

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో మంగళవారం మెగా బ్లాక్‌బస్టర్ సేల్‌ను ప్రకటించిందని మీడియా ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న ప్రారంభం కానుందని ఈ పండుగ సీజన్‌లో భారతదేశం అంతటా వినియోగదారులకు అనేక సరసమైన ఎంపికలను అందించడానికి ఈ ఫెస్టివ్ సేల్ రూపొందించబడిందని 30 కేటగిరీలలో 20 లక్షల మంది విక్రయదారులు, 12 కోట్ల ఉత్పత్తుల జాబితాలతో, మీషో పండుగ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, సరసమైన ధరకు, దేశవ్యాప్తంగా దుకాణదారులకు సౌకర్యవంతంగా చేయడాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మీషో గోల్డ్ అనేది కస్టమర్‌ల పండుగు, సందర్భానుసారంగా ధరించే అవసరాలకు వెళ్లే గమ్యస్థానం, అధిక-నాణ్యత ఉత్పత్తులను అందిస్తోందని, సెప్టెంబర్ 2023లో ప్రారంభించినప్పటి నుండి మీషో గోల్డ్ వినియోగదారులకు అందుబాటులో ఉండే యాక్సెసిబిలిటీ, అందుబాటు ధర, అధిక-నాణ్యత ఉత్పత్తుల శ్రేణిని మెరుగుపరచడం ద్వారా షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచిందన్నారు.


ప్రభాత వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

కోటవురట్ల, ఎస్.రాయవరం, పాయకరావుపేట, రావికమతం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో
30-09-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్
కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు,
ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312


## నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం



అగనంపూడి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం శాంతినగర్ కాలనీలో బుధవారం నుంచి ఈనెల 29వరకు పవిత్రోత్సవాలు జరుగును,, విశేష మైన కార్యక్రమాలు 26వ తారీఖు సాయంత్రం 7గంటలకి వసుంధరా దేవి వారి శిష్య బృందముతో సంగీత కచేరి 27వ తారీఖు సాయంత్రం 5గంటలకు లక్షకుంకుమార్చన జరుగును. శనివారం సాయంత్రం 6గంటలకు లక్ష తులసి పూజ జరుగును. శనివారం తమ గృహముల నుంచి తులసి దళములు తీసుకు రావలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అలాగే గ్రామ ప్రజలు పాల్గొనవలసిందిగా ఆలయ ధర్మకర్త ఈకే చారి దంపతులు కోరుచున్నారు.

## ఆకస్మకంగా కొండయ్యవలస సచివాలయం పరిశీలించిన జిల్లా ఆర్డీఓ

అగనంపూడి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు కొండయ్యవలస గ్రామం సచివాలయం కు విశాఖ ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ గాజువాక ఎమ్మార్వో తోట శ్రీవల్లి ఆకస్మకంగా సందర్శించి రికార్డ్సు పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ల్యాండ్ పుల్లింగ్ కేసులపై ఇన్చార్జిగా భూములు పరిశీలిస్తున్నామని ఈ పరిధిలో ప్రభుత్వ బిల్డింగ్స్ ఖాళీగా ఉన్నట్లుయితే వాటిని పరిశీలించి సచివాలయా ల్లో నిర్మాణానికి చేపట్టవలసిందిగా సచివాలయం అడ్మిన్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సీనియర్ సిటిజన్స్‌కి ఎటువంటి సమస్యలు ఉన్న నన్ను నేరుగా కలవచ్చని అన్నారు. త్వరలో ఫార్మసిటీ లైఔట్ పరిశీలిస్తామని అన్నారు.సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. తోట శ్రీవల్లి మాట్లాడుతూ అగనంపూడి ఇసుక డిపో ఖాళీ అయినందున అస్థలము స్టీల్‌ప్లాంట్ కి హ్యాండ్ ఆవర్ చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం కొత్తవారికి పెన్షన్ త్వరలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని కావున సచివాలయంలో ఎటువంటి పెండింగ్ లేకుండా డెత్ సర్టిఫికేట్ లీగల్ హైయిర్ సర్టిఫికేట్లు ఎమ్మార్వో కార్యాలానికి పంపించాలని కోరారు. ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రైతు బజార్ కిఎర్రదెబ్బలు వద్దా స్థలం కేటాయించినప్పటికీ జాప్యం జరుగుతుందని ఎర్రదెబ్బలు వద్ద సుమారు 17ఎకరాలు స్థలము గురుకులానికి ఇవ్వడం జరిగింది. కోత్తూరు పాఠశాలలో దొంకాడ పాఠశాలు ఖాళీగా ఉన్నాయని వాటిని సచివాలయాలుగా ఉపయోగించాలని కోరారు. 4వేల రూపాయలు లోపే పెన్షన్ వస్తుందని కావున స్టీల్‌ప్లాంట్ లో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కూడా తెల్లరేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. 85వార్డు తెలుగు యువత అధ్యక్షులు బందారు చందు రమేష్ టిడిపి సీనియర్ నాయకులు పలక అచ్యుతరావు కొండయ్యవలస సచివాలయ అడ్మిన్ మళ్ళా కోమల సచివాలయం వివిధ శాఖల కార్యదర్శి ఎం పరమేశ్వరరావు, కె లావణ్యకె రాంబాబు, ఎం జయలక్ష్మీ జి వరలక్ష్మీ పాల్గొన్నారు.


### నామినేటెడ్..కార్పోరేషన్ చైర్మన్ పదవుల్లో

## అల్లూరి జిల్లాకు కూటమి ప్రభుత్వం మొండి చెయ్యి

**నిరాశతో ఉన్న పాడేరు, అరకు నియోజకవర్గాల కూటమి నేతలు -పర్యాటక శాఖ కార్పోరేషన్ డైరెక్టర్‌గా కిల్లు రమేష్‌నాయుడు : ట్రైకార్ డైరెక్టర్‌గా కూడా కృష్ణారావు నియామకం**

పాడేరు,సెప్టెంబర్24,ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పభుత్వం ఎట్టికేలకు వివిద కార్పోరేషన్, డైరెక్టర్ పదవులను భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తొలివిడత జాబితా 99 మందికి వివిద కార్పోరేషన్లకు చైర్మన్లలను, ఆయా కార్పోరేషన్‌ల్లో డైరెక్టర్ నామినేటెడ్ పదవుల్లో నియమించారు. అయితే తొలివిడత జాబితాలో మాత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న పాడేరు, అరకు, రంపచోడవరం నియోజక వర్గాలకు మొండిచెయ్యి కూటమి ప్రభుత్వం చూపిసించిందనే చెప్పాలి. పాడేరు నియోజకవర్గం పాడేరుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాడేరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా టిక్కెట్ ప్రకటించి తర్వాత జరిగిన రాజకీయ సమీకరణలో భాగంగా టిక్కెట్ మార్పు చేసిన కిల్లు వెంకట రమేష్‌నాయుడుకు ఎపి టూరిజం డవలాప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. అయితే ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు కిల్లువెంకటరమేష్ నాయుడుకు కార్పోరేషన్ చైర్మన్ పదవి దక్కుతుందని ఆశగా ఎదురు చూసారు. అయితే పర్యాటక అభివృద్ధి శాఖ కార్పోరేషన్ సభ్యుడుగా కూటమి ప్రభుత్వం నామినేట్ చేయడంతో కొంత నిరాశే. అలాగే ట్రైకార్ కార్పోరేషల్ చైర్మన్ పదవి పోలవరంకు చెందిన బొరగం శ్రీనివాసులను నామినేట్ చేస్తూ ఈ కార్పోరేషన్ డైరెక్టర్‌గా బిజెపికి చెందిన కూడా కృష్ణారావును కూటమి ప్రభుత్వం నామినేట్ చేసింది, తొలివిడత ప్రకటించిన వివిద కార్పోరేషన్ చైర్మన్ పదవుల్లో అల్లూరిసీతారామరాజు జిల్లాకు కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపించడంతో కార్పోరేషన్ చైర్మన్ పదవులకు, డైరెక్టర్ పదవుల కోసం ఎదురు చూస్తున్న తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులకు మాత్రం నిరాశ అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో పాడేరుకు చెందిన శతక బుల్లిబాబుకు ట్రైకార్ చైర్మన్‌గా నియమించింది. ఈ సారి కూడా కూటమి ప్రభుత్వం పాడేరు, లేదా అరకు నియోజకవర్గాలకే కేటాయిస్తుందని ఊహించుకున్న నేతలకు పోలవరం ప్రాంతానికి ట్రైకార్ చైర్మన్ పదవి కేటాయించడంతో ఈ ప్రాంత నేతలు కూటమి తీసుకున్న నిర్ణయానికి అసంతృప్తిగనే ఉన్నట్టు తెలుస్తోంది. మొక్కుబడిగా పాడేరు నియోజకవర్గానికి టూరిజం కార్పోరేషన్ సభ్యులుగా కిల్లు వెంకట రమేష్‌నాయుడును, ట్రైకార్ సభ్యులుగా కూడా కృష్ణారావును నామినేట్ చేసి చేతులు దులుపుకున్నట్టుగా ఉంది. నామినేటెడ్ చైర్మన్ పదవుల కోసం అరకు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, దొన్నుదొర, ఇతర సీనియర్ నాయకులు, అలాగే పాడేరు నియోజక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, సీనియర్ నాయకులు బొర్రా నాగరాజు, కొట్టగుల్లి సుబ్బారావు, కిల్లు వెంకటరమేష్‌నాయుడు, ఎంవివి ప్రసాద్, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మహిళా సీనియర్ నాయకురాలు బొర్రా విజయరాణి, వంజంగి కాంతమ్మ, సల్లంగి లక్ష్మణరావు తదితరులు నామినేటెడ్ పదవుల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉండగా పాడేరు జనసేన పార్టీ అసెంబ్లీ టిక్కెట్ రేసులో ఉన్న డాక్టర్ వంపూరు గంగులయ్య పొత్తుల్లో భాగంగా సీటు కోల్పోవడంతో కార్పోరేషన్ చైర్మన్ పదవి వస్తుందని ఆశగా ఉన్నారు. అయితే తొలివిడత కార్పోరేషన్ చైర్మన్ పదవుల్లో ఎవరికీ చైర్మన్ పదవులు దక్కక పోవడంతో అందరిలో ఆయా పార్టీల అధిష్టాణం ఏ నిర్ణయాలు తీసుకుంటుందో నంటూ ఉత్కంఠగా ఉన్నారు. తొలివిడత జాబితాలో పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల కూటమి నేతలకు పదవులు దక్కకపోవడంతో రెండో విడత జాబితాలో ఖచ్చితంగా కార్పోరేషన్ చైర్మన్ పదవులు దక్కుతుందనే గంపెడు ఆశతో ఉన్నారు.అయితే కూటమి ప్రభుత్వం రెండో విడత జాబితాలో అల్లూరి జిల్లాకు ఎంతవరకూ ప్రాధాన్యత ఇస్తుందో వేచిచూడాల్సి ఉంది.



## మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (ఆడ) కోర్సులకు కొరకై అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు

మధురవాడ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కమిషనర్ వైద్య ఆరోగ్య శాఖ విజయవాడ ఏపీ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ప్రిన్సిపాల్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం (ఆడ) విశాఖపట్నం వారి ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ ప్రైవేటు శిక్షణా కేంద్రములలో మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్స్ (ఆడ) కోర్సునకు ప్రవేశాల కొరకైఅర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరడమైంది దీని నిమిత్తం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించుటకు దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ ఈనెల 30వ తారీఖుగాను పూర్తి వివరాలు ప్రభుత్వ వెబ్ సైట్ హెచ్‌టిటిపి://డిఎఫ్‌డబ్ల్యు.ఏపి.నిక్.ఇన్ నందు పొందు పరచ్చడమైనదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వరరావు తెలిపారు.

## ఆన్‌ట్రాక్ టిఎం హెడ్‌ఫోన్‌లను డైసన్ పరిచయం చేస్తోంది

విశాఖపట్నం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

డైసన్ తన మొదటి అధిక విశ్వసనీయత ఆడియో ఓన్లీ హెడ్ ఫోన్‌లు భారతదేశం డైసన్ ఆన్‌ట్రాక్ టిఎం హెడ్‌ఫోన్స్ అంబాసిడర్ మ్యూజిక్ ఐకాన్ బాద్‌షాతో పాటు చీఫ్ ఇంజనీర్ జేక్ డైసన్ న్యూఢిల్లీ లో నిర్వహించిన విడుదల కార్యక్రమంలో ఉత్పత్తిని పరిచయం చేశారు. బెస్ట్ ఇన్ క్లాస్ నాయస్ క్యాన్సిలేషన్ అందిస్తాయి.ఐటర్ క్యాప్స్ ఇయర్ కుషన్ ల కోసం 2వేలు పైగా కస్టమైజ్ చేసుకోదగిన కలర్ కాంబినేషన్‌తోప్రతి ఇయర్ కుషన్ ఉన్నతమైన సౌలభ్యాన్ని అకౌస్టిక్ సీల్ కోసం అల్ట్రా సాఫ్ట్ మైక్రోఫైబర్‌తో హై గ్రేడ్ ఫోమ్‌తో రూపొందించారు. జేక్ డైసన్ చీఫ్ ఇంజనీర్ భారతదేశంలోని ప్రజలు హైక్వాలిటీ ఆడియో డిజైన్ స్టైల్ కోసం డైసన్ పనితీరును ప్రశంసిస్తున్నారు. డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు బెస్ట్ ఇన్ క్లాస్ ఆటోమేటిక్ నాయిస్ క్యాన్సిలేషన్ అసాధారణమైన సౌండ్ క్వాలిటీ వినియోగదారులకు రోజంతా సౌకర్యాన్ని అందిస్తాయి హెడ్‌ఫోన్ అంబాసిడర్ బాద్‌షా మాట్లాడుతూ డైసన్ ఆన్‌ట్రాక్ టిఎం హెడ్‌ఫోన్‌ల ప్రారంభ వినియోగదారులలో ఒకరిగా వాటి అసాధారణమైన ధ్వని నాణ్యత వినూత్న డిజైన్ రోజంతా సౌకర్యంగా ఉన్న అవకాశాలను చూసి నేను నిజంగా ఆశ్చర్యపోయాను. ఇది 40డెసిబుల్ వరకవు అవాంఛిత వాయస్ ను క్యాన్సిల్ చేసేందుకు మేలైన మెటీరియల్‌ష జాగ్రత్తగా డిజైన్ చేయబడిన ఇటర్నల్ జ్యామితితో మిళితం అవుతుంది.

## 'న్యూ న్యూ యు' క్యాంపెయిన్‌తో మ్యాక్స్ ఫ్యాషన్

ఆరిలోవ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

దుబాయ్‌కు చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ యొక్క ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఇప్పుడు 'న్యూ న్యూ యు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపెట్టిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రఖాత నటి, స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పట్టడానికి సిద్ధమైందని ఈ క్యాంపెయిన్ ద్వారా పునరుద్ధరించబడిన ఆత్మవిశ్వాసాన్ని ప్రధానంగా చాటి చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పండుగ వేడుకలు లేదా స్నేహ పూర్వక కలయిక కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశారని, ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్ కు అద్భుతంగా నప్పే స్టైల్‌ని హైలెట్ చేశారని, ఈ స్టైలిష్ కలెక్షన్‌ను వినియోదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ, స్టైల్ ఐకాన్ చాలా అవసరమని అందుకే కల్కి కేక్లాతో తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా పల్లివి పాండే మాట్లాడుతూ మేము మాక్స్ ఫ్యాషన్‌లో అద్భుతమైన మార్పు ప్రయాణాన్ని కోరుకుంటున్నామని, అందుకే 'న్యూ న్యూ యు' క్యాంపెయిన్‌ని ప్రారంభించామని, ఈ ప్రచారం నిరంతరం అభివృద్ధి చెందుతూ సరికొత్త కలెక్షన్లు తీసుకొచ్చేందుకు మాకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

### కూనవరం మండలాన్ని యూనిట్‌గా చేస్తూ

## వరద నష్ట పరిహారం అందించాలి..!

**తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఎం మండల ప్రజాప్రతినిధులు**

కూనవరం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



కూనవరం మండలంలోని పెదార్కూర్, కూటూరు, చూచిరేవుల గూడెం సచివాలయ పరిధిలోని గ్రామాలకు సైతం వరద నష్ట పరిహారం అందించాలని మండల ఎంపిపి ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య, ప్రజాప్రతి నిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్‌కు మంగళవారం రోజున వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరదలు, భారీ వర్షాల కారణంగా మండలంలో కొన్ని సచివాలయాలు పరిధిలోని గ్రామాలకు వరద నష్ట పరిహారం అందించనున్నారని అంటూ మండలాన్ని యూనిట్‌గా చేసుకుని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలకు వరద నష్ట పరిహారం అందించాలని అన్నారు. మండలంలోని గ్రామాలన్నీ శబరి, గోదావరి పరివాహక ప్రాంతాలను ఆనుకుని ఉన్నాయని, చిన్నపాటి వరదలకు సైతం రహదారుల దిగ్బంధం అవుతున్నాయని, వరదలు, భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వరద నష్ట పరిహారం క్రింద మండలంలోని అన్ని కుటుంబాలకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఎంపిటిసి జయసుధ, సర్పంచ్‌లు బొగ్గా వెంకమ్మ, నాగమణి, మండల సిపిఎం కార్యదర్శి పాయం సీతా రామయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, ఆవుల మురళీ, ఉపేంద్ర, బాబు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు : ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



చిన్నారుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే తమ స్కూల్లో వివిధ పద్ధతుల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎంవిపి కాలనీలో గల సెవెన్త్‌డే హైస్కూల్ ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం స్కూల్లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు, వారిలో దాగిఉన్న ప్రతిభను బయటికి తీసేందుకు, సాంప్రదాయాలను తెలియచేసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. దీనిలో భాగంగా పలువురు విద్యార్థులు భగత్‌సింగ్, డాక్టర్, నెహ్రూ, మహాత్మాగాంధీ జి.సుభాష్‌చంద్రబోష్, ఆర్మీ, నేవీ ప్రాధాన్యత గల విభాగాలను తెలియచేస్తూ విచిత్ర వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారని ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ తెలిపారు. దీనిలో డాక్టర్, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోష్ తదితర వేషధారణలు మురిపించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయి నులు షోహిని, పెరీలా, వాణి, స్కూల్ అడ్మిన్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గానగంధర్వుడు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి



జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

పండితారాధ్యుల స్వర్గీయ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం నాల్గో వర్ధంతి కాంచీపురం సత్యానగర్ యూత్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కబ్బడి కోచ్, రైల్వే టిటి, కబ్బడి శ్రీను, దొండపర్తి ఎస్పీబాలు అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్గొని ఎస్పీబాలు సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరో హీరోలకు తన గాత్రంతో మధుర గీతాలు ఆలపించి అందరి మనసులలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం వర్మ ఆప్టికల్స్ వాసు, వెంకీ, సాయి, సంతోష్, శ్రీను, శంకర్, మురళీ, జి.వి.రమణ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## 41వ వార్డు సమస్యల పరిష్కారానికి కమిషనర్ హామీ

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలోని 41వ వార్డు ఉన్న పలు సమస్యలపై మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్‌కు మంగళవారం ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రంను అందచేసారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీధి దీపాలు వెలగకపోవడం, వృద్ధులు, మహిళలు, పాదచారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సుబ్బలక్ష్మీనగర్ మెయిన్‌రోడ్డులో ఉన్న డ్రెయిన్ పూడికవలన వర్షాకాలంలో పొంగి రోడ్డుమీదకి నీరు ప్రవహిస్తుందన్నారు. అందువలన పూడికలు వెంటనే తొలగించాలన్నారు. అంతేకాకుండా వానిటేషన్ మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు త్వరితగతిన పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు.

## కూటమి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన



జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 55వ వార్డు ఎల్లబిల్లి వీధిలో రాష్ట్ర తెలుగుమహిళా అధికార ప్రతినిధి డా.ఈతల పాక సుజాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంను పురస్కరిం చుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం అమలుచేసిన పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జాషువానగర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై కమిషనర్‌కు వినతి

జగదాంబ, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల 51వ వార్డు మారియట్ హోటల్ నుంచి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు రోడ్డు వెడల్పు కోసం ఉన్న అంబేద్కర్ కాలనీ వాసులు టిడిఆర్ కోసం, అలాగే కళింగ నగర్, వెలమ చెట్టువీధి, ఉడాకాలనీ, మహత్ కాలనీ, గాంధీనగర్, చిట్టిబాబుకాలనీ వీధుల్లో సిసి రోడ్లు, కాలువలు, గాంధీనగర్ గెడ్డల నిర్మాణం కోసం జివిఎంసి కమిషనర్‌కు స్థానిక కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ వినతిపత్రంను అందచేసారు. దీనిపై కమిషనర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎపిఐఐసి స్థలాన్ని పరిరక్షించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

పెందుర్తి మండలం గుర్రంపాలెం పరిశ్రమల ఏర్పాటు కోసం ఎపిఐఐసికి కేటాయించిన స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా ఫిర్యాదుల వేదికలో జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్‌కు వినతిపత్రం అందచేసారు.స్థానికులకు మాకు ఇక్కడ పరిశ్రమలు, వేర్ హౌసింగ్‌లలో ఉద్యోగ వకాశాలు కల్పిస్తామని సంంధిత యాజమాన్యాలు హామీ ఇచ్చారని, కొంత మందిని విధుల్లోకి తీసకున్నారన్నారు. మరికొన్ని పరిశ్రమలు, వేర్ హౌసింగ్ నిర్మాణాలంకు సిద్ధమవుతున్నాయన్నారు. దీని నిమిత్తం భారీ వాహనాల రాకపోకలకోసం ఎపిఐఐసి వేస్తున్న రోడ్డును ఆక్రమించి అడ్డంగా మొక్కలు వేసి స్థానిక గు ర్రంపాలెం సర్పంచ్ ఈ స్థలాన్ని ఆక్రమించినట్లు ఆరోపిస్తు కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుని, రోడ్డు నిర్మించి పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశం కల్పించాలన్నారు.

## మరుపల్లి వద్ద రోడ్డు ప్రమాదం..



- ఏడుగురికి గాయాలు

గజపతినగరం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : మండలంలోని మరుపల్లి ఓలం కంపెనీ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం విజయనగరం వైపు నుంచి వస్తున్న లారీ, రామభద్రపురం నుంచి వస్తున్న వ్యాన్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, మరో నలుగురు స్వల్పంగా గాయాలతో బయటపడ్డారు. గాయపడ్డ వారిని 108 వాహనంలో విజయనగరం కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హుటాహుటిన గజపతినగరం సిఐ రమణ, ఎస్ఐ లక్ష్మణరావు ప్రమాద స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సంఘటనపై కేసు నమోదు చేశారు.

## సరాయివలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



మక్కువ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : పొలం పిలుస్తోంది కార్యక్రమం సరాయివలస రైతు సేవ కేంద్రంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఇందులో రబిలో 2023-24లో తీసిన మట్టి పరీక్షలు ఫలితాలను రైతులకు తెలియజేసి నేతలను సారవంతం చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించటం జరిగింది. రైతులు కొంతమేర రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వేసుకోవటం వల్ల నేల ఆరోగ్యం పెంపొందించుకోవచ్చన్నారు. ప్రస్తుత వరి పంటను ఆశించే పొడతెగులును నివారణకు ఒక ఎకరానికి ప్రొఫిక్ కోనజాల్ 250 మిల్లి గ్రాములు, అగ్గి తెగులు నివారణకు ట్రైకోనజోల్ 1230 గ్రామాలకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం రైతులతో కలిపి క్షేత్ర పరిశీలన చేసి తెగుళ్ళను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం : కిలారి రవి



సాలూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : సాలూరు పట్టణ ఆరో వార్డు టిడిపి కోఆర్డినేటర్ కిలారి రవి తెలుగుదేశంపార్టీకి ఎన్నో సేవలు అందించి మొన్న జరిగిన ఎన్నికల్లో ఎంతో కష్టపడి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎమ్మెల్యేగా గెలుపొందడంలో ఎంతో కీలకపాత్ర వహించారు. అలాగే మంగళవారం కిలారి ఆధ్వర్యంలో ఆ వార్డులో మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చే పథకాలు ఇంటింటికి తెలియజేస్తూ కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.ఆదిబాబు ఇంకా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేజేరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



బాడంగి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : రేజేరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పాల్గొని ప్రసంగించారు. రైతు ముంగిట్లో వ్యవసాయ అనుబంధ శాఖల సేవ లందించేలా ప్రభుత్వం ఈ పొలం బడి పిలుస్తోందని కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రసాయ ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేసేలా వ్యవసాయ శాఖ ప్రణాళికలతో రైతులకు చేరువ చేయాలని తెలిపారు. వ్యవసాయ ఎడిఎ మజ్జి శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ వ్యవసాయంలో కూలీల బెడద లేకుండా యంత్రిక విధానాలు అవలంబించాలని డ్రోన్ సహాయంతో పురుగ ఉమందులు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.శిరిష, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైస్ ఎంపిపి బి.రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబు, బొంతు త్రినాద్, బొమ్మి జగన్నాథనాయుడు, గుళిపల్లి రాము పాల్గొన్నారు.

## సివిల్ సప్లయి డైరెక్టర్‌గా గద్దె బాబూరావు



చీపురుపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గద్దే బాబూరావుకు నామినేటెడ్ పదవి దక్కింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేట్ పదువుల జాబితాలో గద్దెబాబూరావు స్థానం లభించడం పట్ల తెలుగుదేశంపార్టీ వర్గాల హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సమక్షంలో పార్టీలో చేరిన గద్దెబాబూరావు 1991లో జరిగిన ఆర్ఇసిఎస్ ఎనినకలో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో తనవంతుగా కృషి చేసి పార్టీ గెలుపునకు తోడ్పడ్డారు. ఈ సందర్భంగా గద్దేబాబూరావు మాట్లాడుతూ సివిల్ సప్లయి విభాగంలో జరుగుతునన అక్రమాల పట్ల దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవిని ఇచ్చిన చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్ పట్ల భరోసా పెరిగింది



రామభద్రపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : భవిష్యత్ పట్ల ప్రజలకు భరోసా ఏర్పడేలా ప్రభుత్వం పని చేస్తుందని పేదల ఇళ్లల్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్రంలో సంతృప్తికర పాలన అందిస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. రామభద్రపురం మండల కేంద్రంలో మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సంక్షోబం నుంచి సంక్షేమం వైపు నడుస్తుందని ఇది మంచి ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర రాష్ట్రం సంక్షేమ అభివృద్ధి పథంలో తీసుకెళ్తారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమంపై స్టిక్కర్లు ఇచ్చి కరపత్రాలు ప్రతి ఇంటింటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్. ఈశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి అమిటి తిరుమలప్రసాద్ పంచాయతీ ఈవో అంగన్వాడీ టీచర్లు డ్వాక్రా మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాది రైతుల పక్షపాతి ప్రభుత్వం : ఎమ్మెల్యే కిమిడి



మెరకముడిదాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : తమది రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతులకు మేలు చేకూర్చే విధంగా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. గరుడబిల్లి, శాతంవలస గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు ఉద్యానశాఖ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సమకాలనీన సమాచారం అందించి అదిక పంట దిగుబడి సాధించే విధంగా సహయ సహకారాలు అందించాలని కోరారు. తమ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిందని ఈ వంద రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా ఎంతో చాకచక్యంగా విజయవాడ వరదలు బారి నుంచి ప్రజలను తమ ప్రభుత్వం రక్షించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యనవనశాఖ అధికారులు, శాస్త్రవేత్త లక్ష్మణ్, ఏడిఎ చీపురుపల్లి ఎస్.కోటేశ్వరరావు, చీపురుపల్లి హెచ్.ఒ చంద్రశేఖర్, ఎఫ్‌టిసి ఏటిటి సంగీత, మండల వ్యవసాయాధికారి జి.శ్రావణితేజ, తెలుగుదేశం నాయకులు కె.త్రిమూర్తుల రాజు, కోట్ల మోతీలాల్‌నాయుడు, తాడ్డి సన్యాసినాయుడు, జనసేన నాయకులు విసిరిగి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మనబడి మనతోట పథకం



కురుపాం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : పాఠశాలలకు ఆకుకూరలు, కూరగాయల విత్తనాల పంపిణీ చేసి మనబడి మనతోట పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశాలు మేరకు కురుపాం మండలంలో 144 పాఠశాలలకు ఆకుకూరలు, కాయగూరులు విత్తనాలు పంపిణీ చేశారు. మనబడి మనతోట పథకంలో భాగంగా పాఠశాలలో ఖాళీ ప్రదేశంలో విత్తనాలు నాటి తద్వారా విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందివ్వాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కాబట్టి మండంలో అన్ని పాఠశాలలో బడి తోటను పెంచి పిల్లలకు గ్రామంలో గల అంగన్వాడీలో గల పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని దీని ప్రదాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ వివిధ పాఠశాల ప్రదానోపాధ్యాయులు మండల రిసోర్స్ కేంద్రంలో విత్తనాలను పంపిణీ చేశారు.

## ఈనెల 26న గ్రామ సందర్శన

రామభద్రపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని గొల్లలపేట గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఒ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, సిబ్బంది హాజరు కావాలన్నారు.

## బంగార్రాజుకు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవి

- నియోజకవర్గ టిడిపిలో సంబరాలు - చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బంగార్రాజు



నెల్లిమర్ల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త : టిడిపి సీనియర్ నేత, ఆ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజుకు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవి లభించింది. టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి పార్టీ పటిష్టం చేసి ఎంఎల్ఎ టిక్కెట్‌ను ఆశించి చివరి నిముషంలో పొత్తుల్లో భాగంగా టిక్కెట్‌ను త్యాగం చేసిన బంగార్రాజుకు పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి జాబితాల్లోనే రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవిని కట్టబెట్టి తగిన గుర్తింపునిచ్చారు. ఎంఎల్ఎ టిక్కెట్ త్యాగానికి గుర్తింపుగా బంగార్రాజుకు ఈ పదవి లభించినట్లు భావిస్తున్నారు. బంగార్రాజుకు రాష్ట్ర స్థాయి మార్క్‌ఫెడ్ చైర్మన్ పదవి రావడం పట్ల బంగార్రాజుతో పాటు ఆయన సోదరుడు కర్రోతు సత్యనారాయణ, నియోజక వర్గంలోని నాయకులు, కేడర్ సంబరాలు చేసుకుంటున్నారు. తనకు పదవినిచ్చిన సిఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు ఇతర పార్టీ పెద్దలకు బంగార్రాజు కృతజ్ఞతలు ప్రకటించారు. 1983లో పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి టిడిపిలోనే కొనసాగుతున్న బంగార్రాజు భోగాపురం మండలంతో పాటు నియోజక వర్గంలోని ఇతర మండలాల్లో కూడా పార్టీ పటిష్టతకు కృషి చేశారు.భోగాపురం మండల ఎంపిపిగా, పోలిపల్లి సొసైటీ చైర్మన్‌గా వ్యవహరించిన ఆయన ఎన్నికలకు ఏడాది ముందు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవిని కూడా నిర్వర్తించారు. అధినాయకులకు విధేయుడుగా, నియోజకవర్గంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆత్మీయుడుగా కొనసాగుతూ నిత్యం భరోసాగా నిలుస్తున్న బంగార్రాజుకు రాష్ట్ర స్థాయి పదవి లభించడం సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది. ఏడాదికి పైగా టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి ఎంఎల్ఎ టిక్కెట్‌ను ఆశించిన బంగార్రాజు రాష్ట్రంలో ఏర్పడిన టిడిపి,జనసేన పొత్తుల కారణంగా చివరిక్షణంలో టిక్కెట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. దీనికి బంగార్రాజు అభిమానులు, కేడర్ తీవ్ర మనస్థాపానికి గురయినప్పటికి బంగార్రాజు ఆత్మస్థైర్యంతో నిలబడి అధినాయకుడు చంద్రబాబు నాయుడు మాట వేదవాక్కులా భావించి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిక్కెట్ పొందిన లోకం నాగమాధవి గెలుపునకు అవిశ్రాంతంగా కృషి చేశారు.ఆయన ఓర్పు, సహనం ఆయనకు అత్యున్నత స్థాయి పదవి లభించడానికి మార్గం సుగమం చేసినట్లయింది. రాష్ట్ర స్థాయిలో తొలి జాబితాలో బంగార్రాజుకు అవకాశం దక్కడంతో పాటు ఈ జాబితాలో చోటు సంపాదించిన వారిలో విజయనగరం ఉమ్మడి జిల్లా నుంచి బంగార్రాజు ఒక్కడే ఉండడం ఆయనకు దక్కిన గౌరవాన్ని మరింత ఇనుమడింప జేసింది.

## రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ చైర్మన్‌గా తమ్మిరెడ్డి శివశంకర్‌కు శుభాకాంక్షలు



బలిజిపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఎస్ఎంఇ చైర్మన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా తమ్మిరెడ్డి శివకుమార్‌ని శుభాకాంక్షలు తెలియజేస్తూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజవర్గ పిఒసి అయినటువంటి ఆదాడ మోహనరావు, పార్వతీపురం నియోజవకర్గ నాయకులు పిన్నింటి జై.కృష్ణ, రెడ్డి కరణ, బలిజిపేట మండల నాయకులు రఘు మండల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## హామీల అమలుతో ప్రజలకు చేరువ : మాజీ సర్పంచ్



గుర్ల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : హామీలో ఇచ్చిన ప్రతి అంశాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని పున్నపరెడ్డిపేట గ్రామ మాజీ సర్పంచ్ పున్నపరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం గ్రామంలో కార్యకర్తలతో పర్యటించి ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల హామీలు అమలపై కరపత్రాలు అందజేసి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే మెజారటీ హామీలను నెరవేర్చి ప్రజలకు చేరువ్యామని వివరించారు. అయిదేళ్ళ వైసిపి ప్రభుత్వ విధ్వంసకర పాలనపై ప్రజలు భయం, కసి, కోపంతో ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు కూటమి ప్రభుత్వంపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని చంద్రబాబునాయుడు తప్పనిసరిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఒకేసారి వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు హర్షణీయం



శృంగవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మూడు వేల నుంచి నాలుగు వేల వరకు ఒకేసారి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడం హర్షణీయమని ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కిందని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని బొడ్డవర గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మెగా డిఎస్సీ పై తొలి సంతకం చేసి నిరుద్యోగుల భవిష్యత్‌కు శ్రీకారం చుట్టారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులను ఆయన భరోసా కల్పించారని ఆమె తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని ఆమె విమర్శించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వందరోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం ఎస్.కోట ప్రభుత్వ హై స్కూల్ క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే కోళ్ళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి





గరివిడి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామానికి చెందిన రెడ్డి నవీన్‌కుమార్ (31) అనే యువకుడు ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ప్రమాదంలో దుర్మరణం చెందారు. కొండ లక్ష్మీపురం నుంచి బైకుపై గరివిడి వైపు వెళుతున్న నవీన్‌కుమార్‌కి ఎదురుగా గరివిడి నుంచి చీపురుపల్లి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు మోడల్ కళాశాల సమీపంలో బలంగా ఢీ కొంది. ప్రమాదంలో గాయపడిన నవీన్‌కుమార్‌ని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకై తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వలన ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. మృతుడు కుటుం బీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ కార్యక్రమానికి గైర్హాజరైన ఎంఇఓపై మంత్రి ఆగ్రహం



పాచిపెంట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల పూర్తి చేసుకుని సందర్భంగా మండలంలోని సోమవారం మొట్ట మొదటిసారి పాంచాలిలో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి గైర్హాజరు కావడంతో గిరిజన సంక్షేమశాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాంచాలిలో కార్యక్రమం ముగింపు అయిన అతనంతరం ఆమె మన్యం జిల్లా డిప్యూటీ డీఈవో రాజకుమార్‌ని పిలిపించి మండల విద్యాశాఖాధికారి వచ్చారా లేదా అని తెలుసుకుని ఆయన పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి ఆయన గైర్హాజరవ్వడం పట్ల అర్థం ఏమిటని ప్రభుత్వ కార్యక్రమానికి ఎంఈఓ హాజరవ్వరా అని డిప్యూటీ డీఈఓని నిలదీశారు. ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ముఖి సూర్యనారాయణ, సర్పంచ్ యుగంధర్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ పథకాలు పాత సీసాలో కొత్త సారా : మాజీ డిప్యూటీ సీఎం



సాలూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : టీడీపీ కూటమి ప్రభుత్వంఒ ఇచ్చే పథకాలు కొత్తవేమీ కాదని మా వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలని టిడిపి నేతలు గొప్పలు చెప్పడం ఆపాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర విమర్శలు వర్షం కురిపించారు. మంగళవారం ఆయన నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి మెగా డిఎస్సీ అన్నారు. ఇంతవరకు ఈ ఊసే లేదని అది దగా డిఎస్సీఅని అలాగే ఐదు రూపాయాల అన్న క్యాంటీన్ భోజనం సంక్షేమ పథకం కాదన్నారు. పెన్షన్లు మా ప్రభుత్వంలో ఇచ్చినవేనని కాకపోతే మేము వలంటీర్లతో అందజేస్తే టిడిపి ప్రభుత్వంలో నేరుగా నాయకులు కార్యకర్తలు అందజేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితులు బాగోలేనప్పుడు ఒడిదుడుకులు వస్తాయని ప్రభుత్వం అంటే నిరంతర ప్రక్రియని ఎవరు శాశ్వతం కాదని ఇలా అనేక విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రెడ్డి సురేష్, ఎంపిటిసి, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

### తిరుపతి లడ్డూపై నిజా నిజాలను నిగ్గు తేల్చి

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



- జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త : వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో ఇష్టానుసారంగా వ్యవహరించారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైన క్షమార్హం కాదన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభవంగా.. దుప్పాడ శ్రీ క్షేత్రంలో జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తులు మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల లడ్డు ప్రసాదాలు తయారు చేయడం బాధకరమని, భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటం అశ్విని, పితాల లక్ష్మీ, పి.రవీంద్ర, సిరిపురపు దేవుడు, ప్రసాద్, ఎంటి రాజేష్, ఎమ్.పవన్ కుమార్, వజ్రపు నవీన్ కుమార్, అడబాల వేంకటేష్, యడ్ల బాష, వెంకట్రావు, అయ్యప్ప, నాని, శ్రీనివాస్, సురేష్, సాయి, పి.అభిలాష్, పృధ్వీ భార్గవ్, హిమంత్, మహేష్, రమణ, పాలూరి బాబురావు, రీసు అప్పారావు, ఇజ్జాడ సాయికిరణ్, ఎజ్జిపరపు పవన్, దవళ అజిత్ పాల్గొన్నారు.

## ఇది సంక్షేమ ప్రభుత్వం : ఎమ్మెల్యే బోనెల



బలిజిపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : సంక్షోభంలో ఉన్న ఏపీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యంత్రి నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందని బోనెల విజయచంద్ర అన్నారు. బలిజిపేట మండలం నారం నాయుడువలస గ్రామంలో వంద రోజుల్లో ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మంగళవారం పాల్గొని ప్రసంగించారు. ఇచ్చి మాట ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలు అమలుపై ప్రజలకు వివరించారు. వరదల్లో బాదితులతో మమేకమై కష్టపడి పని చేసే ప్రజల కష్టాలు తెలుసుకుని సహయ కార్యక్రమాలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం పొలం పిలిచింది పోస్టర్ విడుదల చేశారు. ఇంటింటికి వెళ్ళి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి మండల ప్రత్యేక అధికారి రాబర్ట్‌పాల్, పార్టీ అధ్యక్షుడు వేణుగోపాలనాయుడు, గ్రామ సర్పంచ్ ఎస్.వెకంటరమణ, టీడీపీ అరకు పార్లమెంటు టీసీ సెల్ అధ్యక్షుడు బి.రవికుమార్ గొట్టాపు వెంకటనాయుడు, తదతరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల పట్ల ఎంఎస్‌పిలు అప్రమత్తంగా ఉండాలి




భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ

నెల్లిమర్ల,సెప్టెంబరు 24 ప్రభాతవార్త : గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని, అసాంఘిక కార్యకాలాపాలు గాని జరగకుండా మహిళా సంరక్షణా కార్యదర్శులు (ఎంఎస్‌పి)లు అప్రమత్తంగా వ్యవహరించాలని భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎంఎస్‌పిలతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలపై వేధింపులను నిరోధించాలని, జూదం, గంజాయి, గుట్కా వినియోగం , అమ్మకాలపై నిఘా వేయాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా తమకు వెంటనేతెలియజేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఎస్ఐ బి.గణేష్ పాల్గొన్నారు. అంతకు ముందు నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా ఎస్ఐగా ఇటీవల విధుల్లో చేరిన గణేష్‌ను మండలంలోని వార్డు, గ్రామ సచివాలయాల ఎంఎస్‌పిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గుమ్మిడి సంధ్యారాణి



మెంటాడ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : జక్కువ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి గిరిజనశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వంద రోజుల పాలన కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందించిన సేవలను విషయాలను పంచుకుంటూ సభావేదికపై మాట్లాడారు. పెన్షన్ల పెంపు ఉద్యోగస్తుల జీతాలు మెగా డిఎస్సీ అన్న క్యాంటీన్లు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌లో రద్దు మరెన్నో సేవలు కూటమి ప్రభుత్వం రూ. వం రోజుల్లోనే ప్రజలకు అందించిందని భవిష్యత్‌ను మరెన్నో పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో చంద్రన్న ముందేఉన్నాడని ప్రజలు ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెంటాడ టిడిపి పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకట్రావు, గొర్రెల మునలినాయుడు, గెద్ద అన్నవరం, మెంటాడ మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఖషాపేట, తలారి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



లక్కవరపుకోట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని ఖషాపేట, తలారి గ్రామాలలో మండ వ్యవసాయశాఖాధకిఆరి స్వాతికుమారి ఆధ్వర్యంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయనగరం నుంచి ఏడిఏ అననపూర్ణ కొత్తవలస నుంచి ఎడిఎ ఎల్. విజయ ముఖ్య అతిథులుగా పాల్గొనగా ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పొలాలు పరిశీలించి పంటల్లో వచ్చిన తెగుళ్ళను గుర్తించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏడిఏ అన్నపూర్ణ రైతులతో మాట్లాడి వారికి వరిలో పాముపొడ తెలుగు అగ్గి తెలుగు ఉన్నందున వీటికి ఏక్షోకోడ్ జెల్‌ట్రై స్లైక్లో జెల్ మందులను పిచికారి చేయాలని సూచించారు. రైతులు ఈ ఈకెవైసి ఈ నెల 26లోపు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి సర్పంచ్ జ్యోతి రత్నం బీమాలో వెటర్నరీ డాక్టర్ సత్యనారాయణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మక్కువలో ప్రత్యేక పూజా కార్యక్రమం

మక్కువ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త : తిరుమలలో జరిగిన లడ్డు కల్తీ వ్యవహారానికి ప్రాయచిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేయనున్నారని ఆ పార్టీ నాయకులు తిరుపతిరావు అన్నారు. ఆ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ ఆదేశాల మేరకు సాలూరు నియోజకవర్గ మక్కువ మండల జనసేన నాయకులు పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో మక్కువ గ్రామంలో ఉన్న శివాలయ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం జరుగుతుందని ఆయన అన్నారు.

పబ్లిక్ నోటీసు
ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి. నెం ABC - CS/006/2015
HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన ఫిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు ఫిరాస్తి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిస్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్జ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
| --- | --- | --- |
| 1 | Sri Buddiraju Srivenu,G.L .No:92290(A) S/o. (late) Sri B Lakshmi Narasimharao Cell:9346824635/7013317033 | The property which is an extent of undivided and unspecified site of 25 Sq.yards out of 489 Sq.Yards of RCC Roofed building under the name and style of "LAKSHMI KAMESWARI RESIDENCY", Ground Floor, Flat No:G-3 (With plinith area of 800 sft including common & car parking area), in R.S NO:105/1 , Asst No: 1766, Situated at Pedathadivada (V&GP), Denkada Mandal, Vizianagaram District-535006. Value: Rs. 27.75 Lakhs. |
| 2 | Sri Srirangam Jagadish, Gl.No :92256(A) S/o. (Late) S venkatarao #58-18-29-304, Neelima Aasiwaad Tower, Near NAD kotha Road, Narsimha Nagar,Gopalapatnam, Visakhapatnam-530027 Cell:6300318299/8374295247 / 7013117356 | The property which is an extent of 281.11 Sq.yards of site along with RCC roofed residential building therein, in R.S.No: 68/1,70P, Bit-1, Plot No.9D, Door No:8-24-1 Asst No: 1093009784, SituatedatThotapalem (V & GP), Vizianagaram (M), Vizianagaram District-530027. Value: Rs.66.20 Lakhs. |

VIZIANAGARAM
Date: 24.09.2024

Branch Manager
M V N MURTY
Cell: 9281029462/8555833588

## ఆడపిల్ల చదువు, రక్షణ అందరి బాధ్యత




- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో 'ఆడపిల్లలను చదివిద్దాం-ఆడపిల్లలను రక్షిద్దాం' అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయాల్లో మహిళలను ఆదుకునేందుకు వన్‌స్టాప్ సెంటర్ ప్రభుత్వం ప్రారంభించిదని, ప్రస్తుత సమాజంలో మహిళలకు బాలికలకు రక్షణ కరువవు తుందన్నారు. బయట జరిగే అకృత్యాలను ఎదుర్కొనే ధైర్యం చదువు వల్లే వస్తుందని మహిళలు, బాలికల రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ కౌన్సిలర్ సువ్వారి ప్రియదర్శిని ఎఎస్సై రేణుక కుమారి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండి ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



కొత్తూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

గడచిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసి శాసనసభ్యునిగా విజయం సాధించిన రఘురామకృష్ణంరాజు జిల్లాలోని కాల్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో సామాజిక చైతన్యమూర్తి ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫ్లెక్స్‌ని తొలగించి అవమానపర్చడంతో పాటు పైశాచికానందం పొందిన ఘటనకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు మండల కేంద్రం కొత్తూరు నాలుగు రోడ్లకూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్తూరు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఫోటోలకు నిప్పంటించారు. ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను ఎవరైనా సరే అవమానపరిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హెచ్చరికలు జారీ చేసింది. ఇటువంటి చర్యలకు పాల్పడిన ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును తక్షణమే తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కొత్తూరు పోరాట సమితి సభ్యులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కొత్తూరు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు తొంపల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి పడాల నాగభూషణం, కోశాధికారి బొడ్డేపల్లి రామకృష్ణ, మమర్తాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ నాస బాలకృష్ణ, మహేంద్ర, సిరుసువాడ, కల్లెమ్మ పంచాయతీల మాజీ సర్పంచ్‌లు గుడివాడ రామారావు, మురపాక శంకరరావులతో పాటు పలువురు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సమావేశం



కంచిలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమావేశం సాదాసీదాగా జరిగింది. మంగళారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం కోసం సూపర్‌సిక్స్ పథకాన్ని అమలు చేసి అధికారం వచ్చిన తర్వాత అమలు జరపడం విఫలం జరిగిందన్నారు. నారాయణబట్టి గ్రామం వద్ద తెగిపోయిన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని లేకపోతే ప్రజలు నానా ఇబ్బందులు పడతారని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ నీరజ, మృత్యుంజయం, దుర్గాసి ధర్మారావు, లడ్డుకేశ్వరపాత్రో, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 2025 మార్చి నాటికి పీఎంఏవై పూర్తి చేయాలి




కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి యోజన పథకం కింద మంజూరైన గృహాలు మార్చి 2025 నాటికి పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, బీసీ కార్పోరేషన్ ఏడి ఆర్.గడ్డెమ్మ అన్నారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ అధ్యక్షతన సచివాలయ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేస్‌మెంట్ లెవల్‌పైన ఉన్న ఇళ్లు త్వరగా పూర్తి చేయాలని లేకుంటే సంబంధిత బిల్లులు చెల్లించబడవని ఆమె స్పష్టం చేశారు. 28న అన్ని గ్రామ పంచాయతీల్లోను, లేఅవుట్‌లోను మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభించనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## సోమన్నపేట గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'



సంతకవిటి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మండలంలో గరికపాడు పంచాయతీలో గల సోమన్నపేట గ్రామంలో మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇంటింటికి వచ్చి స్టిక్కర్లు అంటించారు. కర పత్రాలు అందజేశారు. చంద్రబాబునాయుడు వంద రోజుల్లో చేసిన పథకాల గురించి గ్రాస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గరికిపాడు పంచాయతీ సచివాలయం సిబ్బంది దిలీప్, నాగరాజు, మాధవ, నాయుడు, జయలక్ష్మి, టీడీపీ మాజీ సర్పంచ్ వావిలపల్లి చక్రపాణి, నీలంనాయుడు, దురా ప్రసాద్, అచ్యుతరావు, బాలకృష్ణ, అలాగే కృష్ణశాస్త్రిపేటలో కూడా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సచివాలయం సిబ్బందితో చేయడం జరిగింది.

## మండలస్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు



జలుమూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మండలంలో లింగాలవలస జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగు చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్లును మంగళవారం ప్రధానోపాధ్యాయులు అప్పల సూర్యనారాయణ ఆవిష్కరించారు. విద్యాభ్యాసం నుంచి శాస్త్రీయ ఆలోచన, హేతుబద్ధత కలిగి ఉండాలని హెచ్‌ఎం పేర్కొన్నారు. జెవివి మండల కన్వీనర్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25 తేదీన మండలస్థాయిలో అక్టోబర్ 1, జిల్లాస్థాయిలో అక్టోబర్ 27, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9, 10 తేదీల్లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జల్లు రమణమూర్తి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.25 వేల చెక్కు అందజేత



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మండలం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ, మత్స్యకార, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు పట్టుపురం గ్రామానికి చెందిన కొత్తకోట కృష్ణారావు, కొత్తకోట వెంకట రమణలు విజయవాడ వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి మంగళవారం రూ.25వేలు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.

## పోషకాహారంతో గుండె ఆరోగ్యం

అరసవిల్లి, సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :

ప్రతిరోజు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవంను పురస్కరించుకొని బీచ్ రోడ్‌లో ఓ హోటల్లో జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రోహిణి పాటిల్, సోహ అలీ ఖాన్ ఇతర వక్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న హృదయ దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఆ రోజున పలు సంస్థలు కలిసి హృదయ సంబంధ వ్యాధుల (సివిడిలు) గురించి అవగాహన పెంచడానికి, ఆ వ్యాధి పరిస్థితులను నివారించడానికి, ముందుగా సమస్యను గుర్తించడానికి, చికిత్స పొందటానికి చర్యలను ప్రోత్సహించటానికి ప్రయత్నిస్తుంటారన్నారు. ఇటీవల సంవత్సరాలలో, భారతదేశం సివిడి కేసులలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. రోజువారీ ఆహారంలో బాదం వంటి గుండె-ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చడం ఉత్తమమన్నారు. గుండె జబ్బులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో బాదం ఒక శక్తివంతమైన తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం పొటాషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో హృదయానికి ప్రయోజనాన్ని బాదం అందిస్తుందన్నారు. కొన్ని బాదంపప్పులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. చక్కటి సమతుల్య ఆహారంలో కొన్ని బాదంపప్పులను చేర్చడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరమైన అలవాటుగా చెప్పవచ్చునని వివరించారు.

## లడ్డు వివాదంలో రాజకీయ కోణం

- ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం డిమాండ్



ఆమదాలవలస, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

85 శాతానికి పైగా హిందువులు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో హిందువుల యొక్క మనోభావాలను దెబ్బ తీసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాధ్యతా రహితంగా మాట్లాడడం తగదని ఏపీ మాజీ స్పీకర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు వివాదం వెనుక దాగియున్న కుట్రను సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం ఆముదాలవలసలో తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి మరియు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్టను ఉన్నత స్థితికి చేర్చారన్నారు. ప్రసాదం కోసం వాడే పదార్థాల్లో నాణ్యత విషయంలో లోపభూయిష్టంగా ఉన్నట్లు అధికారులు గుర్తిస్తే సరఫరా చేసే అటువంటి గుత్తేదారు సంస్థలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగిందన్నారు. నెయ్యి క్వాలిటీ విషయంలో టీటీడీ ప్రయోగశాలలో నిర్వహించిన పరీక్షల్లో నాణ్యత సరిగ్గా లేదని నెయ్యి ట్యాంకర్లను 14సార్లు చంద్రబాబు హయాంలో వెనక్కి పంపిస్తే 18సార్లు జగన్మోహన్‌రెడ్డి పాలనలో వెనక్కి పంపించడం జరిగిందన్నారు. ఈ రెండింటినీ బేరీజు వేస్తే ఎవరి పాలనలో నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా ఉన్నారో ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. జంతువుల కొవ్వు కలిగిన నెయ్యితో తయారు చేసే లడ్డూలు గాని ఇతర ఆహార పదార్థాల నుంచి గాని విపరీతమైన దుర్వాసన వస్తుందనే విషయాన్ని ఆహార పరిశోధకులు స్పష్టం చేశారన్నారు. సాధారణంగా కల్తీ చేయాలనుకునే వ్యాపార సంస్థలు పామాయిల్ మరియు హైడ్రోజనేటెడ్ కూరగాయల కొవ్వు కలుపుతారని దీని వలన తక్కువ వ్యయంతో ఎక్కువ లాభార్జన చేసేందుకు కొంత మంది కల్తీదారులు చేసే కుట్రలో భాగమన్నారు. తిరుమల విశిష్టతను, మన వెంకటేశ్వరస్వామిని ప్రపంచం నలుదిక్కులా చాటాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వ అధినేతకు ఉంటుందన్నారు. వీటన్నింటినీ పక్కనపెట్టి రాజకీయాలు చేయాలని చూడడం బాధాకరమన్నారు. కలియుగ దైవాన్ని పూజించే కోట్లాది మంది భక్తులు చంద్రబాబు తీరు పట్ల ఆక్షేపణ వ్యక్తం చేస్తున్న విషయాన్ని కూటమి నేతలు గుర్తెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కళింగ కార్పోరేషన్ చైర్మన్ ప్రస్తుత కళింగ కుల అధ్యక్షులు దుంపల రామారావు, బూర్జ ఎంపీపీ కర్నేన దీప, బూర్జ జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, బూర్జ మాజీ పీఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాభివృద్ధి



వీరఘట్టం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ఆధునిక సాంకేతికతో వ్యవసాయ అభివృద్ధి సాధ్యమని సీనియర్ తెలుగుదేశం నాయకులు, తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండు రంగ అన్నారు. మండలంలోని కత్తులకవిటి గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది రా కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం, ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ ఖర్చుతో తక్కువ ఫలసాయం సాధించవచ్చని ఆయన అన్నారు. రసాయనాలు, పురుగుమందులు వినియోగం తగ్గించాలని, వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుందని, మట్టి నాణ్యత పెరుగుతుందని తెలిపారు.సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంచే లక్ష్యంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. నూతన విధానాలను రైతులందరూ ఆచరించాలని, తద్వారా వారి ఆదాయం పెంచుకోవాలని తెలిపారు. ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఖరీఫ్, రబీ సీజన్‌లో నాలుగు నెలల పాటు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని రైతులు వారి సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జక్కు లావణ్య, అమరేశ్వరి, సర్పంచ్ గేదెల సరోజనమ్మ, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కూలిన కల్వర్టు పనులు వెంటనే ప్రారంభించాలి

- ఎమ్మెల్యే అశోక్



కంచిలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

అంపురం, ఘాటి రోడ్డులో నారాయణబట్టి గ్రామం వద్ద కూలిన కల్వర్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఆర్‌అండ్‌బి అధికారులకు ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్‌అండ్‌బి అధికారులతో కల్వర్టు పరిశీలించారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం ఎటువంటి రోడ్డు పనులు చేపట్టకపోవడంతో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి అన్ని పనులను వెంటనే చేపడుతుందని చెప్పారు. ఈ రహదారిలో వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వెంటనే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## రైతన్నల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రణస్థలం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త :

ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసీపీ వ్యవసాయ రంగాన్ని విస్మరించడంతో రైతులంతా ఆర్థికంగా చితికిపోయారని కూటమి ప్రభుత్వం రైతన్నలకు బాసటగా నిలిచి వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తొంది కార్యక్రమాన్ని మంగళవారం కోష్ట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిధులుగా హాజయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బాసటగా నిలిచి పంటల దిగుబడి పెంచడం .. మంచి ఆదాయం సాధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే రైతులకు సాంకేతిక పద్దతులు అవలంభించేలా వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల సిబ్బంది, శాస్త్రవేత్తలు పొలం పిలుస్తొంది కార్యక్రమంలో మమేకమై సాంకేతిక సేవలు అందించాలని సూచించారు. సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తొంది కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రూపొందించిందన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందబాటులో ఉంటూ వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో 4గ్రామాలు ఈ కార్యక్రమం నిర్వహించి ఖరీఫ్, రబీ సీజన్ పంటల దిగుబడిని పెంచాలని వారు సూచించారు. తొలిత మహిళలు ఎమ్మెల్యే, ఎంపీలకు మంగళహారతి ఇచ్చి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ ప్రసాదరావు, ఎంపీడీఓ ధనుంజయరావు, వ్యవసాయశాఖ ఏడీ వి శ్రీనివాసరావు, ఏన్డీయే కూటమి సీనియర్ నాయకులు పిషిణి జగన్నాధంనాయుడు, ఎంపీటీసీ సభ్యులు పిషిణి ఆసిరినాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పైడి అప్పడుదొర, యువనాయకుడు పిషిణి హరికృష్ణ, పిషిణి చిన్న, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



ఇచ్చాపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

చీడపీడల నివారణకు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారి భార్గవి అన్నారు. బొడ్డఖాళి, కేదారిపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఎరువుల వాడకం, ఈ-క్రాప్ నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్‌ల వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణరెడ్డి, బచ్చు మోహనరావు, లండ వెంకటరావు, లండ కృష్ణారెడ్డి, మేరుగు నారాయణ, కూన ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడడం దుర్మార్గమైన చర్య



పాతపట్నం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహా ప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని పాతపట్నం బీజేపీ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యిలో గొడ్డు కొవ్వు, పంది కొవ్వు, చేపనూనె, సోయా సన్‌ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌డిడిబి సీఎఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదికలో నిర్ధారణ అయ్యిందని పేర్కొన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే లడ్డూకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని, ప్రతి హిందువు ధర్మాన్ని పాటించి ప్రతి వ్యక్తి దీన్ని ఖండిచి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. దీనికి బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మూలపేట పోర్టు నిర్వాశితులందరికీ న్యాయం చేస్తాం

- రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు భరోసా



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

సంతబొమ్మాళి మండలం మూలపేట గ్రామంలో మూలపేట పోర్టు నిర్వాసితులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పోర్టులో జరిగిన అవకతవకలను సరిదిద్ది మూలపేట గ్రామస్తులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ జిల్లా ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో పాటు మూలపేట నిర్వాసితులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర మంత్రి స్థాయిలో మూలపేట పోర్టు పనులను శరవేగంగా ముందుకు కొనసాగించడానికి ఆయన ముందడుగు వేశారు. గత వైకాపా ప్రభుత్వం మూలపేట పోర్టు పేరుతో గ్రామస్తులను నట్టేట ముంచేసిందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలో పోర్టుకి సంకేతం పలికిన కుటుంబం కింజరాపు కుటుంబమని ఆరోజు భవనపాడు పోర్టు పేరుతో పోర్టును జిల్లాకు తీసుకొచ్చిన తర్వాత దానిని సాంకేతిక సమస్యలతో మూలపేటకు చేర్చారని చేసిన అభివృద్ధిని నిలిపివేయడం తెదేపా ప్రభుత్వ లక్ష్యం కాదని చేసిన తప్పులను సరిదిద్దితే ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఆ రోజు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేస్తామని మూలపేట గ్రామస్తులకు మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. మూలపేట నిర్వాసితులకు కేటాయించిన ఆరఅండ్ఆర్ కాలనీ స్థలాన్ని మరికొద్ది రోజుల్లో పరిశీలించి నివాసయోగ్యం కాకపోతే దానిని కూడా మార్చి మీకు అండగా నిలబడతానని ఒకసారి మంత్రి అచ్చెన్న మాట ఇస్తే పీక ఇచ్చినట్లేనని మీరెవరో అలాగ పడవద్దు అని గ్రామస్తులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసి సంవత్సరమయ్యేసరికి మూలపేట పోర్టులో మొదటి షిప్ నడపాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని దానికి అనుగుణంగా నేను మీ అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని గ్రామస్తులకు మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

## మున్సిపల్ బావుల్లో క్లోరినేషన్



ఇచ్చాపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా బావుల్లో క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర ఆధ్వర్యంలో సచివాలయం వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులతో క్లోరినేషన్ కార్యక్రమం నిర్వహించారు.

## మున్సిపాలిటీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



ఇచ్చాపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధి 7, 8 వార్డుల పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 4, 7, 8, 23 వార్డు లకు సంబంధించి కాళికా మాత గుడి వద్ద బ్రోచర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గేదెల శేఖర్, సంతోష్, రంగాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.వైకుంఠరావు, కాయ శ్రీను, బచ్చు శంకర్, సంతోష్ రథో, శేఖర్, నర్సింహులు, అప్పలస్వామి, సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. 11వ వార్డులో కౌన్సిలర్ ఆశి లీలారాణి సచివాలయం కార్యదర్శి షేక్ జీనద్, జనసేన కూటమి సభ్యులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.

## సరుబుజ్జిలిలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం




సరుబుజ్జిలి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో జాతీయ సేవా పథకం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సేవా భావం నేర్చుకోవాలని, దేశ సమైక్యతకు నిస్వార్థంగా సేవ చేసే గుణం అలవాటు చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ద్వారా స్వచ్ఛభారత్ కార్యక్రమం, స్పెషల్ క్యాంపు ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, వివిధ రకాల ర్యాలీలు, ప్రజల్లో చైతన్యం నింపే అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాలు చేపట్టి చేపడుతున్నామని ఎన్ఎస్ఎస్ పీఓ రమేష్‌సాహు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ద్వారా చేసిన సేవలకు గానూ ప్రోగ్రాం అధికారి రమేష్ సాహును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఆకెళ్ల రామారావు సివిక్స్ అధ్యాపకులు శ్రీనివాసరావు, వినోద్‌రాజు, గొండు శ్రీనివాసరావు, విజయ, సంగీత, బోటనీ విజయ్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## బాహుదానదిలో పడి ఇటుకల బట్టీ కార్మికుడు గల్లంతు



ఇచ్చాపురం, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త :

బిర్లంగి వద్ద బాహుదానదిలో పడి ఇటుకలబట్టీకి చెందిన గిరిధారి జనసోల్ అనే వ్యక్తి గల్లంతైనట్లు తోటి కార్మికుడు మోహన్‌లాల్ బెహరా రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఒడిశానకు చెందిన తాము ఇటుకలబట్టీ కార్మికులుగా పని చేస్తున్నామని, నదిలో స్నానానికి వెళ్లగా నీటి ప్రవాహంలో మోహన్‌లాల్ కొట్టుకుపోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరశురాంపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



మెళియాపుట్టి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు అవగాహన మరియు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం ప్రతి మంగళవారం, బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంగా నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.వి.మధుబాబు తెలిపారు. ముందుగా రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రసందర్శన చేపట్టారు. క్షేత్రసందర్శనలో ముఖ్యంగా వరి పంట పొలాలకు పొటాష్ లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఎకరానికి ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రైతు 25 కేజీల పొటాష్ విధిగా వాడాలని తెలిపారు. అనంతరం సుడిదోమ, పాము పొడ తెగులు, కాండం తొలుచు పురుగు, బ్యాక్టీరియల్ ఆకు ఎండాకు తెగులు గురించి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచనలు, సలహాల మేరకు పంట సాగు విధానాలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆదినాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, ఎంపీటీసీ నంబాల వెంకటరావు, కదంబాల పైడి రాజు, సర్పంచ్ తెంబూరు ప్రసాద్, ఈశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శరత్‌కుమార్‌రెడ్డి, నవీన్‌కుమార్, ధరన్‌కుమార్, నరేంద్రకుమార్, ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్‌టెక్ విద్యార్థులకు 'వరల్డ్ స్కిల్స్' పోటీలలో కాంస్య పతకం

టెక్కలి సెప్టెంబర్ 24, ప్రభాత వార్త :

ప్రతిష్టాత్మక 'వరల్డ్ స్కిల్స్ కాంపిటీషన్ 2024'లో ఇండస్ట్రీ 4.0 విభాగంలో నామ్‌టెక్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) విద్యార్థులు కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫస్ట్ బ్యాచ్‌కు చెందిన మెకానికల్ ఇంజనీర్లు సత్యజిత్ బాలకృష్ణన్, ధ్రుమిల్‌కుమార్ ధీరేంద్రకుమార్ గాంధీ ఈ ఘనత సాధించారు. ఈ పోటీలు ఫ్రాన్స్‌లోని లియన్లో సెప్టెంబర్ 10 నుంచి 15వ తేదీ వరకు జరిగాయి. వరల్డ్ స్కిల్స్ పోటీలను 'ఒలింపిక్స్ ఆఫ్ స్కిల్స్' అని పిలుస్తారు. ఈ పోటీలు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్నారు. యువకులు తమ ఆశయాలు సాధించేలా ప్రేరేపించడం, అభిరుచిని వృత్తిగా మార్చుకోవడంలో సహాయం చేస్తుంది. ఈ ఏడాది జరిగిన పోటీలలో 89 దేశాలకు చెందిన యువ నిపుణులు ఐదు రోజుల పాటు వివిధ విభాగాల్లో పోటీ పడ్డారు.

25-9pg10exHMNWJQEBPRCKLT.qxd:25-9pg10exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:47 AM Page 1



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డులు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త మైలురాళ్లను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 85వేల మార్కును దాటగా, నిఫ్టీ కూడా తొలిసారి 26వేల స్థాయిని దాటింది. సెన్సెక్స్ ఉదయం 84,860.73 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. రోజంతా ఒడుదుకుడులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 85,163.23 పాయింట్ల జీవనకాల గరిష్టాలను నమోదు చేసింది. చివరికి 14.57 పాయింట్ల నష్టంతో 84,914.04 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,011.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి కేవలం ఒక్క పాయింట్ లాభంతో 25,940.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.66గా ఉంది. టాటాస్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2657 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. ఆర్కేడ్ డెవలపర్స్ మంగళవారం 37 శాతం ప్రీమియంతో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.128 కాగా, బిఎస్ఇలో రూ.175.90 వద్ద ఈ స్టాక్ ట్రేడింగ్‌ను ఆరంభించింది. తర్వాత 48 శాతం వరకు లాభపడి రూ.190కు పెరిగింది. చివరికి 165.86 వద్ద ముగిసింది. ఎన్‌బిఎఫ్‌సి నార్త్ ఆర్క్ కేపిటల్ 33శాతం ప్రీమియంతో మంగళవారం ఎక్ఛేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.263 కాగా, బిఎస్ఇలో రూ.351 వద్ద నమోదైంది. ఆఖరికి రూ.322 వద్ద ముగిసింది.



లాజిస్టిక్ కంపెనీ వెస్టర్న్ క్యారియర్స్ లిమిటెడ్ ఒక శాతం డిస్కౌంట్‌తో లిస్టింగ్‌ను ఆరంభించింది. ఇష్యూ ధర రూ.172 కాగా, 170 రూపాయల వద్ద నమోదైంది. చివరికి 159.4 రూపాయల వద్ద షేర్ ధర ముగిసింది.

## అనిల్ అంబానీ కుమారుడిపై సెబి కొరఢా..



**ముంబై, సెప్టెంబర్ 24:** చరిత్ర ఊహించని పురోగతితో తిరిగి దివాలా తీసిన వ్యాపారవేత్త అనిల్ అంబానీ ఇటీవల వార్తల్లో నిలిచారు. అయితే కొన్ని వారాల కిందట మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి భారీ పెనాల్టీ విధించడంతో పాటు స్టాక్ మార్కెట్లలో పార్టిసిపేట్ చేయకుండా నిషేధం విధించిన విషయం విదితమే. ఈ క్రమంలో అనిల్ అంబానీకి మరో పెద్ద షాక్ తగిలింది. వాస్తవానికి అనిల్ అంబానీ కమ్ బ్యాక్ వెనుక అతని కుమారుడు జై అన్మోల్‌అంబానీ చాలా కీలకపాత్ర పోషించిన విషయంవిదితమే. తాజాగామార్కెట్ రెగ్యులేటరీ సంస్థ యువ వ్యాపారవేత్తపై రూ.కోటి పెనాల్టీ విధించింది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ రుణాల విషయంలో గుర్తించిన అవకతవకల వ్యవహారంలో ఈ యాక్షన్ తీసుకుంది. జై అన్మోల్ మొత్తం జనరల్ పర్పస్ వర్కింగ్ కేపిటల్ లెండింగ్, రిలయన్స్ కేపిటల్‌తో సహా ఇతర రిలయన్స్ ఎడిఎజి గ్రూప్ కంపెనీలకు ఈ జిపిసిఎల్ సంస్థలు అందించే తదుపరి రుణాలకు సంబంధించి సహేతుమైన శ్రద్ధ చూపలేదని రెగ్యులేటర్ ఆరోపించింది. ఇదే క్రమంలో రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పై రెగ్యులేటర్ రూ.15 లక్షల జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని ఇద్దరిని ఆదేశించినట్లు సెబి తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అంబానీ తనయుడు వీసా కేపిటల్ పార్టనర్‌లకు రూ.20 కోట్లు, అక్యూరా ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20 కోట్ల అన్‌సెక్యూర్డ్ లోన్ కోసం ఆమోదం తెలిపినట్లు సెబి తన దర్యాప్తులో గుర్తించింది. సెబి ఈ వ్యవహారానికి సంబంధించిన మెయిల్ కాన్వర్జేషన్ గుర్తించింది. దీనిప్రకారం జై అన్మోల్ అంబానీ కంపెనీకి చెందిన రోజువారీ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోందని, అయితే తాను కంపెనీ రెగ్యులర్ కార్యక్రమాల్లో లేనని వెల్లడించడం అంగీకరించబడదని సెబి పేర్కొంది. దాదాపు 5యేళ్లకిందట రిలయన్స్‌హోమ్‌ఫైనాన్స్ నుంచి నిధుల మళ్లింపు వ్యవహారంతో మోసపూరిత పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ అనిల్‌అంబానీని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి సెబి 5యేళ్లు బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో అనిల్‌అంబానీపై ఏకంగా రూ.25కోట్లు జరిమానా కూడా విధించింది. ఈ నిషేధ కాలంలో ఏదైనా లిస్టెడ్‌కంపెనీ లేదా మార్కెట్ మధ్యవర్తిలో కీలక మైన మేనేజర్ లేదా డైరెక్టర్ పాత్రలను నిర్వహించకుండా ఆదేశించింది.

## విమానయాన రంగంలోకి కొత్త సంస్థ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** దేశ విమానయాన రంగంలోకి మరో కొత్త సంస్థ ప్రవేశించబోతోంది. దేశీయంగా విమాన సర్వీసులు నడిపేందుకు శంఖ్ ఎయిర్‌కు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) నుచి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, దేశంలోని ప్రధాన నగరాల మధ్య రాకపోకలు సాగించనున్నట్లు శంఖ్ ఎయిర్ పేర్కొంది. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలతో పాటు డైరెక్ట్ సర్వీసులు తక్కువగా ఉన్నమార్గాల్లో సేవలు అందించనున్నట్లు పేర్కొంది. ఎఫ్‌డిఐ, సెబి వంటి నియంత్రణ సంస్థల నుంచి కూడా ఆమోదం పొందాల్సి ఉంటుందని పౌర విమానయాన శాఖ తెలిపింది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో ప్రస్తుతం 63శాతం వాటాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు టాటాలకు చెందిన ఎయిరిండియా కూడా తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఓ వైపు పెద్ద పెద్ద ఎయిర్‌లైన్స్ మరింత వేగంగా ఎదుగుతుండగా,



చిన్న చిన్న సంస్థలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. గోఫస్ట్ సంస్థ గతేడాది కార్యకలాపాలు నిలిపివేసింది. స్పైస్‌జెట్ కూడా నష్టాలకు ఎదురీదుతోంది. ఈ క్రమంలో మార్కెట్ వాటాను కోల్పోతోంది. తాజాగా ఓ క్రెడిటర్ నుంచి దివాలా నోటీసు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆకాశ ఎయిర్, ఫ్లై91 వంటి కొత్త సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించగా, శంఖ్ ఎయిర్ ఎంట్రీకి సిద్ధమవుతోంది.

## తొలిరోజే ఆర్కేడ్ డెవలపర్స్ ప్రీమియం లిస్టింగ్

**ముంబై, సెప్టెంబర్ 24:** ఆర్కేడ్ డెవలపర్స్ కంపెనీ మంగళవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. బిఎస్ఇలో ఇష్యూ ధర కంటే 37.5 శాతం ప్రీమియం ధర రూ.176 వద్ద ఒక్కో షేరు లిస్ట్ అయింది. ఇది వాస్తవ గ్రేమార్కెట్ ప్రీమియం ధర కంటే తక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అయింది. కంపెనీ ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ కలిగి మార్కెట్ల నుంచి రూ.410 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఇష్యూకి ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన రావడంతో 106 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.122.40 కోట్లను సమీకరించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబర్ 16 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఓపెన్‌లో ఉంచింది. మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ, ఎన్‌ఎస్‌ఇ, బిఎస్ఇలో విజయవంతంగా జాబితా అయ్యింది. ఈ క్రమంలో కంపెనీ తన స్టాక్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.121-128గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 110 షేర్లుగా ప్రకటించింది. దీంతో రిటైల్‌ఇన్వెస్టర్లు కంపెనీ ఐపిఒలో పాల్గొనేందుకు రూ.14,080 ఇన్వెస్ట్‌చేశారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు ఆఫర్‌కు 163.16 రెట్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారుల కోటా 162.75 రెట్లు, రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగం 50.65 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. కంపెనీ ముంబై అంతటా ప్రధాన ప్రదేశాల్లో బలమైన పట్టుతో ప్రాజెక్టులను నిర్వహిస్తోంది.

# వాణిజ్యం

## ఇండియాలో విస్తరణకు చూస్తున్న జెపి మోర్గాన్


**ముంబై, సెప్టెంబర్ 24:** ప్రపంచదేశాలతో పోలిస్తే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల చూపు భారత్‌పై పడింది. గత కొన్నేళ్లుగా దేశంలోకి వివిధ రంగాల్లో ఇన్వెస్ట్‌మెంట్‌లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో వివిధ అంతర్జాతీయ సంస్థలు తమ కార్యకలాపాలను భారత్‌లో కూడా విస్తరించాలని చూస్తున్నాయి. తాజాగా ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెపి మోర్గాన్ భారతదేశంలో తన కార్యకలాపాలను పెంచుకోవాలని యోచిస్తోంది.



దాని ఉన్నతాధికారి ఫిలిప్పో గోరీ మాట్లాడుతూ, భారత్‌లోకి వచ్చే క్లయింట్లతో చర్చలు జరపడానికి, డీల్స్ చేసుకోవడానికి అమెరికా తర్వాత ఇక్కడ కార్యకలాపాలను మరింత విస్తరించాలనిచూస్తున్నట్లు తెలిపారు. హెల్త్‌కేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో లావాదేవీలే కాకుండా, ఇండియా ఫర్ ఇండియా, ఇండియా ఫర్ ది వరల్డ్ వంటి డీల్ మేకింగ్ కార్య కలాపాల ద్వారా భారత్‌కు వచ్చే క్లయింట్ల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి అన్ని దేశాలతో వ్యాపార కనెక్టివిటీని పెంచుకోవడానికి విస్తరణ చాలా అవసరమని గోరీ చెప్పారు. ఒకప్పుడు అమెరికా తర్వాత చైనా వ్యాపార పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉండగా, ఇటీవల కాలంలో ఆ ధోరణి పూర్తిగా మారిపోయింది. అక్కడి అంతర్జాతీయ సంస్థలు క్రమంగా భారత్‌కు తరలి వస్తున్నాయి. దాంతో ఇతర దేశాల ప్రతినిధులు, పెట్టుబడిదారులు భారత్‌కు వస్తుండడంతో ఇండియాను ముఖ్యమైన వ్యాపార నిర్వహణ దేశంగా జెపి మోర్గాన్ భావిస్తున్నట్లు గోరీ పేర్కొన్నారు. ఇప్పటికే చాలా కంపెనీలు చైనా నుంచి తమ కార్యకలాపాలను భారత్‌కు షిఫ్ట్ చేశాయి. ప్రస్తుతం ఈ తరలింపు తక్కువగా కనిపిస్తున్నప్పటికీ రానున్న 5, 10, 15 సంవత్సరాలలో ఇది మరింత ఎక్కువ అవుతుంది. ఎందుకంటే భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఉన్న సానుకూల అంశాల కారణంగా పెట్టుబడిదారులకు భారత్‌కు ఒక పెద్ద గమ్యస్థానంగా మారుతుందని గోరీ అన్నారు.

## 5 కోట్ల మార్కు దాటిన ఫండ్ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24:** ఈయేడాది సెప్టెంబర్‌లో దేశీయ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ 5 కోట్ల ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుండడం, ఎంఎఫ్ పరిశ్రమలో కొత్త ఫండ్ ఆఫర్లు పెరగడం ఇందుకు దోహదపడిందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. గడచిన 10 నెలల్లోనే కొత్తగా కోటి మంది ఇన్వెస్టర్లు ఎంఎఫ్ విభాగంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. గతంలో పరిశ్రమ కోటి మంది పెట్టుబడిదారులను చేరేందుకు 21 నెలలు పెట్టగా, 2కోట్ల నుంచి 4 కోట్లకు చేరేందుకు 26 నెలల సమయం మాత్రమే పట్టింది. ఈక్విటీ పెట్టుబడులు పెరగడం వల్లనే ఎంఎఫ్‌లో కొత్త ఇన్వెస్టర్లు వేగంగా చేరుతున్నారని పరిశ్రమ ఎగ్జిక్యూటివ్‌లు స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా దేశంలో దీర్ఘకాలానికి పెట్టుబడులకు విశ్వాసం పెరుగుతోంది. ఈక్విటీ మార్కెట్లతో పాటు మూలధన మార్కెట్లలోనూ పెట్టుబడిదారులు సొమ్ము పెట్టాలని ఆశిస్తున్నామని మిరే అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సిఇఒ స్వరూప్ ఆనంద్ మొహంతి అన్నారు. ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ లు గడచిన యేడాది కాలం లో దాదాపు 30శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఫండ్ పరిశ్రమ కొత్త ఫండ్ ఆఫర్లు తీసుకొచ్చింది. దాని వల్ల గతనాలుగునెలల్లో పరిశ్రమ ఏకంగారూ.48,735 కోట్లను సేకరించాయని ఎస్‌బిఐ ఎంఎఫ్ జాయింట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు.





ఆట

## బంగ్లా టెస్ట్‌కు టీమిండియాలో మార్పు

### బరిలోకి అదనపు స్పిన్నర్ ఎంటర్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌ను కూడా కైవసం చేసుకు నేందుకు టీమిండియా పట్టుదలను కనపరుస్తోంది. ఇందుకు టీమిండియా జట్టును మరింత పటిష్ట పరచే దిశాగా ప్లేయర్లకు బాధ్యతలు అప్పగించే యత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగబోయే రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియాలో స్వల్ప మార్పు జరగనుంది. కాన్పూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియాలోకి అదనపు స్పిన్నర్‌ను బరిలోకి దించాలని యోచన చేస్తోంది.

ఈ లెక్కన తొలి టెస్టులో ఆడిన పేసర్ ఆకాశ్‌దీప్ స్థానంలో కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే అశ్విన్, జడేజా వంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. వీరికి కుల్దీప్ తోడైతే స్పిన్ ఫ్రెండ్లీ ట్రాక్‌పై ప్రత్యర్థికి కష్టాలు తప్పవు. అశ్విన్, జడేజా, కుల్దీప్‌తో పాటు, పేసర్లుగా బుమ్రా, సిరాజ్ బరిలోకి దిగడం దాదాపు ఖరారైంది. బ్యాటింగ్ విషయానికి వస్తే ఈ విభాగంలో ఎలాంటి మార్పులూ ఉండకపోవచ్చు. తొలి టెస్టులో ఆడిన బ్యాటర్లే రెండో టెస్టులోనూ బరిలోకి దిగే అవకాశం ఉంది.

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోమత్ శర్మ, వన్‌డౌన్‌లో శుభ్‌మన్ గిల్, నాలుగో స్థానంలో విరాట్ కోహ్లీ, ఐదో ప్లేస్‌లో రిషబ్ పంత్, ఆరో స్థానంలో కేఎల్ రాహుల్ బరిలోకి దిగడం దాదాపుగా ఖరారైంది. వీరిలో రోహిత్, కోహ్లీ, రాహుల్ మినహా మిగిలిన ముగ్గురూ మంచి టచ్‌లో ఉన్నారు. మొత్తంగా చూస్తే రెండో టెస్టులో భారత్ ఒకే ఒక మార్పుతో బరిలోకి దిగి అవకాశం ఉంది. కాగా, చెన్నై వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

ఫలితంగా రెండు మ్యాచ్ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో వెళ్లింది. ఈ మ్యాచ్ భారత్ అన్ని విభాగాల్లో సత్తా చాటి పర్యాటక జట్టుపై సంపూర్ణ ఆధిపత్యం చలాయించింది. తాజాగా త్వరలోకాన్పూర్‌లో జరగనున్న రెండోటెస్టు మ్యాచ్ లోనూ ఆధిక్యం సంపాదించే జోరులో టీమిండియా బరిలోకి దిగనుంది.

## వన్డే సిరీస్ భారత్ కైవసం

### 2-0తో చిత్తుగా ఓడిన ఆస్ట్రేలియా

### 26న నామమాత్రపు మ్యాచ్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా యువ జట్టుపై భారత్ అండర్-19 క్రికెట్ టీమ్ ఘన విజయం సాధించింది. పుదుచ్చేరి వేదికగా రెండో యూత్ వన్డేలో కంగారూ టీమ్‌ను 9 వికెట్ల తేడాతో భారత్ మట్టికరిపించింది. తద్వారా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. కాగా 3 వన్డేలు, 2 యూత్ టెస్టులు ఆడేందుకు ఆస్ట్రేలియా ఇండియా పర్యటనకు వచ్చింది. ఇందులో భాగంగా తొలి వన్డేలో భారత్ జట్టు ఆస్ట్రేలియాను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

ఈ క్రమంలో జరిగిన రెండో వన్డేలోనూ ఆకాశమే హద్దుగా చెలరేగింది. పుదుచ్చేరిలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలత బ్యాటింగ్ చేసింది. కంగారూ టీమ్‌లో బ్యాటింగ్ ప్రారంభించిన ఆడిషన్ షెరీఫ్ 39 పరుగులు చేశాడు. తదుపరి క్రిస్టియన్ హోవే 28 పరుగులు చేయగా, మగిలిన వాళ్లంతా చేతులెత్తేశారు. దీంతో 49.3 ఓవర్లలో ఆస్ట్రేలియా కేవలం 176 పరుగులు మాత్రమే చేసి ఆటౌట్ అయింది. భారతన బౌలర్లలో సమర్ధ్ నాగరాజ్ 2 వికెట్లు, మొహ్మద్ ఎనాన్, 2 వికెట్లు, కిరణ్ చోర్మాలే 2 వికెట్లు పడగొట్టగా, యుధాజిత్ గుహ, హార్దిక్ రాజ్‌లు ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బరత్ అండర్-19 జట్టు 22 ఓవర్లలనే పని పూర్తి చేసింది. ఓపెనర్ సాహిల్ పరేఖ్ 75 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 109 పరుగులతో అజేయంగా నిలిచిచాడు. మరో ఓపెనర్ రుద్ర పటేల్ 10 పరుగులు చేసి విఫలం కాగా, వన్‌డౌన్ బ్యార్ అభిజ్ఞాన్ కుందు మరో బ్యాటర్ సాహిల్ జోడీ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. 50 బంతుల్లో 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచి సాహిల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

వీరిద్దరి అద్భుత ప్రదర్శన కారణంగా భారత్ యువ జట్టు 9 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసి సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. సాహిల్ పరేఖ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, ఇరు జట్ల మధ్య ఈ నెల 26వ తేదీన నామమాత్రపు మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. మూడో వన్డేకు భారత్ తుది జట్టులో మహ్మద్ అమాన్ (కెప్టెన్), రుద్ర పటేల్, సామిలన పరేఖ్, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), కెపి కార్తికేయ, కిరణ్ చోర్మాలే, హార్ధిక్ రాజ్, నిఖిల్ కుమార్, మొహ్మద్ ఎనాన్, యుధాజిత్ గువా, సమర్ధ్ నాగరాజ్ ఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.